



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

నిజామాబాద్ : fb.com/vaartha

Published from Nizamabad, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

14-3-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 43 పేజీలు: 10+4 వెల: 6.50









బుధవారం మారిషస్‌లోని పోర్ట్ లూయిస్‌లో ఆప్రవాసి ఘాట్‌ను సందర్శించిన రాష్ట్రపతి ముర్ము

# మాజీ డిఎస్పీ ప్రణీత్‌రావుకు 14 రోజుల రిమాండ్

## చంచల్‌గూడ జైలుకు తరలింపు

### కాల్ డేటా, హార్డ్ డిస్కుల విధ్వంసం కేసు

**హైదరాబాద్, మార్చి 13, ప్రభాతవార్త:** స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్(ఎస్ఐబి) మాజీ డిఎస్పీ దుగ్యాల ప్రణీత్‌రావు నాంపల్లి కోర్టు రోజుల రిమాండ్ విధించింది. దీంతో పంజాగుట్ట పోలీసులు ఆయనను చంచల్‌గూడ జైలుకు తరలించారు. ఎస్ఐబిలో కీలక సమాచారాన్ని ధ్వంసం చేశారనే ఆరోపణలపై పంజాగుట్ట పోలీసులు ప్రణీత్‌రావుపై కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. అంతర్గత విచారణలో ఆధారాలు లభ్యం కావడంతో ఈనెల 4నే సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఆ సమయంలో ఆయన సిరిసిల్ల డీసీఆర్‌బీ డిఎస్పీగా ఉన్నారు.సస్పెన్షన్ అమల్లో ఉన్న కాలంలో సిరిసిల్ల హెడ్‌క్వార్టర్‌ను విడిచి వెళ్లరాదని ఉత్తర్వుల్లో పేర్కొనడంతో ఆయన కుటుంబంతో సహా అక్కడే ఉంటున్నారు. మంగళవారం రాత్రి సిరిసిల్లలో ప్రణీత్‌రావును అదుపులోకి తీసుకొని హైదరాబాద్‌కు తరలించారు. బుధవారం తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో అరెస్ట్ చేసి...జ్యుడీసియల్ కస్టడీ కోరుతూ న్యాయస్థానంలో హాజరుపరిచారు. కొంపల్లిలో ఉండే నాంపల్లి కోర్టు జడ్జీ ముందు హాజరుపరిచారు. మరోవైపు కేసు దర్యాప్తు కోసం జూబ్లీహిల్స్ ఏసీపి వెంకటగిరి నేతృత్వంలో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. గత ఆదివారం నాడు ఎస్ఐబిలో వెలుగుచూసిన కాల్ డేటా, హార్డ్ డిస్కుల విధ్వంసంపై పంజాగుట్ట పోలీసులు కేసు నమోదు చేశారు.. ఎస్ఐబి అదనపు ఎస్పీ రమేష్ ఫిర్యాదు మేరకు ఈ కేసు నమోదు చేసిన పోలీసులు మరుసటి రోజు నుంచే ఆయన్ను అరెస్ట్ చేసేందుకు సన్నద్ధమయ్యారు. కాగా, పంజాగుట్ట పోలీసులు కేవలం అతనికి సిఆర్‌పిసి 41 కింద నోటీసులు మాత్రమే ఇచ్చినట్లు ప్రచారం జరిగింది. మొదట్లో ఈ ఉదంతంపై తాము ఏమీ మాట్లాడమని, ఏమైనా వుంటే హైదరాబాద్ పో లీసులు చెబుతారని సిరిసిల్లా పోలీసులు చెప్పగా సిటీ పోలీసులు కూడా మౌనం వహించారు. ఒక దశలో ప్రణీత్‌రావు వ్యవహారంలో మరింత లోతుగా విచారించేందుకు సిట్‌ను ఏర్పాటు చేస్తారని వార్తలు రాగా దీంతో పాటు సిఐడి బదిలీ చేసే వీలుందని ఊహాగానాలు వెలువడ్డాయి. ఒక దశ లో బుధవారం సాయంత్రం పోలీసు ఉన్నతాధికారులు ఈ ఉదంతంపై మీడియా సమావేశం ఏర్పాటు చేసి అన్ని వివరాలు వెల్లడిస్తారని ప్రచారం జరిగింది. ప్రణీత్‌రావును పోలీసులు అదుపులోకి తీసుకుని రెండు రోజులు దాటుతున్నా దీనిపై ఉన్నతాధికారులు మౌనంగా వుండడం ఏమిటనేది ప్రశ్నలు వచ్చాయి. ప్రణీత్‌రావు వ్యవహారంలో గురువారం నాడు పోలీసు శాఖ తరపున అధికార ప్రకటన వెలువడనుందని అన్నారు. కానీ చివరకు ఆయన్ను నాంపల్లి కోర్టులో హాజరు పరిచి న్యాయమూర్తి అనుమతితో రిమాండుకు తరలించారు. కాగా, ప్రణీత్‌రావు వ్యవహారంలో ఇప్పటి వరకు అతని సెల్‌ఫోన్ల తో పాటు వ్యక్తిగత కంప్యూటర్లను, ఇంకొన్ని వస్తువులను పోలీసులు జప్తు చేశారని తెలుస్తోంది. దీనిపై పోలీసు శాఖ అధికారిక ప్రకటన వెలువడితే తప్ప అసలు విషయాలు ఏమిటన్నదీ తెలిసే అవకాశం లేదు. ఇంకోవైపు ప్రణీత్‌రావు కుటుంబ సభ్యులు కోర్టును ఆశ్రయించే అవకాశం ఉందని తెలుస్తోంది.

## బిజెపి రెండో జాబితాలో మరో 72 మంది

>> హర్యానా మాజీ ముఖ్యమంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ తదితరులు ఈ జాబితాలో ఉన్నారు. మొత్తం 72 మంది పేర్లతో బిజెపి హైకమాండ్ జాబితానుప్రకటించింది. ఈ జాబితాలో పదిరాష్ట్రాలకు సంబంధించిన అభ్యర్థులున్నారు. వీరిలో కర్ణాటక, గుజరాత్; మహారాష్ట్ర అభ్యర్థులను కూడా కొందరి నిప్రకటించింది. కర్ణాటక మహారాష్ట్రలనుంచి 20 మంది చొప్పున ప్రకటిస్తే గుజరాత్‌లో ఏడుస్థానాలు, హర్యానా, తెలంగాణ రాష్ట్రాల్లో ఏడు స్థానాల చొప్పున ప్రకటించింది. మధ్యప్రదేశ్‌లో ఐదు, ఢిల్లీ, ఉత్తరాఖండ్, హిమాచల్‌ప్రదేశ్‌లలో రెండేసి స్థానాలు, త్రిపుర, దాద్రా నాగర్ హవేలి, డామన్ దయ్యూ స్థానాల్లో ఒక్కొక్కరు చొప్పున అభ్యర్థులను బిజెపి ప్రకటించింది. గతవారంలోనే బిజెపి 195 మంది అభ్యర్థులతో తొలిజాబితానుప్రకటించింది. తర్వాత రెండోసారి విస్తృత మదింపు తర్వాత జాబితాను బుధవారం విడుదలచేసింది. ప్రధానిమోడీ రెండోసారి కూడా వారణాసినుంచే పోటీచేస్తారు. అమిత్‌షా గుజరాత్‌లోని గాంధీనగర్‌నుంచి పోటీలో ఉంటారు. పార్టీ ఇప్పటివరకూ యుపిలో 51స్థానాలు, పశ్చిమబెంగాల్‌లో 20, మధ్యప్రదేశ్‌లో 24, గుజరాత్; రాజస్థాన్‌లో 15 చొప్పున విడుదలచేసింది. కేరళలో 12, తెలంగాణలో తొమ్మిది, అస్సాంలో 11, జార్ఖండ్, ఛత్తీస్‌ఘర్‌లలో 11 స్థానాలు చొప్పున ప్రకటించగా ఢిల్లీలోఐదు, జమ్ముకాశ్మీర్‌లో రెండు, ఉత్తరాఖండ్‌లోమూడు, అరుణాచల్‌ప్రదేశ్‌లో రెండు, గోవా, త్రిపుర, అండమాన్ నికోబార్, డామన్ దయ్యూల్లో ఒక్కొక్క స్థానం ప్రకటించింది. ముఖ్యమంత్రిపదవికి రాజీనామాచేసిన హర్యానా సీఎం తన శాసనసభ్యత్వానికి కూడా రాజీనామాచేసారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో కర్నాల్ లోక్‌సభ స్థానంనుంచి పోటీచేస్తారు. పియూష్‌గోయల్ ముంబయినార్త్, అనురాగ్‌ఠాకూర్ హిమాచల్‌లోని హమీర్‌పూర్‌స్థానాల్లో పోటీచేస్తారు. ఇక బిజెవైఎం చీఫ్ తేజస్వీసూర్య బెంగళూరుసౌత్, పార్టీ జాతీయ కార్యదర్శి పంకజ ముండే మహారాష్ట్రలోని బీడ్ నుంచి పోటీలో ఉంటారు. ఇక కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ నాగ్‌పూర్‌నుంచి కర్ణాటక మాజీ సీఎం బసవరాజ్‌బొమ్మై హవేరినుంచి పోటీచేస్తారు. అలాగే తూర్పు ఢిల్లీనుంచి హర్ష్ మల్హోత్రాను ప్రకటించింది. ఈశాన్య ఢిల్లీనుంచి యోగేంద్ర చందోలియాను పోటీకి దించింది.

# ఇక 'విమోచన' అధికారికం

## సెప్టెంబరు 17పై కేంద్రం కీలక నిర్ణయం

### నోటిఫికేషన్ విడుదల.. చరిత్రాత్మకమైన రోజు: అమిత్‌షా

**హైదరాబాద్, మార్చి 13 ప్రభాతవార్త:** హైదరాబాద్ విమోచన దినోత్సవంపై కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇక నుంచి ప్రతి సంవత్సరం సెప్టెంబరు 17వ తేదిన హైదరాబాద్ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించింది. ఈమేరకు కేంద్ర హోంశాఖ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. 1947 ఆగస్టు 15న దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత 13 నెలల వరకు కూడా హైదరాబాద్ ప్రాంతం నిజాం పాలనలో ఉంది. ఆపరేషన్ పోలో పేరుతో నిర్వహించిన పోలీసు చర్యతో 1948 సెప్టెంబరు 17న ప్రాంతం నిజాం పాలన నుంచి విముక్తి పొందింది. సెప్టెంబరు 17న హైదరాబాద్ విమోచన దినోత్సవాన్ని నిర్వహించాలని ఈ ప్రాంత ప్రజలు డిమాండ్ చేస్తూ వస్తున్నారు. హైదరాబాద్ విముక్తి కోసంన ప్రాణత్యాగం చేసిన వారికి గుర్తుగా, నేటి యువతో దేశభక్తి నింపడానికి భారత ప్రభుత్వం యేటా సెప్టెంబరు 17న హైదరాబాద్ విమోచన దినోత్సవంగా నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని నోటిఫికేషన్‌లో కేంద్ర హోంశాఖ పేర్కొంది.

ఈ మేరకు హోంమంత్రి అమిత్ షా ట్వీట్టర్‌లో స్పందించారు. హైదరాబాద్ విమోచన ఉద్యమంలో అమరవీరుల స్మారకార్థం ప్రతి సంవత్సరం సెప్టెంబరు 17వ తేదిన హైదరాబాద్ విమోచన దినోత్సవంగా జరుపుకోవాలని ప్రధాని నిర్ణయించారని, ఇది చారిత్రాత్మకమైన రోజు అని అమిత్ షా పేర్కొన్నారు. హైదరాబాద్ ప్రాంతాన్ని దారుణమైన నిజాం పాలన నుంచి విముక్తి చేసి భారతదేశంలో విలీనం చేసేందుకు అత్యున్నత త్యాగాలు చేసిన స్వాతంత్ర్య సమరయోదులకు, అమరవీరులకు ఈ నిర్ణయంతో సముచిత నివాళి అన్నారు. యువతలో దేశభక్తి జ్వాల రగిలించి, స్వాతంత్ర్య ఉద్యమంలో మన చిహ్నాలలను చిరస్థాయిగా నిలిపే మోడి ఈ కీలక నిర్ణయాన్ని తాను స్వాగతిస్తున్నట్లు పేర్కొన్నారు. 1948 సెప్టెంబరు తెలంగాణ రజాకార్ల నుంచి స్వేచ్ఛావాయువులు పీల్చుకున్న సందర్భాన్ని పురస్కరించుకుని ప్రతి యేటా కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో హైదరాబాద్ విమోచన దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు గెజిట్ విడుదల కావడంపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ స్వాతంత్ర్యం కోసం సర్వస్వాన్ని త్యాగం చేసిన మహనీయులందరికి సరైన గౌరవం దక్కిందన్నారు. తరువాతి తరాలకు సెప్టెంబరు 17 ప్రాధాన్యత హైదరాబాద్ సంస్థాన్ విమోచన పోరాటం గురించి తెలిసేందుకు ఇది బాటలు వేస్తుందన్నారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోడి, కేంద్ర మంత్రి అమిత్ షా కిషన్‌రెడ్డి దన్యవాదాలు తెలిపారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత 13 మాసాల, రెండు రోజులకు సర్దార్ వల్లభాయ్ పటేల్ నేతృత్వంలో ఈ ప్రాంతానికి విమోచనం లభించిందని మాహారాష్ట్ర మాజీ గవర్నర్ విద్యాసాగర్‌రావు అన్నారు. కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేయడం చారిత్రాత్మకం అన్నారు.

# తెలంగాణ నుంచి మరో ఆరుగురు

## ఎంపికైన వారిలో డికె అరుణ, రఘునందన్‌రావు, సీతారాం నాయక్, సైదిరెడ్డి, నగేష్, గోమాస శ్రీనివాస్‌కు చోటు

**హైదరాబాద్, మార్చి 13 ప్రభాతవార్త:** బిజెపి లోకసభ అభ్యర్థుల రెండో జాబితా విడుదల చేసింది. దేశ వ్యాప్తంగా మొత్తం 72 మందితో కూడిన జాబితా విడుదల చేయగా, అందులో తెలంగాణాకు సంబంధించి ఆరుగురు అభ్యర్థులు ఉన్నారు. తెలంగాణలో మొత్తం 17 లోకసభ స్థానాలు ఉన్నాయి. ఈ స్థానాలకు గానూ మొదటి జాబితాలో తొమ్మిది మంది అభ్యర్థులను ఖరారు చేసింది. తాజాగా ఆరుగురు అభ్యర్థులతో కూడిన రెండో జాబితాను విడుదల చేసింది. మరో రెండు స్థానాలను పెండింగ్‌లో ఉంది. ఖమ్మం, వరంగల్ స్థానాలకు సంబంధించిన అభ్యర్థులు ఖరారు కావాల్సి ఉంది. రెండో జాబితాలో ఇటీవల పార్టీలో చేరిన వారితో పాటు సిట్టింగ్‌లకు అవకాశం కల్పించారు. మహబూబాబాద్ నుంచి సీతారాంనాయక్, ఆదిలాబాద్ నుంచి గోడం నగేష్, నల్గొండ నుంచి సైదిరెడ్డిలు ఇటీవలే బిఆర్‌ఎస్ నుంచి బిజెపిలో చేరారు. వీరితో పాటు పెద్దపల్లి నుంచి గోమాస శ్రీనివాస్ కాంగ్రెస్ నుంచి వచ్చి పార్టీలో చేరారు. మొత్తం ఆరుగురు అభ్యర్థులలో నలుగురు అభ్యర్థులు కొత్తగా పార్టీలో చేరిన వారు కాగా ఇద్దరు సిట్టింగ్ అభ్యర్థులు ఉన్నారు. మెదక్ రఘునందన్‌రావు, మహబూబ్‌నగర్ డికె అరుణ ఉన్నారు.

కాగా ఇటీవల పార్టీలో చేరిన గోడం నగేష్‌కు, సైదిరెడ్డికి టికెట్ ఇవ్వోద్దంటూ స్థానిక నేతలు అభ్యంతరం వ్యక్తం చేసినప్పటికీ జాతీయ నాయకత్వం టికెట్‌లు ఇచ్చింది. ఈ ఇద్దరు నాయకులపై పార్టీ శ్రేణులు తీవ్రస్థాయిలో నిరసన వ్యక్తం చేశారు. తమ అనుమతి లేకుండా ఎలా చేర్చుకుంటారని ప్రశ్నించారు. మరోవైపు ఆదిలాబాద్ నుంచి సోయం బాపురావుకు టికెట్ వస్తుందని భావించారు. ఇటీవల పార్టీ అగ్రనేత సంతోష్‌ను కలిసి వచ్చారు. కానీ ఫలితం లేదు. ఈ టికెట్‌ను కూడా కొత్తవారికి కేటాయించారు. మరోవైపు మహబూబ్‌నగర్ సీటు ఆశించిన జితేందర్‌రెడ్డికి అధిష్టానం షాక్ ఇచ్చింది. వరంగల్ నుంచి ఆరూరి రమేష్ ఖరారు అయినప్పటికీ చివరి నిమిషంలో మాజీ సిఎం కెసిఆర్ భేటి కావడంతో ప్రాధాన్యత సంతరించుకుంది, మరోవైపు ఖమ్మం నుంచి జలగం వెంకట్రావు పేరును పరిశీలిస్తున్నారు.

**ఆరుగురు అభ్యర్థులు...** మహబుబాబాద్ – సీతారాం నాయక్, నల్గొండ –శానంపూడి సైదిరెడ్డి, పెద్దపల్లి –గోమాసశ్రీనివాస్, మెదక్–రఘునందన్‌రావు, ఆదిలాబాద్–గోడం నగేష్, మహబూబ్‌నగర్ –డికె అరుణ.



అమెరికాలో న్యాయవిద్యలో ఉన్నత చదువుల కోసం స్కాలర్‌షిప్ పొందిన సుప్రీంకోర్టు వంట మనిషి కుమార్తె బుధవారం సిజెఐ చంద్రచూడ్ ఆశీర్వాదం తీసుకొంటున్న దృశ్యం

# 13 సీట్లకోసం పోటాపోటీ

>> ఖమ్మం,వరంగల్ స్థానాల నుంచి పోటీకి అభ్యర్థులు ఉత్సాహం చూపుతుండటతో రాష్ట్రనాయకత్వం ఎంపిక చేసిన పేర్లపై అసంతృప్తిగళం వినిపిస్తున్నది. పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం ఒకే కుటుంబంకు వారస త్వంగా అవకాశాలు ఇవ్వడం తగదని అంటున్నారు.గడ్డం వంశీకి టికెట్టు ఇవ్వడం పెద్దపల్లి కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా వ్యతిరేకించారు. మాదిగలు అధికంగా ఉండే ఈ నియోజకవర్గంలో మాదిగలకు అవకాశం కల్పించాలని గజ్జెల కాంతం గళం విప్పారు. మాదిగలకు రెండు ఎస్సీసీట్లలో అవవకాశం కల్పించడంతోపాటు జనరల్‌సీటు ఇవ్వాలని గాంధీభవన్‌లో మాదిగ సామాజిక వర్గం కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేస్తూ ప్రదర్శనచేశారు. గాంధీభవన్‌లో దీపాదాస్ మున్షీనేతృత్వంలో ఏఐసిసి ఇన్‌చార్జీకార్యదర్శులురోహిత్ చౌదరి,మన్సూర్ అలీఖాన్ విష్ణునాగ్‌లు అభిప్రాయాలు స్వీకరించారు. సికిందరాబాద్ టికెట్‌కావాలని అంజన్‌కుమార్ కోరారు. బిఆర్‌ఎస్ నుంచి వచ్చిన మాజీ మేయర్ బొంతురాంమోహన్‌కుఇవ్వడానికి అదిష్ఠానంను ఒప్పించిన స్థానిక నేతలకు అంజన్‌కుమార్ మైహూనా అంటూ ముందుకు రావడంతో గొంతులో పచ్చివెలక్కాయ పడ్డట్లైయింది. మెదక్ నీలం మధుకు దాదాపు ఖరారైనది ప్రచారం జరగగా ఇప్పుడు జగ్గారెడ్డి సతీమణి నిర్మాలజగ్గారెడ్డి నాకు టికెట్‌కావాలని అభ్యర్థించింది. తెలంగాణ అభ్యర్థుల ఎంపిక కోసం హస్తినలో కూడా కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటి సమావేశం ఉంటుందని టిపిసిసి అధ్యక్షుడు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, సిఇసి సభ్యుడైన ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి అదిష్ఠానం నుంచి సంకేతాలు వచ్చాయి. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అదిష్ఠానం పిలుపురాగానే వెంటనే హస్తినకు రెక్కలుకట్టుకొనివాలేందుకు ఈరోజు అధికార కార్యక్రమాలను కూడా వాయిదా వేసుకొని తన ఇంటినుంచి పిలుపుకోసం వేచిచూశారు.మరోవైపు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధికారకార్యక్రమాల్లో పాల్గొన్నా అదిష్ఠానం నుంచి పిలుపు రాగానే వెంటనే ఢిల్లీకి చేరుకొనేలా అన్ని చర్యలు తీసుకున్నారు. ఢిల్లీలో సమావేశం వాయిదా పడినా గాంధీభవన్‌లో మాత్రం హాట్‌హాట్‌గా అభ్యర్థుల ఎంపిక కసరత్తు జరిగింది. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు 33 మంది అభిప్రాయాలు పార్లమెంట్ సెగ్మంట్‌లోని ఎమ్మెల్యేలు ఇంచార్జీలు ఇతర కీలక నాయకుల అభిప్రాయం కూడా స్వీకరించారు.మరోవైపు ఫ్లాష్‌సర్వే ఫలితాలు కూడా విశ్లేషణకూడా చేశారు. గత ఆదివారం నుంచి ఫ్లాష్‌సర్వేలు 13లోకసభ నియోజకవర్గాలలో జరుగుతున్నాయి. ఫ్లాష్‌సర్వేఫలితాలు కూడా పరిగణలోకి తీసుకొని అభ్యర్థుల ఎంపిక ఖరారు చేసే అవకాశం ఉంది. బిఆర్‌ఎస్ నుంచి వచ్చే బలమైన అభ్యర్థులకు అవకాశాలు కల్పించాలని అదిష్ఠానం యోచించినా కాంగ్రెస్ నాయకులు మాత్రం తమకు అవకాశలు కల్పించాలని గట్టిగా వినిపిస్తున్నారు. గత 10ఏళ్ళు అనేక ప్రతికూలతవాతావర్ణం ఎదుర్కొన్నామని మాకంటే ఎక్కువ ఎవరు కాదని అంటున్నారు. ఖమ్మం టికెట్టు నాకే ఇవ్వాలని మాజీ పిసిసి అధ్యక్షుడు వి.హనుమంతరావు డిమాండ్ చేస్తున్నారు. ఖమ్మం టికెట్టు విషయంలో పోటీ దిగ్గజాలమధ్య ఉంది.

## వారం - వర్జ్యం

**తేది: 14-03-2024,గురువారం,**
**శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,**
**ఫాల్గుణ మాసం, ఉత్తరాయనం**
**శిశిర ఋతువు, శుక్ల పక్షం**
పంచమి రా 11:27 , భరణి సా 4:55,
వ,తె 04:31 -6:04,
దు:1) ఉ 10:25 - 11:13, 2) మ 3:13-4:01
శుభసమయం ఉ.7:45-8:20,
రాహుకాలం - మ . 01:30-3:00 వరకు

## వార్తాఫలం

**మేషం**:పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి.

**వృషభ:** ఋణాలు కొంత వరకు తీరుస్తారు. ప్రముఖులతో పరిచయాలు ఏర్పడతాయి.

**మిథునం**:క్రయవిక్రయాలలో ప్రోత్సాహం లభిస్తుంది.విలువైన వస్తువులు జాగ్రత్త అవసరం.

**కర్కాటకం**: వివాహ, ఉద్యోగ ప్రయత్నాలు అనుకూలిస్తాయి. సూటిగా నడుచుకుంటారు.

**సింహం**: క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు. శుభకార్యాలు ఘనంగా చేస్తారు.

**కన్య**: మిత్రుల నుండి కీలక సమాచారం అందుతుంది.వాహన భద్రత అవసరం.

**తుల** : భాగస్వామ్య వ్యాపారాలు లాభిస్తాయి. వస్త్ర, ఆభరణాలు, కొనుగోలు చేస్తారు.

**వృశ్చికం**:నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.వాహన భద్రత అవసరం.

**ధనుస్సు**: దూరప్రాంతాల నుండి వచ్చిన సమాచారం ఆనందం కలిగిస్తుంది.కీళ్లనొప్పులుబాధిస్తాయి.

**మకరం** :రాజకీయ, కళా రంగాల, వారికి ప్రభుత్వం నుంచి ఆహ్వానాలు అందుతాయి.

**కుంభం**:పనులు సజావుగా సాగుతాయో లేదో అన్న అభద్రతాభావం ఉంటుంది.

**మీనం** :జీవిత భాగస్వామితో ఏర్పడిన విభేదాలు పరిష్కరించుకుంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## నేడో, రేపో షెడ్యూలు

>> పర్యవేక్షణచేస్తామన్నారు. ఈనెల 12నాటికి ఎస్‌బిఐ ఎన్నికల బాండ్ల డేటా అందించాల్సి ఉందని, ఆ వివరాలు మాకు చేరాయని, ప్రజలకు అన్ని వివరాలు వెల్లడిస్తామని, కమిషన్ అనేది పారదర్శకతకు ఎప్పుడూఅనుకూలమే. గడువులోగా దాన్ని బహిర్గతంచేస్తామని ప్రధాన ఎన్నికల కమిషనర్ పేర్కొన్నారు. జమ్ముకశ్మీర్‌లో లోక్‌సభ ఎన్నికల సంసిద్ధతపై సమీక్షనిర్వహించిన తర్వాత ఆయన మీడియాతోమాట్లాడారు. సుప్రీం ఆదేశాలను అనుసరించి 12న ఎస్‌బిఐ ఎన్నికల బాండ్ల డేటాను ఎన్నికల సంఘానికి అందించింది. 2019 ఏప్రిల్ ఒకటవ తేదీనుంచి ఈ ఏడాది ఫిబ్రవరి 15వరకూ మొత్తం 22,217 ఎన్నికల బాండ్లను జారీచేసామని, అందులో 22,030 బాండ్లను పలు రాజకీయ పార్టీలు ఎన్‌క్యాష్‌చేసుకుని నిధులు తీసుకున్నాయని, మిగిలిన 187 బాండ్లను నిబంధనలప్రకారం రిడీమ్‌చేసి ప్రధానమంత్రి జాతీయ సహాయనిధిలో నగదు జమచేసినట్లు ఎస్బీఐ వెల్లడించింది.

## బిఆర్‌ఎస్ ఎంపిక

>> కడియం కావ్య పేర్లను ప్రకటించింది. బిఆర్‌ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు బుధవారం వరంగల్ లోక్‌సభ పరిధిలోని ముఖ్య నాయకులతో సమావేశమయ్యారు. ఈ భేటీలో అభ్యర్థి ఎంపిక బాధ్యతను అధినేతకు కట్టబెడుతూ నేతలు నిర్ణయించారు. వరంగల్ నుంచి గత లోక్‌సభ ఎన్నికల్లో బిఆర్‌ఎస్ నుంచి పసునూరి దయాకర్ గెలిచారు. అంతకు ముందు 2015 ఉప ఎన్నికల్లోనూ ఆయనే విజయం సాధించారు. అయితే దయాకర్ స్పందిస్తూ వరంగల్ నుంచి తనకు టికెట్ ఇస్తే పోటీ చేస్తానని, ఒకవేళ ఎవరికి టికెట్ ఇచ్చినా వారిని గెలిపించుకుంటానన్నారు. ఇప్పటికే ఐదు స్థానాలకు అభ్యర్థులను ప్రకటించిన బిఆర్‌ఎస్ తాజా ప్రకటనతో మొత్తం 9 మంది అభ్యర్థిత్వాలను ప్రకటించారు. ఖమ్మం నుంచి సిట్టింగ్ ఎంపీ నామా నాగేశ్వరరావు, మహబూబాబాద్ నుంచి సిట్టింగ్ ఎంపీ మాలోత్ కవిత,మహబూబ్‌నగర్ నుంచి సిట్టింగ్ ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి,కరీంనగర్ నుంచి మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్, పెద్దపల్లి నుంచి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్లను ఇది వరకే ఖరారు చేశారు.

## సోలార్ ఆధారిత పవర్ ప్లాంట్ ఏర్పాటుకు హెచ్‌పిసిఎల్ సుముఖత

### సిఎం రేవంత్‌తో ప్రతినిధుల భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి13:** రాష్ట్రంలో సోలార్ ఆధారిత పవర్ ప్లాంట్ ఏర్పాటుకు హెచ్‌పిసిఎల్ సుముఖత వ్యక్తం చేసింది. బుధవారం సాయంత్రం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని హెచ్‌పిసిఎల్ రెన్యుబుల్ ఎనర్జీ ప్రతినిధుల బృందం కలిసింది. ఈ సందర్భంగా జరిగిన చర్చల్లో రాష్ట్రంలో సోలార్ ఆధారిత ప్లాంట్ ఏర్పాటుకు ముందుకు వచ్చారు.

## SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:13/03/24

DAY - SINGAM SERIES Dr No:230
1st Prize Rs.100000/- 378542
2nd Prize Rs.7000/- 79093
3rd Prize Rs.3500/-
21474 23479 37804 41865 48414
60247 66426 74364 75377 79910
4th Prize Rs.200/-
0379 1709 1926 2294 3160 3225 3514
4123 5719 8776
5th Prize Rs.100/-
0595 0862 1750 2058 3655 5863 7262
7761 9640 9738
6th Prize Rs.50/-
0083 1618 2893 4140 5384 6623 8779
0207 1676 3023 4199 5471 6739 8792
0211 1680 3080 4394 5526 6786 8843
0366 1716 3214 4530 5812 7058 9004
0422 1772 3261 4661 5942 7146 9146
0442 1821 3511 4690 5981 7187 9306
0445 1838 3597 4786 6043 7368 9685
0633 1855 3613 4912 6112 7557 9697
0689 1943 3720 4951 6283 7591 9710
0718 1991 3760 5037 6408 7935 9998
0728 2063 3986 5096 6435 8031
0901 2267 4014 5123 6436 8298
1177 2463 4061 5180 6475 8671
1344 2501 4087 5210 6587 8689
1406 2565 4094 5344 6612 8768

DAY - KUIL SERIES Dr No:230
1st Prize Rs.100000/- 611810
2nd Prize Rs.7000/- 74342
3rd Prize Rs.3500/-
10972 13693 27500 53856 68269
70934 78425 78585 87021 95301
4th Prize Rs.200/-
2043 2389 2471 3391 3611 5502 5837
7276 8288 9467
5th Prize Rs.100/-
0340 0498 1762 3244 3988 5852 7609
7950 7970 8494
6th Prize Rs.50/-
0051 1103 2626 4073 6090 7999 9272
0054 1109 3027 4326 6098 8015 9305
0061 1142 3093 4391 6289 8130 9334
0089 1181 3207 4447 6511 8233 9354
0136 1375 3313 4483 6566 8264 9412
0190 1388 3333 4685 6950 8672 9636
0263 1512 3436 4730 7006 8734 9721
0308 1981 3443 4871 7104 8751 9806
0329 2068 3499 4994 7191 8763 9824
0331 2101 3675 5254 7222 8863 9970
0617 2141 3683 5582 7389 8947
0634 2350 3763 5742 7468 8956
0926 2442 3990 5756 7581 8971
0933 2575 3994 5865 7744 9130
1031 2576 4062 5962 7758 9226

## ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:13/03/24

DAY - ROSA SERIES Dr No:230
1st Prize Rs.100000/- 995681
2nd Prize Rs.7000/- 98219
3rd Prize Rs.3500/-
17892 32704 43337 49212 51275
79312 81541 84495 93698 94499
4th Prize Rs.200/-
2101 2351 2778 5054 5456 5653 7630
7698 8759 8940
5th Prize Rs.100/-
0096 0401 3626 3691 4889 5275 6199
6315 9230 9910
6th Prize Rs.50/-
0031 1428 2665 4135 5851 7684 9416
0099 1576 2697 4216 5899 7715 9587
0129 1640 2843 4402 5973 7867 9662
0139 1688 2853 4437 6318 7958 9737
0421 1719 2978 4500 6438 8044 9766
0477 1746 3001 4731 6560 8304 9851
0537 1872 3270 4768 6722 8345 9854
0682 2007 3338 5003 6787 8364 9863
0736 2144 3412 5210 6810 8403 9944
0810 2160 3496 5446 6972 8448 9961
1009 2225 3672 5592 7136 8536
1012 2234 3800 5687 7143 8789
1325 2412 3845 5716 7177 8798
1396 2485 3908 5780 7360 9078
1424 2586 3953 5816 7594 9168

DAY - DEAR SERIES Dr No:230
1st Prize Rs.100000/- 134617
2nd Prize Rs.7000/- 31028
3rd Prize Rs.3500/-
00473 02947 07927 22890 23217
32629 41687 51169 56709 76595
4th Prize Rs.200/-
0514 1668 3700 4356 5496 6014 6320
8361 9234 9705
5th Prize Rs.100/-
0973 4350 4618 5425 5793 6782 7399
7416 7541 9600
6th Prize Rs.50/-
0030 1495 2615 4273 5918 7505 9227
0059 1496 2838 4485 6050 7513 9341
0250 1617 3088 4865 6051 7615 9465
0265 1896 3133 4919 6102 7683 9569
0410 1925 3152 4944 6115 7765 9669
0543 1977 3295 5069 6240 7830 9681
0681 2058 3312 5442 6352 7848 9763
0746 2064 3338 5520 6553 7890 9854
0853 2079 3554 5585 6698 8069 9886
0967 2202 3666 5717 6875 8241 9982
0991 2247 3695 5753 7013 8328
1006 2249 3951 5754 7197 8671
1115 2290 4050 5781 7342 8784
1192 2320 4105 5855 7404 8895
1278 2488 4186 5902 7486 9062

## THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:13/03/24

DAY - THANGAM SERIES Dr No:230
1st Prize Rs.100000/- 465323
2nd Prize Rs.7000/- 15587
3rd Prize Rs.3500/-
09305 09470 24452 37537 40898
64480 69108 88458 88939 97150
4th Prize Rs.200/-
2569 3794 4203 4805 5415 5922 6423
6788 7494 9450
5th Prize Rs.100/-
0025 1300 3374 3395 6936 7168 7876
8669 9347 9738
6th Prize Rs.50/-
0091 1369 2781 4304 5437 7194 9055
0175 1496 3173 4339 5514 7453 9301
0206 1579 3326 4359 5868 7699 9376
0294 1773 3328 4440 5925 7757 9391
0316 1785 3493 4472 5998 7866 9487
0342 1841 3602 4675 6158 7898 9528
0400 1844 3748 4696 6179 7984 9742
0530 2043 3755 4838 6195 8244 9784
0647 2110 3881 4888 6240 8519 9788
0745 2180 3906 5056 6340 8585 9799
0855 2349 3912 5127 6750 8738
1078 2408 3966 5288 6834 8755
1088 2529 4078 5293 6939 8810
1257 2545 4227 5312 6971 8818
1337 2724 4269 5372 7039 8922

DAY - VAIRAM SERIES Dr No:89
1st Prize Rs.50000/- 583728
2nd Prize Rs.7000/- 27815
3rd Prize Rs.3500/-
10593 38418 48914 55919 57275
61987 72618 84419 93203 95189
4th Prize Rs.200/-
0366 1319 4531 4970 5165 5430 6094
7324 8034 8760
5th Prize Rs.100/-
1937 2841 3041 3144 4426 6188 8127
9029 9454 9828
6th Prize Rs.50/-
0041 1455 2912 4368 5773 7539 9323
0079 1493 3000 4549 5857 7709 9436
0108 1648 3176 4590 5941 7713 9455
0113 1912 3220 4686 5962 7857 9484
0427 2096 3353 4811 6440 7919 9656
0621 2171 3364 4889 6478 7937 9681
0644 2187 3389 5085 6538 8105 9687
0728 2190 3684 5091 6805 8144 9715
0806 2338 3701 5121 6899 8553 9958
0908 2354 3816 5191 6987 8579 9986
0943 2466 3854 5259 7008 8593
1063 2656 3978 5349 7323 8726
1108 2710 4137 5491 7383 8983
1179 2812 4174 5515 7454 8991
1429 2853 4359 5575 7474 9275

## NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:13/03/24

DAY - NALLANERAM SERIES Dr No:230
1st Prize Rs.50000/- 251278
2nd Prize Rs.7000/- 23211
3rd Prize Rs.3500/-
07249 11240 20982 52102 55833
56992 69212 81263 93208 99572
4th Prize Rs.200/-
0338 0844 3881 5559 5656 8019 8146
8627 8671 8953
5th Prize Rs.100/-
1744 3076 3184 5862 6242 6929 7965
9283 9583 9987
6th Prize Rs.50/-
0153 1561 2985 4538 6363 7657 9276
0198 1741 3286 4589 6496 7812 9334
0355 1752 3322 5138 6537 7881 9372
0448 1832 3448 5388 6545 8076 9420
0742 1917 3742 5389 6575 8099 9455
0753 1938 3748 5450 6622 8260 9636
0768 1968 3762 5495 6651 8324 9698
0848 2113 3785 5574 6820 8395 9738
1124 2327 4004 5764 6833 8494 9880
1265 2454 4059 5809 6838 8611 9940
1384 2464 4063 6019 6845 8702
1386 2813 4162 6143 6869 8718
1414 2829 4429 6187 6887 8744
1451 2951 4451 6240 7117 8746
1473 2970 4501 6262 7571 9102

DAY - MANI SERIES Dr No:89
1st Prize Rs.50000/- 859656
2nd Prize Rs.7000/- 06386
3rd Prize Rs.3500/-
49417 54341 55554 56049 61902
70723 81499 91927 94533 95439
4th Prize Rs.200/-
1271 3861 4176 4657 4808 5475 8279
9361 9921 9995
5th Prize Rs.100/-
0307 1100 1135 2903 3505 6978 7391
9369 9557 9815
6th Prize Rs.50/-
0325 1779 2607 4120 5112 7173 8415
0349 1811 2695 4204 5332 7223 8587
0426 1872 2698 4332 5396 7336 8952
0504 1981 2760 4478 5405 7337 9035
0510 2016 3010 4512 5486 7695 9072
0554 2057 3057 4601 5561 7697 9264
0848 2084 3090 4673 5598 7726 9313
0901 2159 3325 4704 5736 7839 9343
0928 2354 3445 4724 5981 7892 9416
0982 2394 3467 4741 6218 8009 9827
0985 2439 3591 4766 6241 8031
1192 2454 3713 4812 6682 8084
1470 2471 3746 4842 6749 8124
1533 2473 4035 4894 6791 8328
1744 2497 4113 5001 6856 8331

## KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:13/03/24

DAY - KUMARAN SERIES Dr No:230
1st Prize Rs.50000/- 723747
2nd Prize Rs.7000/- 39948
3rd Prize Rs.3500/-
02866 12935 17184 20182 25338
62164 71576 85132 98354 99769
4th Prize Rs.200/-
2067 2512 2959 3687 3698 5894 6141
7943 8588 9031
5th Prize Rs.100/-
0482 1433 1735 3802 4166 4770 7612
9225 9284 9528
6th Prize Rs.50/-
0027 1617 3689 5295 6291 7405 8690
0267 1949 3744 5346 6645 7433 8718
0345 2101 3820 5402 6847 7547 8870
0406 2180 3877 5477 6864 7559 8908
0451 2287 4026 5519 6905 7610 9044
0583 2429 4324 5595 7075 7928 9098
0721 2498 4355 5704 7102 7970 9642
0777 2782 4397 5723 7194 7972 9646
0943 2983 4601 5936 7207 8181 9921
0964 3044 4722 5938 7213 8214 9938
0999 3110 4872 5968 7226 8233
1051 3111 4876 6074 7254 8297
1156 3241 4904 6181 7274 8312
1242 3367 4942 6274 7383 8353
1612 3594 5039 6277 7384 8535

DAY - VISHNU SERIES Dr No:230
1st Prize Rs.50000/- 234526
2nd Prize Rs.7000/- 52465
3rd Prize Rs.3500/-
22831 43149 53978 54845 70813
71307 77046 93300 93729 97622
4th Prize Rs.200/-
0261 0559 0924 1240 3614 4170 4463
5672 6139 9990
5th Prize Rs.100/-
0910 1819 3675 4534 5454 6247 7029
7308 8534 9210
6th Prize Rs.50/-
0037 1377 3159 4255 6041 7795 9086
0069 1686 3165 4280 6131 7842 9131
0109 1703 3314 4309 6155 7921 9161
0131 1984 3323 4362 6321 7928 9232
0215 2053 3417 4615 6338 8007 9558
0255 2361 3670 4757 6355 8136 9763
0297 2505 3698 4781 6376 8273 9798
0372 2598 3733 4887 6976 8292 9870
0580 2684 3795 5042 7050 8424 9885
1060 2820 3801 5094 7121 8665 9931
1140 2978 3830 5322 7263 8718
1173 2981 3945 5358 7427 8886
1253 2994 3948 5401 7649 8933
1273 3101 4160 5669 7656 8971
1296 3117 4163 5699 7706 9016

## SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:13/03/24

SWARNALAXMI SERIES Dr No:230
1st Prize Rs.50000/- 527735
2nd Prize Rs.7000/- 62129
3rd Prize Rs.3500/-
16659 16963 27854 38503 49122
51591 73176 73908 84402 95333
4th Prize Rs.200/-
0286 1680 1996 3964 5882 5961 7052
7245 7475 9244
5th Prize Rs.100/-
0635 3888 4680 5265 5662 5959 6242
7624 8429 8996
6th Prize Rs.50/-
0094 1818 3119 4654 6290 7366 9112
0347 2179 3295 4688 6494 7424 9173
0368 2238 3301 4897 6529 7468 9219
0399 2342 3360 5015 6555 7555 9351
0628 2647 3492 5144 6577 7796 9430
0863 2662 3543 5545 6650 7804 9435
0946 2700 3647 5604 6699 7844 9442
1077 2747 3649 5653 6742 8153 9619
1082 2814 3698 5691 6797 8322 9668
1114 2868 3727 5856 6923 8323 9988
1120 2909 4088 5922 6937 8500
1213 2920 4291 5984 7055 8738
1418 2928 4356 6062 7073 8757
1443 2993 4565 6125 7082 8798
1734 3067 4581 6187 7179 8849

DAY - LION SERIES Dr No:89
1st Prize Rs.50000/- 237103
2nd Prize Rs.7000/- 48877
3rd Prize Rs.3500/-
15622 26710 37607 48498 59372
61445 61851 72574 83460 94464
4th Prize Rs.200/-
0140 0403 1229 2612 3899 4197 4242
5070 6073 9603
5th Prize Rs.100/-
0286 0433 2267 4539 4637 6087 6280
6597 7030 9297
6th Prize Rs.50/-
0022 1372 3208 4314 6545 8096 9126
0055 1383 3210 4449 6568 8118 9133
0084 1670 3282 4554 6591 8143 9182
0298 1859 3416 4614 6734 8167 9186
0478 1886 3509 4822 6859 8187 9296
0497 2042 3549 4910 6870 8295 9356
0540 2257 3569 5289 6952 8467 9474
0559 2333 3600 5455 7109 8482 9529
0703 2536 3801 5462 7164 8499 9616
0751 2564 4016 5466 7171 8709 9686
0810 2629 4083 5582 7489 8803
1043 2751 4107 5654 7779 8815
1163 2889 4132 5933 7851 8883
1182 3052 4259 6190 7856 9014
1209 3111 4272 6395 7895 9073



పోర్టల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ప్రధాని మోడీ, కార్యక్రమంలో పాల్గొన్న గవర్నర్ తమిళిసై, కలెక్టర్ వల్లూరి క్రాంతి

## పర్చువల్‌గా పిఎం సూరజ్ పోర్టల్‌ను ప్రారంభించిన ప్రధాని

**సంగారెడ్డి మున్సిపాలిటి మార్చి 13: ప్రభాతవార్త:** పిఎం సూరజ్ పోర్టల్‌ను ప్రధాని నరేంద్ర మోడీ బుధవారం వర్చువల్‌గా ఆవిష్కరించారు. దేశ వ్యాప్తంగా 510 జిల్లాలను అనుసంధానం చేస్తూ కార్యక్రమాన్ని ప్రారంభించారు.సంగారెడ్డి సమీపంలోని ఐఐటిహెచ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ తమిళిసై,జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి జడ్పీ చైర్‌పర్సన్ మంజుశ్రీజయపాల్‌రెడ్డి,ఐఐటిహెచ్ డీన్ చంద్రశేఖర్ శర్మ,ఆదనపు కలెక్టర్ చంద్రశేఖర్,ఎస్‌బిఐ సిజిఎం రాజేష్ కుమార్,కెనరా బ్యాంకు డిజిఎం శ్రీనివాసరావులు పాల్గొన్నారు. గవర్నర్ తమిళసై మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోడీ పథకాలపై లబ్ధిదారులతో మాట్లాడుతూ, వారిని భాగస్వామ్యం చేస్తున్నారని అన్నారు. సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రిత్వశాఖ మరియు గృహ,పట్టణ వ్యవహారాల మంత్రిత్వశాఖ సంయుక్త చొరవతో మానవీయ మురుగు సెప్టిక్ ట్యాంక్ శుభ్రపరిచే ప్రమాదకర అభ్యాసాన్ని తొలగించడం లక్ష్యంగా ఈకార్యక్రమం చేపడుతుందని అన్నారు. కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అవినీతికి కాళేశ్వరం ప్రాజెక్టే నిదర్శనం

### కెసిఆర్ సమస్యను చిన్నదిగా చూపే ప్రయత్నం: మంత్రి పొంగులేటి

**హైదరాబాద్, మార్చి 13, ప్రభాతవార్త :** మనిషి శరీరంలో కాళ్లు, చేతులు, ముక్కు, మొఖం అన్నీ బాగానే ఉన్నా వెన్నెముక విరిగిపోతే ఎలా ఉంటుందో ఇప్పుడు కాళేశ్వరం పరిస్థితి కూడా అలాగే ఉందని రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మేడిగడ్డ తరువాత సుందిళ్ల పరిస్థితి కూడా ఆందోళనకరంగా మారిందని పేర్కొన్నారు. ఈమేరకు బుధవారం కరీంనగర్ సభలో మాజీ సీఎం కేసీఆర్ చేసిన వ్యాఖ్యలను మంత్రి పొంగులేటి ఖండించారు. కేసీఆర్ అవినీతి జబ్బు ఒక్క మేడిగడ్డకే పరిమితం కాలేదనీ, ఆ జబ్బు అన్నారం, సుందిళ్లకు కూడా పాకిందని పేర్కొన్నారు. తానే ఇంజినీర్, డిజైనర్, తాపీ మేస్త్రీగా కేసీఆర్ వ్యవహరించారనీ, కేసీఆర్ అవినీతికి, అహంకారానికి, మూర్ఖత్వానికి కాళేశ్వరం ప్రాజెక్టే నిదర్శనమని మండిపడ్డారు. మేడిగడ్డ బ్యారేజీ మొత్తం 22 పిల్లర్లలో దాదాపు 7పిల్లర్లు 3 ఫీట్ల మేర కుంగాయనీ, ఎన్డీఎస్‌ఏ, సీడ బ్ల్యూసీ, ఇంజినీరింగ్ నిపుణులు, రైతు సంఘాల నేతలు, మేధావులు అందరూ ఏకరువు పెడుతుంటే అపర మేధావి కేసీఆర్ మాత్రం సమస్యను చిన్నదిగా చూపించే ప్రయత్నం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. భూమి ఆకాశం ఉన్నంత వరకు బీఆర్ఎస్ ఉంటుందని గతంలో కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై పొంగులేటి స్పందిస్తూ దేశంలో గత్తర లేపే భూకంపం సృష్టిస్త అంటూ అసెంబ్లీ ఎన్నికలకు ముందు ప్రగల్భాలు పలికిన పెద్ద మనిషి సొంత రాష్ట్రంలో ఓడిపోయి కుర్చీ మడత పెట్టారని వ్యాఖ్యానించారు. కేసీఆర్ పాలనలో జరిగిన తప్పిదాలను కాంగ్రెస్ ప్రభుత్వంపై రుద్దే ప్రయత్నం చేస్తున్నారని దుయ్యబట్టారు. కరువుకు కాంగ్రెస్ పార్టీకి ఏమైనా సంబంధం ఉందా ? మా ప్రభుత్వం డిసెంబర్ 7 ఏర్పడిందనీ, ఇప్పటికే వర్షాకాలం ముగిసిందనే విషయాన్ని కేసీఆర్ గుర్తుంచుకోవాలన్నారు. గత కేసీఆర్ పాలనలో జరిగిన తప్పిదాలను కాంగ్రెస్ ప్రభుత్వంపై రుద్దే ప్రయత్నం కేసీఆర్ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో ఎన్నికల్లో పోటీ చేయడానికి కూడా అభ్యర్థులు దొరకని పరిస్థితి బీఆర్ఎస్‌కు నెలకొందని ఈ సందర్భంగా పొంగులేటి వ్యాఖ్యానించారు.

# ఇక వాహనాలకు 'టిజి' నంబర్ ప్లేట్లు

### కేంద్రం గెజిట్‌తో గ్రీన్ సిగ్నల్

**హైదరాబాద్, మార్చి 13, ప్రభాతవార్త :** తెలంగాణలో వాహనాల రిజిస్ట్రేషన్ల ప్రక్రియలో కీలక మార్పు చోటు చేసుకుంది. ఇకపై వాహనాల రిజిస్ట్రేషన్ మార్క్‌ను టీఎస్‌గా కాకుండా టీజీగా మార్చనున్నారు. ఈమేరకు కేంద్ర రవాణా శాఖ తాజాగా గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. రిజిస్ట్రేషన్ ప్లేట్లపై కొత్త ప్రిఫిక్స్ తక్షణమే అమల్లోకి వస్తుందని డిల్లీలోని తెలంగాణ ప్రత్యేక ప్రతినిధి మల్లు రవి కార్యాలయం పేర్కొంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వాహనాల రిజిస్ట్రేషన్ టీఎస్ పేరుతో జరిగేది. అయితే, గత అసెంబ్లీ ఎన్నికల అనంతరం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం టీఎస్ బదులుగా టీజీగా మారుస్తూ నిర్ణయం తీసుకుంది. క్యాబినెట్‌లో ఈమేరకు ఆమోదించిన తీర్మానానికి అనుగుణంగా టీజీగా మార్చడానికి అనుమతి కోరుతూ గత నెలలో కేంద్రానికి లేఖ రాసింది. ఈమేరకు కేంద్ర రవాణా శాఖ తాజాగా గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. కాగా, మోటారు వాహనాల చట్టం 1988లోని సెక్షన్ 41(6) కింద ఉన్న అధికారాలను ఉపయోగించి 989 జూన్ 12న అప్పటి ఉపరితర రవాణాశాఖ జారీ చేసిన గెజిట్ నోటిఫికేషన్‌లో ఈ మార్పు చేసినట్లు తెలిపింది. ఆ నోటిఫికేషన్‌లోని టేబుల్‌లో సీరియల్ నం.29 ఏ కింద తెలంగాణ రాష్ట్రానికి ఇదివరకు ఉన్న టీఎస్ స్థానంలో ఇప్పుడు టీజీ మార్క్ కేటాయించినట్లు వెల్లడించింది.

ఇదిలా ఉండగా, తాజాగా కేంద్రం గెజిట్ నోటిఫికేషన్ విడుదలతో వాహనాల రిజిస్ట్రేషన్లు మొదలు అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు టీఎస్ నుంచి టీజీగా మార్పు చేయాలని నిర్ణయం తీసుకుంది. దీనికి అనుబంధంగా కేంద్ర రవాణా రహదారుల శాఖగెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయడంతో ఇక నుంచి రిజిస్టర్ అయ్యే వాహనాల మార్క్ టీజీగా మారనుంది.

## పేటిఎం ఫాస్ట్‌ట్యాగ్ వాహనాలకు తెరుచుకోని టోల్‌గేట్లు

### పేటిఎం యూజర్ల ఫాస్ట్‌ట్యాగ్‌కు కష్టాలు

### 12గంటల్లో ఇతర యాప్‌బేస్డ్ ఫ్లాట్‌ఫారంలో చేరాలి

### భారత జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ సలహా

**హైదరాబాద్, మార్చి 13,ప్రభాతవార్త:** పేటిఎం పాస్ట్‌ట్యాగ్ వాహనాలకు టోల్‌గేట్లు ఇక 12 గంటల తరువాత తెరుచుకోవు. 12గంటల్లో పేటిఎం ఫాస్ట్‌ట్యాగ్ ఉపయోగించే వాహదారులు ఇతర యాప్‌బేస్డ్ ఫాస్ట్‌ట్యాగులకు లేదా ఇతర బ్యాంకులకు మారాలని భారత జాతీయ రహదారుల ప్రాధికారససంస్థ (ఎన్‌హెచ్‌ఏఐ) సలహా ఇచ్చింది. జాతీయరహదారులపై ప్రయాణించేటప్పుడు వాహనదారులు పెనాల్టీ రెట్టింపు రసుము చెల్లించకుండా ఈ సూచనలు పాటించాలని బుధవారం కేంద్రప్రభుత్వం ఉపరితల రవాణా మంత్రిత్వశాఖ ప్రకటించింది. డిజిటల్ లావాదేవిల్లో అత్యధిక ప్రాచుర్యం కలిగిన పేటిఎం యాప్‌బేస్డ్‌ఫ్లాట్‌ఫాం ఇప్పుడు తీవ్రసంక్షోభంలో చిక్కుకుంది. పేటిఎం పేమెంట్స్ బ్యాంకుపై ఇటీవల ఆర్బీఐ ఆంక్షలు విధించడంతో వినియోగదారులు కూడా ఇబ్బందులు ఎదర్కొంటున్నారు. పేటిఎం వినియోగదారుల నుంచి ఫిబ్రవరి 29తరువాతా ఏలాంటి నిధులు తీసుకోవద్దని డిపాజిట్లు స్వీకరించవద్దని క్రెడిట్ లావావాదేవిలు నిషేధం విధించారు. అయితే దానిని వినియోగదారుల సౌలభ్యం కోసం గడువు మార్చి15కు పెంచారు. రిజర్వుబ్యాంకు ఆదేశాల మేరకు మార్చి 15 తరువాత ఏ లావాదేవిలు అనమతించడం జరుగదు. ఈ క్రమంలో పేటిఎం వినియోగదారులైన ఫాస్ట్‌ట్యాగ్ యూజర్లు రీచార్జ్‌లేదా టాప్‌అప్ చేయడానికి ఇక అవకాశం కల్పించడంలేదు. పేటిఎం ఫాస్ట్ ట్యాగ్ వినియోగించే వాహనదారులు తమ అనుమానాలు నివృత్తి చేసుకోవడాని లేదా ప్రత్యామ్నయసేవలు పొందడానికి వారివారి బ్యాంకు అధికారులను సంప్రదించాలని ఎన్‌హెచ్‌ఏఐ కోరింది. ఇండియన్ హైవేస్ మేనేజ్‌మెంట్ కంపెనీలిమిటెడ్ వెబ్‌సైట్‌లో అందించిన ఎఫ్ ఏ క్యూలను సందర్శించాలని రహదారుల మంత్రిత్వశాఖ పేరొనకంది. అంతరాయంలేని ప్రయాణం కోసం పేటిఎం ఫాస్ట్‌ట్యాగ్‌లను ఉపయోగించేవారు ఇతర ఫ్లాట్‌ఫారంలోకి వెళ్ళాలని వారు కోరారు.

## మేట్రిమోనియల్ పేరిట అమాయకులకు టోకరా..

# సిసిఎస్ పోలీసులకు చిక్కిన చీటర్ దంపతులు





**హైదరాబాద్, మార్చి 13, ప్రభాతవార్త:** వివాహాల పేరిట పెళ్లికాని అమాయక యువతులను తెలివిగా మోసం చేస్తూ వారి వద్ద నుంచి భారీగా డబ్బులు వసూలు చేస్తున్న చీటర్ దంపతులను సిసిఎస్ పోలీసులు అరెస్టు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను సిసిఎస్ డిసిపి శ్వేతా రెడ్డి బుధవారం మీడియాకు వెల్లడించారు. సిరిసిల్లాకు చెందిన ఎల్లోటి రంజిత్ అలియాస్ యడ్ల శ్రీరాధా కృష్ణ ఊరఫ్ రాకేష్, అతని భార్య సంధ్యలు చీటర్లు. ఈ దంపతులు కొంతకాలం గా శివార్లలోని ఫీర్జాదిగూడలో అద్దె ఇంట్లో వుంటూ మెట్రిమోనియల్ సైట్‌లో వివాహాల కోసం ప్రకటనలు ఇచ్చే అవివాహిత యువతులను టార్గెట్ చేసేవారు. రంజిత్ కుమార్ ఇందులో మొదట పరిచయం అవుతూ తనకు పెళ్లి కాలేదని, సొంత ఇల్లు, మంచి ఉద్యోగం వుందని నమ్మబలికి, వారి నుంచి ముందుగానే కట్నకానుకల పేరిట లక్షలాది రూపాయలు వసూలు చేసి ఆనక సెల్‌ఫోన్‌ను స్విచాఫ్ చేసేవాడు. ఇతనికి భార్య సంధ్య సహకరించేది.

ఇలా ఈ దంపతులు చాలా మందిని నిండా ముంచగా కొందరు బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసిన సిసిఎస్ పోలీసులు చీటర్ దంపతులను బుధవారం అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. కాగా ఈ తరహా మోసగాళ్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా వుండాలని డిసిపి కోరారు.

## గత ప్రభుత్వం బదలీ చేసిన విద్యుత్ ఉద్యోగులకు తిరిగి పోస్టింగ్ ఇవ్వాలి

### టీజేఎస్ అధ్యక్షుడు కోదండరాం డిమాండ్

**హైదరాబాద్, మార్చి 13, ప్రభాతవార్త :** గత ప్రభుత్వంలో సమ్మె నోటీసు ఇచ్చిన కారణంగాఅన్యాయంగా సుదూర ప్రాంతాలకు బదిలీ చేసిన విద్యుత్ ఉద్యోగులను తిగి పూర్వ స్థానాల్లో పోస్టింగ్ ఇవ్వాలని టీజేఎస్ అధ్యక్షుడు ప్రొ.కోదండరాం డిమాండ్ చేశారు.ఈమేరకు బుధవారం టీఎస్ ట్రాన్స్‌కో, జెన్కో చైర్మన్, ఎండీసయ్యద్ అలీ ముర్తుజా రిజ్వీకి వినతి పత్రం అందజేశారు. తెలంగాణ విద్యుత్ యూనియన్ ఉద్యోగులు గత ఏడాది తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ సమ్మె నోటీసు ఇచ్చారనీ, దీనికి యాజమాన్యం ఎలాంటి స్పందన ఇవ్వకపోగా ఉద్యోగుల డిమాండ్ల పరిష్కారానికి సైతం ఎలాంటి చొరవ చూపలేదని పేర్కొన్నారు. దీంతో ఉద్యోగులు గత ఏడాది ఏప్రిల్‌లో ఒకే ఒక్క రోజు సమ్మెలో పాల్గొన్నారనీ, అయినప్పటికీ 197 మంది ఆర్టిజన్స్‌ను అదే రోజు విధుల నుంచి తొలగించిందని గుర్తు చేశారు. ఆతరువాత వారిని తిరిగి విధుల్లోకి తీసుకున్నప్పటికీ వారు పనిచేస్తున్న ప్రాంతాల నుంచి దాదాపు 450 కి.మీ.ల దూరానికి బదిలీ చేశారన్నారు. అప్పటి నుంచి వారంతా తమ కుటుంబాలకు దూరమై ఎన్నో ఇబ్బందులు పడుతున్నారనీ, వారి ఇబ్బందుల దృష్ట్యా వెంటనే పూర్వ స్థానాలకు బదిలీ చేయాలని ఈ సందర్భంగా కోదండరాం విజ్ఞప్తి చేశారు.

## పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ ఇఎన్‌సిగా బాధ్యతలు స్వీకరించిన కనకరత్నం

**హైదరాబాద్, మార్చి 13 ప్రభాతవార్త:** పంచాయతీరాజ్ శాఖ ఇంజనీరింగ్ విభాగం ఇంచార్జ్ ఈఎన్‌సిగా కనకరత్నం నియమితులయ్యారు. ఈమేరకు బుధవారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుత ఈఎన్‌సి బి.సంజీవరావు పదవి కాలం పొడగింపు రద్దు చేయడంతో కొత్త ఈఎన్‌సిని నియమించారు. 1989లో కనకరత్నం సర్వీసులో చేరారు. ఇప్పటి వరకు ఇంజనీరింగ్ చీఫ్ ఇంజనీర్ టెక్నికల్ హోదాలో పనిచేశారు. మరోయేడాది పాటు సర్వీసులో కొనసాగనున్నారు. మహబూబ్‌నగర్, కరీంనగర్, నిజామబాద్ జిల్లాలో విధులు నిర్వహించారు. ఈ మేరకు బుధవారం కనకరత్నం బాధ్యతలు స్వీకరించారు.సంజీరరావుకు ఇంజనీర్లు, ఉద్యోగులు, సిబ్బంది వీడ్కోలు పలికి, కనకరత్నంకు స్వాగతం పలికారు.

ఈ కార్యక్రమంలో సిఈలు అశోక్, శివకుమార్, ఎస్ ఈ సురేష్ చంద్రారెడ్డి, ఇంజనీర్లు ముజీబ్, సంజీవరెడ్డి, శ్రీనివాస్, రాజేంద్రప్రసాద్‌లు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్‌రావు అనారోగ్యంతో కన్నుమూత



డాక్టర్ సుధాకర్‌రావు (ఫైల్)

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మార్చి13:** ప్రముఖ వైద్యులు, అంతర్జాతీయ స్థాయి ఎండోక్రైనాలజిస్ట్,మాజీ ఎమ్మెల్యే డాక్టర్ నెమురుగొమ్ముల సుధాకర్‌రావు(74) బుధవారం రాత్రి తుదిశ్వాస విడిచారు. గత కొన్నిరోజులుగా మూత్రపిండం సమస్యతో బాధపడుతున్న ఆయన ఇటీవల యశోద ఆసుపత్రిలో చేరారు. పరిస్థితి విషమించడంతో ఆయన్ను ఐసియుకి తరలించినప్పటికీ మరణించినట్లు ఆసుపత్రి వర్గాలు పేర్కొన్నాయి. 1969లో విద్యార్థిగా తెలంగాణ ఉద్యమంలో పనిచేసి జనగామలో ఆరెస్ట్ అయ్యారు. 1975 నుంచి సామాన్య జనానికి వైద్యసేవలందించిన ఎన్. సుధాకర్‌రావు వరంగల్ జిల్లా నియోజకవర్గం పాలకుర్తి శాసనసభ నియోజకవర్గం నుంచి తెలుగుదేశం ఎమ్మెల్యేగా పనిచేశారు. 2010 తర్వాత తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీలో చేరారు. చివరగా ఆయన బిఆర్ఎస్ ప్రభుత్వంలో తెలంగాణ ఆరోగ్యశ్రీ ట్రస్ట్ చైర్మన్‌గా పనిచేశారు. సుధాకర్‌రావు తండ్రి ఎన్.యతి రాజారావు మంత్రిగా,తల్లి విమలాదేవి చెన్నూరు నియోజకవర్గం ఎమ్మెల్యేగా పనిచేశారు. సుధాకర్‌రావు శాసనసభ్యునిగా తన నియోజకవర్గంలో అనేక గ్రామాలకు తారు రోడ్లు వేయించారు. చిన్న గ్రామాలకు మట్టి,మెటల్ రోడ్లను వేయించి రవాణా వసతి కల్పించారు. శ్రీరాంసాగర్ కాలువ మైలారం రిజర్వాయర్ మరమ్మతు చేసేందుకు కోటీ 50లక్షల నిధులు ఖర్చు చేశారు. 2004లో సుధాకర్ రావు టిడిపి అభ్యర్థిగా ఓటమి చెం దారు. తర్వాత ఆయన టిఆర్ ఎస్‌లో చేరారు. 2015 లో ఆయా రంగాల్లో చేసి న సేవలకు లైఫ్ టైం అచీవ్ మెంట్ అవార్డు అందు కున్నారు. ఒకవైపు వైద్యు డుగా, మరోవైపు ప్రజాప్రతిని ధిగా ప్రజలకు విస్తృతమైన సేవలు అందించారు. **కెసిఆర్,హరీశ్‌రావు సంతాపం:** మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్‌రావు మృతిపట్ల బిఆర్ఎస్ అధ్యక్షులు,మాజీ ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వైద్యుడుగా, ప్రజాప్రతినిధిగా వారు చేసిన ప్రజా సేవను కెసిఆర్ స్మరించుకున్నారు.శోకతప్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే,ఆరోగ్యశ్రీ ట్రస్ట్‌మాజీ చైర్మన్ డాక్టర్ ఎన్.సుధాకర్ రావు మృతి బాధాకరమని మాజీ మంత్రి,ఎమ్మెల్యే హరీశ్ రావు ప్రకటించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థి స్తున్నట్లు తెలిపారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు.

# నేటితో ముగియనున్న గ్రూప్-1 దరఖాస్తు గడువు

### ఇప్పటి వరకు వచ్చిన దరఖాస్తులు 2లక్షల 70వేలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మార్చి13:** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్–1 ఉద్యోగాల పరీక్షల కోసం 14వ తేదీతో దరఖాస్తు గడువు ముగియనుంది. అర్హతగల అభ్యర్థులు వెబ్‌సైట్‌లోకి వెళ్లి అప్లికేషన్ ప్రక్రియ పూర్తి చేసుకోవచ్చు. గ్రూప్–1 పరీక్షల కోసం ఇప్పటి వరకు 2.7 లక్షల దరఖాస్తులు వచ్చాయి. గురువారం సాయంత్రం 5 గంటలకు గడువు ముగియనుంది. పరీక్షకు ఏడు రోజుల ముందు నుంచి హాల్ టిక్కెట్లు అందుబాటులోకి వస్తాయి. అప్లికేషన్ ప్రాసెస్ ఫీజును రూ.200గా నిర్ణయించారు. ఎగ్జామినేషన్ ఫీజు రూ.120గా నిర్ణయించారు. అయితే నిరుద్యోగులకు ఈ ఫీజు(ఎగ్జామినేషన్ ఫీజు) నుంచి మినహాయించారు. 33 జిల్లా కేంద్రాల్లో ప్రిలిమ్స్ పరీక్షను నిర్వహించనున్నారు. మెయిన్స్ పరీక్షను గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో నిర్వహించనున్నారు. గతంలో అప్లయ్ చేసుకున్న అబ్యర్థులు కూడా ఈ నోటిఫికేషన్‌కు కొత్తగా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ స్పష్టం చేసింది. గతంలో దరఖాస్తు ఫీజు చెల్లించిన కారణంగా ఈ నోటిఫికేషన్‌కు సంబంధించి ఎలాంటి రుసుం చెల్లించాల్సిన అసరం లేదని పేర్కొంది.

# మై హోమ్ సిమెంట్ ఫ్యాక్టరీకి షోకాజ్ నోటీసులు

**హైదరాబాద్, మార్చి 13, ప్రభాతవార్త :** అక్రమంగా భూకబ్జా చేసి నిర్మించిన సిమెంట్ పరిశ్రమకు రెవెన్యూ శాఖ నోటీసులు పంపించింది. ఈ మేరకు భూదాన్ ఉద్యమంలో భాగంగా సేకరించిన భూములను ఆక్రమించినట్లు గుర్తించిన ఆ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ మై హోమ్ సిమెంట్ పరిశ్రమకు నోటీసులు జారీ చేశారు. ఆక్రమించిన 150 ఎకరాల భూదాన్ భూములు ఖాళీ చేయాలంటూ షోకాజ్ నోటీసులలో పేర్కొన్నారు. మై హోమ్‌తో సహా మరో నలుగురికి సైతం రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ నోటీసులు జారీ చేశారు. గత పదేళ్లుగా మేళ్లచెర్వు రెవెన్యూ పరిధిలోని సర్వే నం.1057లో 150 ఎకరాల భూదాన్‌భూమి ఆక్రమణకు గురైనట్లు అధికారులు గుర్తించారు. ఇందులోని 113 ఎకరాల భూమిని మైహోమ్ సిమెంట్ ఫ్యాక్టరీ, 18.20 ఎకరాలు కీర్తి సిమెంట్ ఫ్యాక్టరీ, ఇద్దరు రైతులు 3.19 ఎకరాల భూమిని కబ్జాచేసినట్లు సమాచారం. ఈ నలుగురికి ఆ భూములను వెంటనే ఖాళీ చేయాలంటూ భూదాన్ గ్రామ్ దాన్ చట్టం సెక్షన్ 24 ఎ ద్వారా షోకాజ్ నోటీసలు జారీ చేశారు. ఈమేరకు ఈనెల 16న సిసిఎల్‌ఏ కార్యాలయంలో హాజరై వివరణ ఇవ్వాల్సిందిగా ఆ నోటీసులలో ఆదేశించారు.

# హై లెవెల్‌కు వ్యాట్ వివాదం

### రెండు ప్రభుత్వ శాఖల మధ్య ప్రచ్ఛన్న యుద్ధం

**హైదరాబాద్, మార్చి 13, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం ఆదాయం పెంచుకునేందుకు వివిధ శాఖలకు లక్ష్యాలను పెంచడంతో వాటి సాధన కోసం సంబంధిత అధికారులు అందివచ్చిన ప్రతీ అవకాశాన్ని వదలడం లేదు. ఈ నేపధ్యంలో వాణిజ్య పన్నుల శాఖ లొసుగులు, పన్ను ఎగవేతదారులపై దృష్టి కేంద్రీకరించింది. దీంతో విలువ ఆధారిత పన్ను (వ్యాట్) విషయమై రెండు రాష్ట్ర ప్రభుత్వ శాఖల మధ్య వివాదం హైలెవిల్‌కు చేరింది. మద్యం అమ్మకాలకు సంబంధించి వాణిజ్య పన్నుల శాఖ, ఎక్సైజ్ శాఖకు మధ్య ప్రచ్ఛన్న యుద్ధం జరుగుతోంది. ఇది కాస్తా చిలికి చిలికి గాలివానగా మారి చివరకు పంచాయితీ కాస్తా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వద్దకు చేరినట్లు తెలిసింది. రాష్ట్రంలోని డిస్టిలరీలు, బేవరేజ్‌ల్లో తయారయ్యే లిక్కర్, బీరులతో పాటు, ఇతర దేశాలు, రాష్ట్రాల నుండి దిగుమతయ్యే మద్యంపై 70 శాతం వ్యాట్ వాణిజ్య పన్నుల శాఖకు చెల్లించాల్సి ఉంటుంది. ఈ వ్యాట్ కారణంగా ప్రతీ నెలా దాదాపు 1,200 కోట్ల రూపాయల మేర రాష్ట్ర ఖజానాకు ఆదాయం సమకూరుతుంది. అయితే వాణిజ్య పన్నుల రాబడులు పెంచే లక్ష్యంతో మద్యం అమ్మకాల పన్నుల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించారు. రాష్ట్రంలో తయారవుతున్న మద్యం, బయట నుండి దిగుమతి అవుతున్న మద్యం నిమిత్తం వ్యాట్ చెల్లింపుల్లో తేడా ఉన్నట్లు గుర్తించారు. మద్యం ఉత్పత్తుల విషయమై ఇటీవల రెండు బేవరేజ్‌లోనతనిఖీ చేయగా ఒక్కదానిలోనే 90 కోట్ల రూపాయల మేర పన్నుల ఎగవేతకు గురైనట్లు నిర్ధారణ చేసింది. దీంతో ఎక్సైజ్ అకాడమీలో హోలోగ్రామ్‌ల ప్రింటింగ్, ఇతర చోట్ల ఉన్న ట్రాకింగ్ సిస్టమ్ సంస్థలతో పాటు, డిపోల నుండి దుకాణాలు, బార్లు, పబ్‌లు, క్లబ్‌లకు మద్యం సరఫరా చేస్తున్న వాహనాలపై దాడులు చేశారు. వాహనాల వద్ద ఎలాంటి పత్రాలు లేకపోవడంతో వ్యాట్, పెనాల్టీలు విధించారు. ఫలితంగా వాటి యజమానులు డిపోల నుండి మద్యం లోడులను తీసుకోవడాన్ని రెండు రోజుల నుండి నిలుపుదల చేశారు. అయితే 70 శాతం వ్యాట్ విధించి లేబులింగ్ అయిన తదుపరే మద్యం బాటిల్ బయటకు వస్తుందని ఎక్సైజ్ శాఖ అధికారులు వాదిస్తున్నారు. ఇందువల్ల వ్యాట్ ఎగవేతకు ఏ మాత్రం అవకాశం లేదని స్పష్టం చేస్తున్నారు. చివరకు ఈ వివాదం కాస్త సిఎస్ వద్దకు చేరినట్లు తెలిసింది. రెండు శాఖల నుండి పెద్ద మొత్తంలో రాష్ట్ర ఖజానాకు ఆదాయం సమకూర్చేవి కావడంతో ఈ వివాదానికి తెరదించి, సామరస్యంగా ముందుకు వెళ్లాలని సూచించినట్లు సమాచారం.

## తమిళనాడుకు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

### ఇతర పార్టీలతో పొత్తులపై చర్చలు

**హైదరాబాద్, మార్చి 13 ప్రభాతవార్త** కేంద్ర మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి తమిళనాడుకు వెళ్లారు. బిజెపితో ఇతర పార్టీలతో పొత్తుల విషయంపై అక్కడి నేతలతో చర్చలు జరుపనున్నారు. బిజెపి అధిష్టానం కిషన్‌రెడ్డిని తమిళనాడు లోకసభ ఎన్నికల ఇంచార్జ్‌గా నియమించిన సంగతి తెలి సిందే. ఈమేరకు ఆయన తమిళనాడుకు వెళ్లారు.

# ఆర్జితసేవా టిక్కెట్లకు వేళాయె!

### 18న జూన్‌నెల కోటా టిక్కెట్లు విడుదల

**తిరుమల,మార్చి 13ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామికి రోజువారీగా, వారాంతపుసేవలుగా నిర్వహించే సేవాటిక్కెట్లు ఆన్‌లైన్‌లో తిరుమల తిరుపతి దేవస్థానం విడుదల చేస్తోంది. రానున్న జూన్‌నెలకు సంబంధించి ఈ సేవా టిక్కెట్లు ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ డిప్ విధానంలో,కొన్నిసేవలు ముందువచ్చిన భక్తులకు ముందు అనే ప్రాతిపదికన భక్తులు నేరుగా బుక్‌చేసుకునే సదుపాయం కల్పించారు.

తెలంగాణ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
సర్కిల్ సంగారెడ్డి

ఇ-నిట్ నెం.8/SE(R&B)SRD/TS/2023-24 తేది: 07.03.2024

క్ర.నం.1 పనిపేరు: " యాదాద్రి భువనగిరి జిల్లా, యాదగిరిగుట్టలో SLNSD వద్ద బ్రహ్మోత్సవం ప్రాంతంలో నిర్దేశిత సివిల్ పనులు మరియు ముఖమండపం లోపల శిల్ప సంబంధిత పనులకు నునుపైన ఉపరితల నిర్మాణానికి గ్రౌటింగ్ మరియు కోవింగ్ ఏర్పాటు పని" అంచనా కాంట్రాక్ట్ విలువ: రూ 76 లక్షలు. 1) బిడ్ దాఖలు ముగింపు తేది: 19.03.2024 మ॥ 3.30గం॥. 2) సంబంధిత SE పేరు, చిరునామా: ది సూపరింటెండింగ్ ఇంజనీర్ (R&B) సర్కిల్, సంగారెడ్డి, ఫోన్: 08455-278677. 3) తదుపరి వివరాలు ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ www.tender.telangana.gov.in వద్ద చూడవచ్చును.

DIPR.No.2994-DP/CL/Advt/1/2023-24 తేదీ:13.03.2024 సం/-.సూపరింటెండింగ్ ఇంజనీర్ (R&B), సర్కిల్ సంగారెడ్డి.

తెలంగాణ ప్రభుత్వం
షాద్‌నగర్ పురపాలక సంఘ కార్యాలయం-రంగారెడ్డి జిల్లా

బహిరంగ వేలం ప్రకటన

నం.ఎ1/385/2024 తేది:13.03.2024

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా షాద్‌నగర్ పురపాలక సంఘ పరిధిలో 2024-25 సంవత్సరమునకు తేది: 01.04.2024 నుండి తేది: 31.03.2025 వరకు మార్కెట్ ఫీజు (తైబజార్), జంతు వధశాల మరియు రహదారి ఫీజు వసూలు చేసుకొను హక్కునకై తేది: 22.03.2024 శుక్రవారం ఉదయం 11.30 నిమిషములకు బహిరంగ వేలము షాద్‌నగర్ పురపాలక సంఘము కార్యాలయ సమావేశ మందిరమునందు నిర్వహించబడును. ఆసక్తి గలవారు ఈ క్రింద తెలిపిన షరతుల ప్రకారము ధరావత్తు ఎలాంటి బకాయి లేనట్లుగా సర్టిఫికేట్ మరియు సాల్వెన్సీ సర్టిఫికేట్/బ్యాంక్ గ్యారంటీ సమర్పించి వేలములో పాల్గొనుటకు కోరనైనది.

1. మార్కెట్ ఫీజు (తైబజార్) : ధరావత్తు రూ. 1,00,000/- మరియు రూ. 2,00,000/- సాల్వెన్సీ సర్టిఫికేట్ లేదా బ్యాంక్ గ్యారంటీ, 2. జంతు వధశాల : ధరావత్తు రూ. 10000/- మరియు రూ.50000/- సాల్వెన్సీ సర్టిఫికేట్ లేదా బ్యాంక్ గ్యారంటీ, 3. రహదారి ఫీజు: ధరావత్తు రూ. 10000/- మరియు రూ.50000/- సాల్వెన్సీ సర్టిఫికేట్ లేదా బ్యాంక్ గ్యారంటీ. పై చూపబడిన ప్రకారము ఎలాంటి బకాయి లేనట్లుగా సర్టిఫికేట్ మరియు సాల్వెన్సీ సర్టిఫికేట్ లేదా బ్యాంక్ గ్యారంటీ మరియు ధరావత్తు బ్యాంక్ డ్రాఫ్ట్ రూపేణ మునిసిపల్ కమిషనర్ షాద్ నగర్ పురపాలక సంఘం గారి పేరిట పొంది వేలము సమయమునకు ముందే సమర్పించి వేలములో పాల్గొనగలరు. పై ధరావత్తు బ్యాంక్ డ్రాఫ్ట్, బకాయి లేనట్లుగా సర్టిఫికేట్ మరియు సాల్వెన్సీ సర్టిఫికేట్ లేదా బ్యాంక్ గ్యారంటీ సమర్పించిన వారు మాత్రమే ఈ వేలములో పాల్గొనుటకు అర్హులు.

ఈ వేలమునకు సంబంధించిన షరతులు మరియు రేట్లు షెడ్యూల్లు మొదలగు వివరములు పురపాలక సంఘం కార్యాలయము నందు ఆఫీసు పని వేళలలో సంబంధించిన అధికారుల నుండి పొందగలరు. మరియు లీజు పొందిన హెచ్చు పాటదారు లీజు అగ్రిమెంట్‌ను ప్రభుత్వ ఆదేశముల (లీజు డీడ్ అగ్రిమెంట్ సర్క్యులర్ నం.9446/2007/యస్1, తేది: 14.08.2007) ప్రకారము రిజిష్టర్ డీడ్ చేసి ఈ కార్యాలయము నందు సమర్పించిన తర్వాత ఉత్తర్వులు జారీ చేయబడును. సదరు లీజును అంగీకరించు లేదా తిరస్కరించు అధికారము మున్సిపల్ కౌన్సిల్‌నకు కలదు.

సం/-. మున్సిపల్ కమిషనర్, షాద్‌నగర్ పురపాలక సంఘం.

DIPR.No.11684-PP/CL/Advt/1/2023-24 తేదీ:13.03.2024

భారత ప్రభుత్వం
విద్యా మంత్రిత్వ శాఖ
ఉన్నత విద్యా విభాగం

సమ్మక్క సారక్క కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయానికి (SSCTU) వైస్-ఛాన్సలర్ యొక్క నియామకం

తెలంగాణ రాష్ట్రంలో సమ్మక్క సారక్క కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం (SSCTU) స్థాపన కొరకు సెంట్రల్ యూనివర్సిటీలు (సవరణ) చట్టం, 2023 పార్లమెంట్ పాస్ చేసింది మరియు గౌరవనీయ భారత రాష్ట్రపతిచే డిసెంబర్ 2023లో సమ్మతి పొందింది.

వైస్ ఛాన్సలర్, విద్యా సంబంధితంతో పాటు పాలనా నిర్వహణ అధిపతి కూడా కావడంతో ఈ విధంగా వుండవలెను.

- అత్యంత ఉన్నతస్థాయి సామర్థ్యం, నీతి నిజాయితీ, నైతికతలు మరియు సంస్థాగతమైన అంకితభావం కలిగిన వ్యక్తి.
- యూనివర్సిటీలో ప్రొఫెసర్‌గా కనీసం 10 సంవత్సరాల అనుభవంతో లేదా పేరొందిన పరిశోధనలో 10 సంవత్సరాల అనుభవం మరియు / లేదా విద్యాసంబంధిత పాలనా సంస్థ విద్యాసంస్థ నాయకునిగా నిర్వహణా రుజువులు కలిగి వున్న ప్రఖ్యాతి పొందిన విద్యా ప్రముఖుడు.
- ఈ ప్రకటనకు దరఖాస్తులు స్వీకరించే ముగింపు తేది నాటికి వయస్సు 65 సంవత్సరాలు కంటే ఎక్కువ వుండక పోవడానికి ప్రాధాన్యత.

**జీతం మరియు సర్వీస్ షరతులు**

- ఈ ఉద్యోగం నెలకు రూ. 2,10,000/- (స్థిరంగా) జీతం కలిగి ప్రత్యేక అలవెన్స్ రూ. 11,250/- తో మరియు యితర మాములు అలవెన్స్‌లు కలిగి వుంటుంది.
- సర్వీసెస్ యొక్క నియమాలు మరియు నిబంధనలు సెంట్రల్ యూనివర్సిటీల చట్టం, 2009లో నిర్దేశించబడిన విధంగా ఉంటాయి.

**నియామక విధానం**

- మొట్టమొదటి వైస్ ఛాన్సలర్‌ను యూనివర్సిటీ యొక్క విజిటర్ (గౌరవనీయ భారత రాష్ట్రపతి) విజిటర్‌గా నిర్దేశించిన విధంగా, అయిదు సంవత్సరాలు మించని విధంగా అటువంటి నిర్దిష్ట గడువుకు అటువంటి పద్ధతిగా నియమిస్తారు.
- http://www.education.gov.in మరియు http://www.wohyd.ac.in వెబ్‌సైట్స్‌పై ప్రకటన అందుబాటులో ఉంది.
- అభ్యర్థులు విద్యా మంత్రిత్వ శాఖ SAMARTH పోర్టల్‌పై క్రింద యివ్వబడిన లింక్ ప్రకారం " ఆన్‌లైన్ మాత్రమే అప్లై" చేయవలసి వుంది.

http://vcrec.samarth.ac.in/index.php/

- పైన పేర్కొనబడిన లింక్ 14.03.2024 ఉ॥ 10.00గం॥ నుండి 13.04.2024 సా॥ 17.00గం॥కు యాక్టివ్‌గా ఉంటుంది.

CBC 21201/11/0013/2324

CSB Bank
Trusted Heritage Smart Future

PUBLIC NOTICE ON AUCTION OF PLEDGED GOLD ORNAMENTS

The borrower/s in specific and interested bidders, in general, are hereby informed that on account of non-repayment of the Bank's dues by the borrowers as under despite the payment notice issued by the Bank, the gold ornaments pledged with the bank as security by the respective borrowers for the loans availed by them will be sold in public auction on "as is where is" and "non-recourse" basis through e-auction portal https://gold.samil.in on 19th March 2024 at 10.30 AM The auction may be adjourned to any other later date at the discretion of the bank upon publication of the same in the Bank's notice board. The borrowers are hereby further informed that the gold ornaments will be disposed of by private sale if the public auction is not successful and if there is a further balance to be recovered thereafter, legal action will be initiated against the borrower/s for recovery of the balance amounts due to the bank.

| S.No. | Branch Name | Account Name | Client ID | No. of Acc. | Bal. Outstanding as on 11-03-2024 | Weight (grams) |
|---|---|---|---|---|---|---|
| 1 | UPPAL | PASUPULETI HIMA TEJA | 7355749 | 3 | 370729.4 | 77.5 |
| 2 | SR NAGAR | LAKSHMI PRANTHI BHARADWAJA PEETLA | 7732159 | 1 | 433551.5 | 90.83 |

For more details/account wise information borrowers/interested bidders may contact respective branches and for participating in the auction, please visit/login to the e-auction portal https://gold.samil.in

Authorised Officer
CSB Bank

HYDERABAD | 14 MARCH 2024

JM FINANCIAL
HOME LOANS

JM ఫైనాన్షియల్ హోమ్ లోన్స్ లిమిటెడ్
కార్పొరేట్ ఐడెంటిటీ నంబర్ : U65999MH2016PLC288534
కార్పొరేట్ కార్యాలయం : 3వ అంతస్తు, స్యుషిష్ IT పార్క్, ప్లాట్ నం. 68-E OFF దత్తాపాద రోడ్, టాటా స్టీల్ ఎదురుగా, బోరివల్లి (E), ముంబై-400 066

స్వాధీనతా ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 (అనుబంధం IV) యొక్క రూల్ 8(1) మరియు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 యొక్క విభాగం 13 (4) క్రింద.(అనుబంధం iv)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క రూల్ 3తో చదువబడే విభాగం 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ మరియు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద JM ఫైనాన్షియల్ హోమ్ లోన్స్ లిమిటెడ్ (ఇటు పై JMFHLL గా రిఫరు చేయబడును) యొక్క అధీకృత అధికారి దిగువ సంతకందారు అయినందున సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించుటకు ఇటుపై దిగువ పేర్కొన్న రుణగ్రహీత/సహరుణగ్రహీత/హామీదారులకు డిమాండు నోటీసు జారీచేసినారు. డిమాండు చేసిన మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/హామీదారులు విఫలమైనందున సాధారణ ప్రజానీకం మరియు రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/ హామీదారులకు ఇందుమూలంగా సూచించునది ఏమనగా సదరు నిబంధనల యొక్క నిబంధన 8(1)తో చదువబడే సదరు చట్టం యొక్క విభాగం 13(4) క్రింద అతనిపై సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ ఇటుపై దిగువ పేర్కొన్న ఆస్తులను JMFHLL తరఫున దిగువ సంతకందారు స్వాధీనం చేసుకున్నారు. సాధారణ ప్రజానీకం మరియు ముఖ్యంగా రుణగ్రహీతలు/సహరుణగ్రహీతలు/హామీదారులను ఇందుమూలంగా హెచ్చరించునది ఏమనగా దిగువ పేర్కొన్న ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదు మరియు సదరు ఆస్తితో ఎలాంటి లావాదేవీలైనా అటుపై తదుపరి వడ్డీతో దిగువ పేర్కొన్న విధంగా మొత్తం కొరకు JMFHLL యొక్క ఫస్ట్ ఛార్జికిలోబడి ఉండును.

| క్ర సం. | రుణగ్రహీత / సహరుణగ్రహీతల చిరునామా మరియు రుణం నం. | సెక్యూర్డ్ ఆస్తి వివరాలు (స్థిరాస్తి) | 1. స్వాధీనతా తేదీ 2. డిమాండు నోటీసు తేదీ 3. రావలసిన బకాయి మొత్తం రూ.లలో |
|---|---|---|---|
| 1. | టి. ఈశ్వరయ్య భాగ్య ఎస్ నివాసిత గృహం నం. 13-5-177/2 & ఇ.నం. 13-5-177/3, రామారావునగర్ వద్దనున్న బబ్బుగూడ గ్రామం, GHMC క్రింద, కూకట్‌పల్లి సర్కిల్, బాలానగర్ మం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, తెలంగాణ, హైదరాబాద్,తెలంగాణ పిన్ కోడ్:-500018 HHYD 21000014866 | తెలంగాణ 500018, హైదరాబాద్, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, GHMC క్రింద కూకట్‌పల్లి సర్కిల్, బాలానగర్ మండలం, బబ్బుగూడ గ్రామం, రామారావు నగర్ వద్ద వున్న 120 చ.గజాలు లేదా 100.32 చ.మీటర్లు విస్తీర్ణ భూమి (గ్రౌండ్ + 3 అప్పర్ అంతస్తులు) 3813 చ.అడుగుల యొక్క నిర్మిత ప్రాంతంలో (PTIN నం॥ 1141303130 మరియు 1141303131 ప్రకారం) ఇ.నం. 13-5-177/2 మరియు 13-5-177/3 మొత్తం ఆదంతా. సరిహద్దులు: తూర్పు: ఇ.నం. 13-5-177/4 మరియు 13-5-177/5, పడమర: సందు మరియు ఇ.నం. 13-5-173/9 మరియు 13-5-177/7, ఉత్తరం:- 10-0" వెడల్పు రోడ్, దక్షిణం: శ్రీనివాస్ యొక్క ఇ.నం. 13-5-167 | 1.12-మార్చి-2024 2. 3-జనవరి-2024 3. రూ.77,55.034/- (రూపాయలు డెబ్బై ఏడు లక్షల యాభై ఐదు వేల ముప్పై నాలుగు మాత్రమే) |

ప్రదేశం : మల్కాజ్‌గిరి, తెలంగాణ
తేదీ : 14.03.2024

సం/- అధీకృత అధికారి
JM ఫైనాన్షియల్ హోమ్ లోన్స్ లిమిటెడ్ తరఫున

వార్త

కోపం తెలివి తక్కువ తనంతో ప్రారంభమై, పశ్చాత్తాపంతో అంతం అవుతుంది.

-పైథాగరస్

# మిస్టరీగానే మిస్సింగ్ కేసులు

దేశంలో రోజురోజుకుపెరిగిపోతున్న మిస్సింగ్ కేసుల సంఖ్యపట్ల ఆందోళన వ్యక్తమవుతున్నది. ఈ కేసుల దర్యాప్తుల్లో సంబంధిత అధికారులు అంతగా శ్రద్ధచూపడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వీటిపై పటిష్టమైన చట్టం లేకపోవడం కూడా మరో కారణంగా చెబుతున్నారు. భారత్‌లో అదృశ్యమవుతున్న వారిలో అధికసంఖ్యలో పిల్లలు, మహిళలు ఉండడం ఆందోళన కలిగించే అంశం. మహిళలను పూజ్యభావంతో చూసి, గౌరవించే భారతావనిలో గత మూడేళ్లలో పదిలక్షల అరవైవేల మంది మహిళలు, పిల్లలు అదృశ్యమయ్యారని ఇటీవలరాజ్యసభలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి వివరించారు. ఒక గౌరవ సభ్యుడు అడిగిన ప్రశ్నకు సమాధానం ఇస్తూ విస్తుపోయే విషయా లు బయటపెట్టారు. జాతీయ నేర రికార్డుల బ్యూరో గణాంకాల ప్రకారం దేశవ్యాప్తంగా గత మూడేళ్లలో రెండు లక్షల ఇరవైఒక్కవేల మంది బాలికలు అదృశ్యమైనట్లు మంత్రి వెల్లడించారు. తెలంగాణలో 2019-2021 వరకు ముప్పైనాలుగు వేల నాలుగు వందల మహిళలు, ఎనిమిది వేల మంది బాలికలు అదృశ్యమయ్యారు. ఇక ఆంధ్రప్రదేశ్ లో ఇరవైరెండువేల రెండువందల డెబ్బైఎనిమిది మంది మహిళలు, ఏడువేల తొమ్మిది వందల మంది బాలికలు అదృశ్యమయ్యారు. అదేకాదు అంతకుముందు పరిశీలించినా యేడాది యేడాదికి ఈ అదృశ్యాలు పెరిగిపోతున్నాయి. 2015-16 మధ్యకాలంలో బాలలు అదృశ్యమైన సంఘటనలు పదహారు శాతం పెరిగినట్లు రికార్డులు స్పష్టం చేస్తున్నాయి. అయితే కేంద్ర మంత్రి రాజ్యసభలో వివరించిన వివరాలు విబేధిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీసు డైరెక్టర్ జనరల్ కొంతమేరకు వివరణ ఇచ్చారు. అదృశ్యమైన వారిలో అధిక శాతం తిరిగి వస్తున్నారని, వారు అలా తిరిగి వచ్చిన విషయాన్ని బాధిత కుటుంబాలు పోలీసులకు తెలియచేయకపోవడం వల్ల రికార్డుల్లో అదృశ్యాల సంఖ్య అంతగా పెరిగిపోతున్నదని వివరించారు. అంకెలు అంత వాస్తవం కాకపోయినా మిస్సింగ్ కేసులు పెరిగిపోతున్న మాట మాత్రం వాస్తవం. అందుకు రకరకాల కారణాలున్నాయి. కొన్ని సందర్భాల్లో బాధితులు న్యాయస్థానాలను ఆశ్రయిస్తున్నారు. పరిస్థితులను అర్థం చేసుకున్న దేశంలోని అనేక హైకోర్టులు సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చిన సందర్భాలు కూడా ఉన్నా యి. అదృశ్యమైన వారికోసం ఆ కుటుంబ సభ్యులు ఏళ్లతరబడి కళ్లల్లో ఒత్తులు పెట్టుకొని ఎదురు చూస్తున్నారు. అనారోగ్యంతోనో, ప్రమాదాల్లోనూ ఇతర కారణాలతో మరణిస్తే బాధ ఉంటుంది. కానీ కాలం గడిచే కొద్దీ రోజువారీ కార్యక్రమాల్లో నిమగ్నం కావడం, ఇతర ఒత్తిడులతో క్రమేపీ ఆ బాధ మరిచిపోతారు. ఆ వ్యక్తి లేని లోటును పూర్తిగా మరిచిపోతారని చెప్పలేం కానీ ఆ వ్యక్తులకు సంబంధించిన జ్ఞాపకాలను అప్పుడప్పుడు నెమరవేసుకుంటూనే ఉంటారు. కొన్ని వర్గాల్లో అయితే చనిపోయిన రోజును గుర్తుంచుకొని కార్యక్రమాలు చేసుకుంటుంటారు. కానీ ఆకస్మికంగా ఎవరైనా అదృశ్యమైపోతే నెలల తరబడి, ఏళ్ల తరబడి ఆచూకీ తెలియకపోతే ఆ కుటుంబం అనుభవిస్తున్న నరకయాతన మాటల్లో వర్ణించలేం. చనిపోయారో, బతికి ఉన్నారో తెలియదు. ఎలాంటి కష్టాల్లో ఉన్నారో, తిరిగి వస్తారో, రారో తదితర ఆలోచనలతో ఆ కుటుంబం అనుభవించే మానసిక క్షోభ వర్ణనాతీతం. తెలుగు రాష్ట్రాల్లో కూడా ఎందరో అదృశ్యమైపోతున్నారు. దశాబ్దాలు దాటిపోతున్నా ఆచూకీ దొరకకుండా పోతున్నది. గుడులు, గోపురాల చుట్టూ తిరుగుతున్నారు. కన్పించిన ప్రతి స్వామికి, బాబాకు మొక్కుతున్నారు. ఆ బాబాలు చెప్పేదంతా అమలు చేస్తున్నారు. ఇందుకు ఎంత డబ్బు వెచ్చిస్తున్నారో చెప్పలేం. ఎన్నో కేసులు పోలీసుల దృష్టికి రాకుండాపోతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో యువతులు అదృశ్యమైనప్పుడు తమ కుటుంబ ప్రతిష్టకు ఎక్కడ భంగం కలుగుతుందోననే భయంతో పక్కవారికి కూడా తెలియకుండా జాగ్రత్తలు పడుతున్న సంఘటనలు కోకొల్లలు. యువతి అదృశ్యమై తిరిగి వచ్చినా వివాహ తదితర విషయాల్లో సమస్యలు వస్తాయని నోరు విప్పలేకపోతున్నారు. అయితే నమోదు అయిన కేసుల్లో కూడా పోలీసులు అంతగా పట్టించుకోవడం లేదు. వారికి ఉన్న పనులు, ఒత్తిడి, ప్రాధాన్యత దృష్ట్యా వీటిపై దృష్టి సారించలేకపోతున్నారు. అసలే సిబ్బంది కొరతతో ఉన్న పోలీసు విభాగానికి ముఖ్యంగా నేరాలతోపాటు విఐపి భద్రత లాంటి కార్యక్రమాలు పెరగడంతో వీటిపై శ్రద్ధచూపలేకపోతున్నారు. విఐపి కుటుంబ సభ్యులు ఎవరైనా మిస్స్ అయినప్పుడు పట్టించుకొని దర్యాప్తు చేస్తున్నా ఫలితం రావడం లేదు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వెంకట స్వామి మనువడు అదృశ్యమైన కేసులో రాష్ట్ర పోలీసు కానీ, సిబిఐ అధికారులు కూడా ప్రతిష్టాకరంగా తీసుకొని దర్యాప్తు చేసినా ఇప్పటికీ చిన్న క్లూ కూడా కనుగొనలేకపోయారు. ట్రాన్స్‌పోర్టు విభాగంలో పదవీ విరమణ చేసిన అడిషనల్ కమిషనర్ సైదులు అదృశ్యమైపోయారు. ఇప్పటికీ ఆచూకీ లేదు. అంతకు ముందు కరీంనగర్ జిల్లాలో ఒక పోలీసు ఇన్‌స్పెక్టర్ కుమారుడితోసహా అదృశ్యమైపోయారు. ఇలా ఎందరో అదృశ్యమైపోతున్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవసరం అనుకుంటే చట్టంలో మార్పులు చేయాలి. పోలీసు శాఖలో దీనికో ప్రత్యేక విభాగం ఏర్పాటు చేయాలి. ఇందులో ఎలాంటి నిర్లక్ష్యం జరిగినా వ్యవస్థపైనే విశ్వాసం సన్నగిల్లే ప్రమాదం ఉంది.

వాస్తవికత లేని కల మూర్ఖుల స్వర్గం లాంటిది. నిద్రపోతూ ఉన్నంతవరకూ అక్కడ ఏదైనా సాధ్యమే.



లోవెల్

చదువుకు క్రమశిక్షణ కూడా తోడైతే బంగారానికి తావి అబ్బినట్లుగా ఉంటుంది.



సర్వేపల్లి రాధాకృష్ణన్

## ప్రజావాక్కు



### అరుణాచల్‌పై చైనా పాత పాట

ఇదేదో పని గట్టుకొని ఆడేనాటకంలా ఉంది. ఒకపక్క పాక్ ఏమో కాశ్మీర్ మాదే అంటుంది. ఇంకో పక్క చైనా ఏమో అరుణాచల్‌ప్రదేశ్ మాదేఅంటుంది. రెండు దేశాలు భారత్ ను టార్గెట్ చేశాయా అనిపిస్తోంది. భారత్‌లోని ఇరవైతొమ్మిది రాష్ట్రాలు భారత్ భుభాగమే. ఈ విషయాన్ని రెండు దేశాలు గమనిస్తే చాలు. అసలు ఎందుకు వాటికి ఇటువంటి బుద్ధిపుడుతుందో చెప్పలేం. భారత్ స్థితిని చూసి ఓర్వలేక ఇటు ప్రచ్ఛన్న యుద్ధం చేస్తున్నాయా అనే విషయం తెలియ లేక ఉంది. కాశ్మీర్ కోసం పాక్, భారత్‌తో యుద్ధం చేసి తగిన మూల్యం చెల్లించుకుంది. ఇక చైనా తనపంచశీల ఒప్పందాన్నే నీరుగార్చింది. వాస్తవంగా ఈ రెండు దేశాలకు బుద్ధిలేదు. భారత్ అంటే గిట్టనట్లుగా కనిపిస్తున్నాయి. ఆసియా ఖండంలో ఉంటూనే సఖ్యత, సహకారం పెంపొందించుకోవాల్సిందిపోయి వివాదాలు సృష్టిస్తున్నాయి. పాక్‌కు గట్టిగా బుద్ధి చెప్పినా తన తీరు మార్చుకోకపోవడం శోచనీయం.

-కనుమ ఎల్లారెడ్డి, అమెరికా

### బొగ్గు కార్మికుల పెన్షన్ పెంచాలి

దేశవ్యాప్తంగా దాదాపు ఆరు లక్షలమంది బొగ్గు పెన్షన్ దారులకు కోల్‌మైన్స్ పెన్షన్ స్కీం-1998 ప్రకారం కనీస పెన్షన్‌రూ.350 నిర్ణయించబడింది. ఇరవైనాలుగు సంవత్సరాల నుంచి జాతీయ కార్మిక సంఘాలు, బొగ్గు విశ్రాంత ఉద్యోగులసంక్షేమ సంఘాల ఆందోళనలఫలితంగా కోల్‌మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ వారి ట్రస్ట్ బోర్డు ప్రతిపాదనమేరకు కనీసపెన్షన్ రూ.1,000లకు కేంద్ర ప్రభుత్వంఆమోదంతెలిపింది. నేటికాలంలో వెయ్యి రూపాయలతో పెన్షన్ దారుల కనీస అవసరాలు తీరేనా? ఇట్టి పెన్షన్ రాష్ట్ర ప్రభుత్వాలు చెల్లించే వృద్ధాప్య పెన్షన్ రెండువేల రూపాయల కన్నా తక్కువ ఉండటం విస్మయం కలిగిస్తుంది.

-ఆళవందార్ వేణుమాధవ్, హైదరాబాద్

### రైతు సమస్యలను పట్టించుకోండి

ప్రపంచవ్యాప్తంగా రైతులు ఎందుకు రోడ్డు ఎక్కుతున్నారు అని ఆలోచించుకోవాల్సిన సందర్భం ఇది. ఐరోపాలో ఒకప్పుడు కూరగాయల సంక్షోభంఒకవైపు, యుద్ధమేఘాలు మరోవైపు, భారతదేశవ్యాప్తంగా 30నెలలపాటు సాగిన మహారైతు ఆందోళన తెలియపరిచేది ఏమిటి? రైతుల డిమాండ్లను నెరవేర్చి వారి సమస్యలను వెంటనే తీర్చాలి.

-ఎన్.సూర్యప్రకాశ్, నల్గొండ జిల్లా

### ఒంటిపూట బడులు నిర్వహించాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఒంటిపూట బడులపై స్పష్టత ఇంకా రాలేదు. తెలంగాణరాష్ట్రంలో మార్చి15వ తేదీ నుంచి ఒంటిపూట బడులు ప్రారంభమవుతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో ఎప్పటి నుంచి అనే చర్చ మొదలైంది. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు ఒంటిపూట బడులపై అధికారికంగా ఎటువంటి ప్రకటన చేయలేదు. ఒంటిపూట బడుల గురించిపూర్తిస్థాయిలో స్పష్టత రావాల్సి ఉంది. రాష్ట్రంలో ప్రస్తుతం ఎండలు పెరుగుతుండడంతో విద్యార్థులు వడదెబ్బ బారిన పడే ప్రమాదం ఉంది. వెంటనే ఒంటిపూట బడులునిర్వహించాలని పలు ఉపాధ్యాయ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ మేరకు అధికారులకు వినతి పత్రం అందచేశారు. ప్రభుత్వం విద్యార్థుల క్షేమం గురించి ఆలోచించాలని, ఒంటిపూట బడులపై వెంటనే ప్రకటన చేయాలని ఉపాధ్యాయ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

-వాసిలి సురేష్, నెల్లూరుజిల్లా

### మంచినీళ్ల వ్యాపారం పేరిట అక్రమ దందా

రాష్ట్రంలో మినరల్ వాటర్ పేరిట కోట్ల రూపాయల అక్రమ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతుంది. పల్లెలు, పట్టణాలు, నగరాలలో గుర్తింపు లేని వాటర్ ప్లాంట్లు పుట్టగొడుగుల్లా పుట్టుకువచ్చి ప్రజలఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నాయి. అనుమతులు లేకుండా నీళ్లవ్యాపారం నడుస్తుంది. అధికారులు కూడా మామూళ్లకి ఆశపడి ఈ వాటర్ ప్లాంట్లవైపు చూడడంలేదు. ఒక్కో వాటర్ క్యాన్‌కి రూ.20 నుండి ర.30 వరకు వసూలు చేయడం జరుగుతుంది. మినరల్ నీళ్లు తాగడం వల్ల కీళ్ల నొప్పులు, అనారోగ్యం బారిన పడుతున్నారు. వాటర్ క్యాన్‌లను శుభ్రం చేయకపోవడం వల్ల అడుగుభాగంలో నాచు లాంటి పచ్చని పదార్థం పేరుకుపోయి ఈ నీళ్లు ప్రజలు తాగడానికి వాడడం వలన విరోచనాలు కావడం జరుగుతుంది.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### రోడ్ల దుస్థితి

రాష్ట్రంలో రోడ్లు ఎంతో అధ్వాన్నంగా, దారుణంగా ఉన్నాయి. ప్రమాణాలు పాటించని నాణ్యతలేని రోడ్ల నిర్మాణాలు కారణంగా రోడ్లన్నీ కంకర తేలిపోయి గుంతలతో నిండిపోయాయి. ద్విచక్ర వాహనచోదకులు, ఆటో ప్రయాణికులు నరకాన్ని చూస్తున్నారు. మంచి ప్రమాణాలతో ఆధునిక సాంకేతికతను జోడించి రోడ్ల నిర్మాణం, విస్తరణ జరిగినప్పుడే ప్రజలకు ఊరట.

-తూలుగు రమణారావు, అక్కరాపల్లి

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# తాయిలాలు కాదు గెలవడానికి నిజాయితీ ముఖ్యం

**కళ్లకు గంతలతోటే న్యాయదేవత పనిచేస్తున్నట్లు అనిపిస్తుంది కానీ, న్యాయం చేయడంలో లోపం ఎక్కడా చేయదు. ఓటర్ కూడా ఏమీ చూడనట్లే ఉంటాడు కానీ, ఓటు వేసేటప్పుడు నిస్సారిన కళ్లతో తాను కోరుకున్న పార్టీకో నాయకుడికో ఓటు వేసి నిజాయితీగా ఉండే రీతితో ఉండటం ఎన్నోసార్లు చూశాం. అందుకే గెలవబోతున్నట్లుగా ఉన్న వాతావరణాన్ని ఎన్‌డిఏ ఆర్భాటపు ప్రచారాలతో చెడగొట్టుకోకూడదు. అదేవిధంగా ఇండియా కూటమి వచ్చిన అవకాశాలను ప్రతిసారి జారవిడుచుకొని పరుగుపందెంలో వెనకబడకూడదు. గెలవటం ముఖ్యం కాదు. గౌరవ ప్రదంగా ప్రజల విశ్వాసాన్ని రెట్టించిన రీతిలో గెలిచినప్పుడే ఎవరు గెలిచినా, దేశం దేదీప్యమానంగా వెలిగిపోతూనే ఉంటుంది.**



రావులపాటి సీతారాంరావు

రాబోయే లోక్‌సభ ఎన్నికలు అనుకున్నట్లు సజావుగా ప్రధానిగా మోడీనే ఎన్నిక చేసేట్లు జరిగితే ఇండియా ప్రకాశవంతంగా వెలుగుతుంది అనుకోటానికి ఆస్కారం ఉంది. ఇప్పటి అంచనాలు సర్వేలూ అన్నీ మోడీకి, ఎన్.డి.యేకే అనుకూలంగా ఉన్నాయి. కనీసం 370 సీట్లయినా తప్పకుండా రావాలి అని ఎన్‌డియే ప్రభుత్వం పదేపదే చెప్పటంలోనే కొంచెం తేడా కొట్టున్నది. నిజానికి ఇండియా ప్రతిపక్ష కూటమి కకావికలంతో సతమతమవుతున్నది. ఆయారామ్, గయారామ్‌ల ప్రతినిధి బీహార్ నితీష్‌కుమార్ పోనూ పోయాడు, మళ్లీ ఎన్‌డియేలోకి రానూ వచ్చాడు. వెస్ట్‌బెంగాల్ మమతా బెనర్జీకి ప్రతిపక్షాలకు సపోర్టు అంటూనే తన పనేదో తను చేసుకొనిపోతూ సీట్ల విషయంలో అన్నీ నావే అంటున్నది. శివసేనకు ఒకప్పుడు కంచుకోట అయిన మహారాష్ట్ర బీటలు వారి నాయకులు తలా ఒకదారి పట్టారు. ఎవరు ఎక్కడ ఎప్పుడు జంప్ చేస్తారో ఊహించటం కష్టం. శరద్‌పవార్ గాలి మోడీ ఆధ్వర్యంలోని బిజెపి తీసేయటంతో విస్తుపో యిన అతను చిన్నాభిన్నమయిన పార్టీతో బిజెపి కూటమికి సవాలుగా మారే పరిస్థితి లేనేలేదు. ఢిల్లీలోని ఆప్ పార్టీ ఇ.డి, సిబిఐలను ఎదుర్కోలేక సతమతమవుతున్నది. బిజెపి ప్రతిపక్షంగా ఉన్న ఇలాంటి పార్టీల ప్రస్తుత పరిస్థితి ఎన్‌డియె కూటమికి అనుకూలంగానే ఉన్నట్లు కనపడుతున్నది. అయినా సరే ఆంధ్రప్రదేశ్‌లో బిజెపి, టిడిపి, జనసేనలతో కలిసి కూటమిగా ఏర్పడటం, ఒరిస్సాలో అదే రకమైన ఆలోచనలతో ఉండటం, తెలంగాణా కర్ణాటకలో అసెంబ్లీ ఎన్నికలలో మాదిరి ప్రతికూల గాలి వీస్తుందేమోనన్న శంకతో ఈ మధ్యకాలంలో మరింత తమకూటమిని బలోపేతం చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నట్లు కనిపిస్తున్నది. మా టార్గెట్ 400, ప్రస్తుతం 370 సీట్లు పక్కా అంటున్న ఎన్‌డిఏ విశ్వాసం దెబ్బతీసే సూచనలు పసిగట్టి ఆ విధంగా వారి నాయకులు అంటున్నారా అన్న అనుమానం నిత్య సందేహపరులకు కలుగుతున్నది. కొందరు విదేశీ జర్నలిస్టులు పనిగట్టుకొని మోడి విశ్వాసాన్ని దెబ్బతీసే ప్రయత్నంలో ఉన్నట్లు ఈ కింది రాతలు చూస్తే అర్థం అవుతుంది. డేనియల్ మార్కే ఫారిన్ ఎఫైర్స్ జర్నల్‌లో (2023 జులై, ఆగస్టు సంచికలో) రోల్ మోడల్‌గా లార్జెస్ట్ డెమా క్రసీ, థర్డ్ వరల్డ్ కంట్రీస్‌కు వున్న ఇండియా గత పది సంవత్సరాల నుంచి ఎలక్టోరల్ ఆటోక్రసీగా మారుతున్నది. మోడీ భారతీయ జనతాపార్టీ ఇండియాతో ముడిపడి ఉన్న 'లిబరిలజమ్' పోనుపోను సందేహాస్పదంగా (డూబియస్)గా




మారుస్తున్నది అని విశ్లేషించడం నిస్సందేహంగా మోడీ ఇమేజీని దెబ్బతీసే ప్రయత్నంలో ఒక భాగంగా చెప్పక తప్పదు. కావాలని పనిగట్టుకొని పార్లమెంటును రబ్బర్ స్టాంప్‌గా మార్చారని, బ్యూరోక్రాట్లను పొలిటిసైజ్ చేస్తున్నారని దుష్ప్రచారం కావిస్తుండటం గమనార్హం. అయోధ్యలో శ్రీరామ దేవాలయ నిర్మాణంతోపాటు పౌరసత్వ సవరణ చట్టం (సిఏఏ) అమలులోకి తేవటాన్ని కూడా ప్రభుత్వంలో ఉన్నపార్టీకి ఇబ్బంది కలిగించే రీతిలో ప్రచారం చేయబూనుకోవడం చూస్తుంటే ఫారిన్ జర్నలిస్టులకు ఊపందించే కార్యక్రమంలో మతపరమైన శక్తులు పార్టీలు ఉన్నాయా అన్న అనుమానం ఎవరికైనా కలుగక మానదు. బహుశా ఇలాంటి పరిణామాలను దృష్టిలో పెట్టుకొని మరింత బలపడే ప్రయత్నం చేయడం ఎన్.డి.ఎ చేస్తుండొచ్చు. ప్రతిపక్షాలు ఇలాంటి సందర్భాలలోనే ఎన్నికల పోరాటం వేరు కానీ జాతిగా మేమంతా ఒకటే అన్న ప్రగాఢమైన సంకేతాలు ఇచ్చినప్పుడే దేశభద్రతకు ముప్పు ఉండదు. ఎన్నికలు వస్తాయి, పోతాయి గెలుపు ఓటములు ప్రతీసారి ఒకే పక్షాన ఉండవు అన్న దూరదృష్టితో ఎన్నికలలో తమశక్తియుక్తులను అటు విపక్షాలూ, ఇటు ప్రభుత్వంలోని పక్షాలూ ప్రయోగించినప్పు డే జాతికి గౌరవం ఉంటుంది. భారతదేశం శక్తివంతంగా మారుతుంది. కొత్తగా గ్యారంటీల పథకాల ప్రకటనలతో ఏ పార్టీ ముందుకొచ్చినా ప్రజలు తెలిగ్గా నమ్మరు. ప్రభుత్వంలో ఉన్న పార్టీ ఏవిధంగా అంతకుమునుపు ఇచ్చిన హామీలు పూర్తి కావించింది అని ఇటు రాష్ట్రాలలోనైనా, అటు కేంద్రపరంగా అయినా నిశితంగా గమనించి, నిర్ధారించిన తర్వాతనే ఓటు హక్కును వినియోగించుకుంటారన్న సంగతి విస్మరించకూడదు. నమ్మబలకడం వేరు, నమ్మకంగా చేయడం వేరు. ఆ తేడాను గమనించకుండా పార్టీలు ప్రచారానికే ప్రాధాన్యత ఇస్తే ఇవ్వాలగాకపోయినా రేపైనా ప్రజలు ఉట్టుట్టి ప్రచారాలు డొల్లతనాన్ని సమయం, సందర్భం చూసి తిప్పి కొట్టారు. తాయిలాలు ఎన్నితీసుకున్నా సగటు ఓటర్ ఇంగి తజ్ఞానాన్ని ఓటు వేసేటప్పుడు కోల్పోడు. నిన్నగాక మొన్న జరిగిన కర్ణాటక, తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలను, 2004లో 'ఇండియా షైనింగ్' నినాదంతో ఎన్నికలలోకి వెళ్లినఎన్.డిఏ ఎదురుదెబ్బలు తినటం చూసాం. అదేవిధంగా 2014లో యు.పి.ఏ కూటమి లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలలో కోలుకో లేని దెబ్బతినడం కూడా చూశాం. కళ్లకు గంతలతోటే న్యాయదేవత పనిచేస్తున్నట్లు అనిపిస్తుంది కానీ, న్యాయం చేయడంలో లోపం ఎక్కడా చేయదు. ఓటర్ కూడా ఏమీ చూడనట్లే ఉంటాడు కానీ, ఓటు వేసేటప్పుడు నిస్సారిన కళ్లతో తాను కోరుకున్న పార్టీకో నాయకుడికో ఓటు వేసి నిజాయితీగా ఉండే రీతితో ఉండటం ఎన్నోసార్లు చూశాం. అందుకే గెలవబోతున్నట్లుగా ఉన్న వాతావరణాన్ని ఎన్‌డిఏఆర్భాటపు ప్రచారాలతో చెడగొట్టుకోకూడదు. అదేవిధంగా ఇండియా కూటమి వచ్చిన అవకాశాలను ప్రతిసారి జార విడుచుకొని పరుగుపందెంలో వెనకబడకూడదు. గెలవటం ముఖ్యం కాదు. గౌరవ ప్రదంగా ప్రజల విశ్వాసాన్ని రెట్టిం చిన రీతిలో గెలిచినప్పుడే ఎవరు గెలిచినా, దేశం దేదీప్యమానంగా వెలిగిపోతూనే ఉంటుంది. ●

# ఉపశమనం లేని ఉద్దానం కిడ్నీ విషాదాలు

బద్రి కూర్మారావు

గత 25 ఏళ్లుగా శ్రీకాకుళం జిల్లా ఉద్దానం ప్రాంత కిడ్నీ వ్యాధి మరణాలతో సతమతమౌతుంది. ఒకప్పుడు వామ పక్ష ఉద్యమాల త్యాగాలతో తడిచిన నేల, నిత్యం పేదరికంతో పొట్టకూటి కోసం దేశవిదేశాలకు వలసపోతున్న ఈ ప్రాంత వాసులు నేడు కిడ్నీ వ్యాధుల బారినపడి వేల సంఖ్యలో ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. ఇచ్చట నుండి అండమాన్ దీవులు, గుజరాత్, భిలాయిలకు వలసపోయిన వారిని కూడా ఈ వ్యాధి విడిచిపెట్టడం లేదు. ఇది ఉద్దానం అంతా నిశ్శబ్ద మరణ శాసనంగా మారింది. ఉద్దానంలో పిల్లలు, పిల్లను కోల్పోయిన తల్లి దండ్రులు ఇలా 7 సంవత్సరాల వయస్సు నుండి 60 సంవత్సరాల పైబడినవారు స్త్రీ, పురుష బేధం లేకుండా నిత్యం చావు డప్పు మోగుతూనే ఉంది. ఈ వ్యాధిని 'క్రోనిక్ కిడ్నీ డీసీజుగా'ను 'ఉద్దానం నెఫ్రోపతి'గాను పిలుస్తున్నారు. ప్రజాసంఘాలు, రచయితలు, స్వచ్ఛంధ సంస్థల అవగాహన సదస్సులు, పత్రికలు, మీడియా, ప్రజానాయకులు వంటివారి రాకతో ప్రభుత్వంలో కదలికవచ్చి జాతీయ, అంతర్జాతీయ వైద్యుల పరీక్షలు చేసిన కారణాలేమి ఇదమిద్ధంగా ఇప్పటికీ తెలియడం లేదు. త్రాగేనీరా? బి.పి., షుగర్ వ్యాధులా? పంటలకు కొట్టే పురుగుమందులా? ఆహారమా? ఏదీ నిజ నిర్ధారణ కాలేదు. అటు ఇచ్ఛాపురం నుండి ఇటు టెక్కలి మండలం వరకు గల ఉద్దానం గ్రామాలలో ఈ సమస్య తీవ్రతరంగా ఉంది. గత 25సంవత్సరాలుగా 35 వేల మరణాలు సంభవించాయని సర్వేలు చెబుతున్నాయి. సాక్షాత్తు టెక్కలి నియోజకవర్గ శాసనసభ్యులు రేవతీపతి, పాలానియోజకవర్గ యువ శాసనసభ్యులు జుత్తు జగన్నాయకులు మరికొంత మంది సర్పంచ్‌స్థాయి నుండి మిగతా స్థానిక ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు, కళాకారులు కూడా బాధితుల్లో ఉన్నారు. భర్త కోసం భార్యలు కిడ్నీదానం చేసినా దక్కని భర్తలు, కొడుకు కోసం కిడ్నీ దానం చేసినా ప్రాణాలు దక్కించుకోని తల్లిదండ్రులు ఉన్నారు. ఇటీవల ప్రభుత్వాలు స్పందించి ఉద్దానం సుజలధార (మంచినీటి పథకం)తో పాటు పలాసలో కిడ్నీ వ్యాధుల పరిశోధన కేంద్రం నెలకొల్పారు. కవిటి,




సోంపేట, హరిపురం, పలాస, టెక్కలి, పాలకొండ, పార్వతీపురంలో డయాలసిస్ కేంద్రాలు నెలకొల్పినా అచ్చట పూర్తిస్థాయి వైద్యులు లేరు. వ్యాధి ముదిరి మంచాన పడిన డయాలిసిస్ రోగులకు ఉచిత మందులు నెలకు రూ. 10,000/-లు ఇస్తున్నా ఇది వారి మరణాన్ని నివారించలేకపోతున్నది. ఇటీవల ఈ వ్యాధి రాష్ట్రంలో పార్వతీపురం, మన్యం జిల్లా (సీతానగరం, నిడగల్లు) అనకాపల్లి జిల్లా బుచ్చయ్యపేట మండలం కొండపాలెం, ఎన్.టి.ఆర్. జిల్లా ఎ. కొండూరు, తిరువూరు, గంపల గూడెం, మైలవరం వంటి ప్రాంతాలలోని దళిత వాడలు, గిరిజన తండాలలోను, ప్రకాశం జిల్లా కనిగిరి వంటి ప్రాంతాలలో వ్యాపించి నిత్యం మరణ మృదంగం మోగిస్తుంది. ఈ వ్యాధి బారిన పడి నిత్యం సగటున రోజుకొకరు, వారానికొకరు కొన్ని గ్రామాలలో నెలకు ఒకరు చొప్పున మరణిస్తూనే ఉన్నారు. కవిటి మండలం, సహలాలు పుట్టుగ, కపాసకుద్ది, బి.గొనగపుట్టుగ, డి. గొనగ పుట్టుగ, రాజపురం, మందసా మండలం లోహరి బంద, లింబిగాం. బహడపల్లి, నారాయణపురం, భేతాళ పురం, పలాసమండలం, గురుదాసుపురం, రంగోయి, బొద్దుపాడు, గొల్ల మాక్నపల్లి, వజ్రపు కొత్తూరు మండలం అక్కుపల్లి, గునుపల్లి, బైపల్లి, సైనూరు. మురహరిపురం గ్రామాలలో నిత్యం మరణాలతో మండుతున్న ఈ ప్రాంతంలో ప్రభుత్వంశాశ్వత చర్యలు ఇప్పటివరకు చేపట్టలేదు. రాబోయే తరాలను ఈ వ్యాధి నుండి కాపాడడానికి తీసుకొనే చర్యలేమిటో తెలియడం లేదు. ఎంతమంది ఈ వ్యాధితో బాధపడుతున్నారో సర్వేచేపట్టలేదు. కాబట్టి ప్రభుత్వం వెంటనే స్పందించి ఉద్దానం ప్రాంతంలో ప్రతి గ్రామంలో వ్యాధిగ్రస్తులను గుర్తించాలి. పరీక్షలు జరిపించి ముందుగానే ఈ వ్యాధిబారిన పడకుండా చర్యలు చేపట్టాలి. సీరమ్ క్రియాటిన్ రేటు తక్కువగాఉన్నవారికి కూడా ఉచితంగా పౌష్టికాహారం, మందులు ఇస్తే వారి ఆయుర్ధాయం పెరుగుతుంది. అలాగే మరణించిన వారి కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలి. పరిశోధనకేంద్రంలో వెంటనే పరిశోధనలు ప్రారంభించి వ్యాధికి కారణాలు తెలియజేయాలి. ఈ ప్రాంతంలో ఈ సమస్య పూర్తిగా తొలిగిపోయేంత వరకు ప్రజలలో నిత్యం అవగాహన సదస్సులు నిర్వహించి భావితరాలను కాపాడాలి. సమస్య వచ్చిన తరువాత ఇచ్చిన ఆర్థిక సహాయాలు కంటే సమస్య రాకుండా ముందుగానే మేల్కొవాలి. కాబట్టి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దీనిని తీవ్రమైన విషయంగా పరిగణించాలి. ఈ ప్రాంతం మరో శ్రీలంకలా కాకుండా చూడాలి. ●

# ఉద్యోగుల సమస్యలకు సరైన పరిష్కారమేది?

మేకిరి దామోదర్

ప్రభుత్వాల పాలనను ప్రజలచెంతకు చేర్చుకుంటూ అభివృద్ధి, సంక్షేమ పాలనా విధానాల అమలులో కీలక భూమిక పోషిస్తూ, పారదర్శక పనితీరుకు ఈ సమాజమనే శారీరక వ్యవస్థకు గుండెకాయ లాంటి వారుగా వ్యవహరిస్తారు ఉద్యోగులు. వారి సమస్యలను గత ప్రభుత్వం హామీ ఇచ్చికూడా, ఏ ఒక్కటి పరిష్కరించకుండా అణచివేత, ఒత్తిడి పెంచింది. అంతేకాదు ప్రజల్లో ఉద్యోగులకు ఎక్కువ జీతాలు ఇస్తున్నామని దుర్మార్గంగా దుష్ప్రచారానికి తెర లేపింది. ఆ వేళ ప్రతిపక్షంగా ఉన్న నేటిపాలకులు ఉద్యోగుల అన్ని సమస్యలు మేము అధికారం చేప్టిన వెంటనే పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. అధికారం చేపట్టగానే ప్రభుత్వ ఉద్యోగులందరికీ, పెన్షనర్లు అందరికీ నాలుగేళ్ల తర్వాత ఫిబ్రవరి నెల వేతనాలను ఒకటో తారీకు చెల్లించడం అభినందనీయం. అయినప్పటికీ ఇంకా ఉద్యోగుల చాలా సమస్యలు పరిష్కారం కాకపోవడంతో సతమతమవుతున్నారు. జనవరితో కలిపితే నాలుగు (4) కరవు భత్యం (డీఏ)లు పెండింగ్లో ఉన్నాయి. వాటికోసం ఏడాదికి పైగా ఎదురు చూస్తున్నారు. అదే విధంగా ట్రెజరిల్లో ఆమోదం పొంది రెండేళ్లుగా ప్రభుత్వం వద్ద పెండింగ్లో ఉన్న జిపిఎఫ్, టిఎస్‌జిఎల్ఐ, పిఆర్సీ బకాయిలు, మెడికల్ రీయింబర్స్మెంట్, పెన్షన్ తదితర బిల్లులన్నీ వెంటనే విడుదల చేయాల్సి ఉంది. పెండింగ్లో ఉన్న మూడు డీఏలతో పాటు ఇకపై డీఏ సకాలంలో ప్రకటించి నేరుగా చెల్లిస్తామని కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు మాట నిలుపుకోలేకపోతున్నారు. మరోవైపు ఉద్యోగుల సమస్యలు అసలు సమస్యలేకావన్నట్టుగా, ఇది ప్రభుత్వాలకు ప్రజలకు చెందిన సమస్య కాదన్నట్టు వ్యవహరిస్తున్నారు. ఉద్యోగుల సేవలను తక్కువ చేసి చూపించడం, సుదీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యల ఊసెత్తకుండా వాటి పరిష్కారం పట్ల నేటికీ ఉలుకు పలుకులేదు. నిత్యావసర ధరలు పెరిగిన దరిమిలా యధాలాపంగా రావలసిన డీఏలు నాలుగు ఇవ్వకుండా ప్రభుత్వం ఇంకా కాలాయాపనచేయడం సబబు కాదు. ప్రభుత్వానికి సంఘాలు విన్నవించినప్పుడు గత ప్రభుత్వం ఖజానా ఖాళీ చేసింది. మాకు కొంత సమయం ఇవ్వండి అంటూ సాగదీస్తుంది. ఎన్నికల హామీ ఇచ్చే ముందు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మేరకు హామీలు ఇవ్వాలి కదా! ఉద్యోగుల సమస్యల పరిష్కారమనగానే బడ్జెట్ లోటు గుర్తుకొస్తుంది. ఒక్కసారి విజ్ఞతతో ఆలోచించండి. వీరి సేవలే లేకపోతే దేశం, రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం స్థానం ఎక్కడ? పాలకుల ప్రతిష్ట ఏమౌతోంది. ఫ్రెండ్లీ గవర్నమెంట్ అనే కల్లబొల్లి మాటలు కాదు, సమాజంలో ఉద్యోగుల పనితీరు వల్లనే పాలకుల విలువ మెరుగుపడుతుంది. కానీ గత కొన్నాళ్ళుగా పాలకుల నిర్లక్ష్యంతో ఉద్యోగ, ఉపాధ్యాయులంటేనే! జీతాలు సకాలంలో రావని సమాజంలో చులకన భావం ఏర్పడి రుణాలు పొందలేని దీన పరిస్థితి, వారి పిల్లలకు సంబంధాలు కుదరడంలేదు. సొంతంగా ఒక ఇల్లు కట్టుకోలేకపోతున్నారు. పరపతి పోయి, పరువు పోయి ఇటు



కుటుంబంలో అటు సమాజంలో ఉద్యోగులను తక్కువ చేసి చూడటానికి ముమ్మాటికి ఈ ప్రభుత్వాల దుష్ప్రచార విధానాలే కారణం. నిష్టూరం అయినా యదార్థాన్ని పరిశీలించండి. సేవ చేస్తామనే పేరుతో వచ్చిన ప్రజాప్రతినిధులకు అయ్యే ఖర్చు ఎంతో? వాటి జీతభత్యాలు, అలవెన్స్‌లు, పెన్షన్లు ఇష్టానుసారంగా పెంచుకుంటున్నారు ప్రజా ప్రతినిధులు. ఇది నిజం కాదా! ఎవరిది సేవ, ఎవరిది త్యాగం, ధనం ఎవరికి పోతుంది. ప్రజల్లో బదనాం చేసేది ఎవరిని? ఉద్యోగులకు హక్కుగా రావలసిన జీతాలు, డిఏలు, పెండింగ్ బిల్లుల విషయానికి వచ్చేసరికి బడ్జెట్ లేదనడం ఎంత వరకు సమంజసం. ఇలా ప్రజలను తప్పుదోవ పట్టించడం మంచి పద్ధతి కాదు. వాస్తవాలు గుర్తించి ఉద్యోగుల న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలి. ఉద్యోగ సంఘాలు పాలకుల భజనలు చేస్తూ పదవి కోసమో, పైరవీ కోసమో బానిసలయ్యారు. ఎన్నో యేళ్లుగా పోరాడి సాధించుకున్న హక్కుల పాలకుల వద్ద తాకట్టు పెట్టిన (భజన సంఘాల) తీరుతో ఒక్కొక్కటిగా హక్కులను కోల్పోతున్నారు. చివరకు ఉద్యోగులు జీవిత కాలం పొదుపు చేసుకున్న డబ్బులు నిత్యవసరాలకో, కష్టకాలంలోనో, ఆడపిల్ల పెళ్లికో అక్కర కొస్తాయన్న ఆశతో పెట్టుకున్న బిల్లులు కూడా మంజూరు చేయకుండా పెండింగ్ పెట్టింది గత ప్రభుత్వం. నేడు కూడా విడుదల కావడం లేదు ఇలా చెప్పుకుంటూ పోతే ప్రభుత్వాలు ఉద్యోగుల సమస్యలను పరిష్కరించక పోవడంతో గుట్టలుగా పేరుకుపోతున్నాయి. అయినా ప్రభుత్వాలకు ఏం పరిష్కరించాలనే చిత్తశుద్ధి ఉంటేనే కదా? సమస్యలు తగ్గేది. మరోవైపు పార్లమెంటు ఎన్నికలు సమీపిస్తున్న వేళ నేడు ప్రభుత్వాలు తాత్సారం వీడి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి. ఈ సమస్యలు మళ్లీ అపరిష్కృతంగా మిగిలిపోతాయని ఆందోళన చెందుతున్నారు. ఈ లోపు రాష్ట్ర ప్రభుత్వం డిఏలు, పెండింగ్ బిల్లుల విడుదలపై నిర్ణయం తీసుకోవాలి? తీసుకోవాల్సిన అవసరం, బాధ్యత వారిపై ఉంది. ఎన్నికల కోడ్ వస్తే ఫలితాలు వచ్చే దాకా డీఏ, పెండింగ్ బిల్లుల కోసం ఎదురు చూడాల్సి ఉంటుంది. ఈ లోపు డీఏలు ప్రకటించాలి. ఉద్యోగ, ఉపాధ్యాయసంఘాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నప్పటికీ, ప్రభుత్వాలు కాల యాపన చేస్తున్నాయి. అంతేకాకుండా సిపిఎస్ విధానం ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నప్పటికీ, ప్రభుత్వాలు కాలయాపన చేస్తున్నారు. అంతేకాకుండా సిపిఎస్ విధానం ఉద్యోగ, ఉపాధ్యాయ వ్యవస్థకు గుదిబండగా మారిన నేపథ్యంలో ఈ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు దాన్ని కూడా పరిష్కరించాల్సి ఉంది. ఆరునెలల్లో పిఆర్సీ సిఫారసులు అమలు చేస్తామన్న హామీలు కూడా పరిగణలోకి తీసుకోవాల్సి ఉంది. ఇలా ఎన్నికల షెడ్యూలు ముంచుకొస్తున్న వేళ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం కోసం ఉద్యోగులు ఎదురుచూస్తున్నారు. కావున ప్రభుత్వం వెంటనే డిఏల విడుదల కోసం ప్రకటన జారీ చేయాలి. పెండింగ్ బిల్లుల విడుదల చేయాలి. సిపిఎస్ రద్దు చేస్తామన్న మాట నిలబెట్టుకోవాలి. ప్రభుత్వాల, ప్రజల సమస్యల పరిష్కారానికి గుండెకాయలాంటి ఉద్యోగుల పాలన వ్యవస్థకు సమస్యలు వస్తే ఆ సమాజం కూడా సమస్యల్లో ఉండిపోతుందనే సామాజిక స్పృహతో ప్రభుత్వ విధానాల అమలులో, పాలనలో వేగం, పారదర్శకత అందించి ప్రభుత్వాలకు పేరు ప్రతిష్టలు తెచ్చే ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ●

भारत सरकार



విశ్వకర్మ సోదరులు మరియు సోదరీమణుల
జీవన సౌభాగ్యం మరియు గుర్తింపు

# మోదీ ప్రభుత్వ గ్యారంటీ

వృ త్తి కార్మికుల మరియు హస్తకళా నిపుణుల కౌశలా న్ని దేశవ్యాప్తంగా పథకం పెంపొందించటమేకాకుండా వారు తయారుచేసిన ఉత్పత్తులకు ప్రపంచంలో కొత్త గుర్తింపు లభింప చేస్తుంది

- శ్రీ నరేంద్ర మోదీ, గౌ॥ భారత ప్రధాని

# పి.యం. విశ్వకర్మ

## పథకం యొక్క ప్రయోజనాలు

- పి.యం. విశ్వకర్మ సర్టిఫికేట్ మరియు ఐడి కార్డ్
- ప్రతీ రోజూ రూ.500 ఉపకార వేతనం మరియు నైపుణ్య పెంపుదల శిక్షణ
- రూ. 15 వేల వరకు టూల్‌కిట్
- విశ్వకర్మ సోదరులకు మరియు సోదరీమణులకు రూ.3 లక్షల వరకు హామీరహిత ఉచిత రుణం
- డిజిటల్ వ్యాపార వ్యవహారాలకు ప్రేరణ
- నాణ్యతా ధృవీకరణ, బ్రాండింగ్ మరియు తయారీలకు ప్రచార ప్రకటనలకు మార్కెటింగ్ సహాయం.

**హస్తకళా నిపుణులు మరియు వృత్తి కార్మికులు 18 సంప్రదాయ వ్యాపారాలలో నిమగ్నమై ఉన్నారు**



వండ్రంగి । పడవ తయారీదారులు । ఆయుధ తయారీదారులు । కమ్మరిలు । బుట్టలు చాపలు । చీపుళ్ల / తయారీవారు । పీచు అల్లిక పనివారు

బొమ్మలు, ఆట వస్తువుల తయారీదారులు(సంప్రదాయంగా) । కంసాలి । కుమ్మరులు । చెప్పులు కుట్టేవారు । బూట్లు పాదరక్షలు / కాలి చెప్పులు తయారీదారులు

సుత్తి మరియు టూల్‌కిట్ తయారీదారులు । శిల్ప కళాకారులు(రాతి చెక్కడాలు) । రాళ్ళు పగులకొట్టేవారు ।తాపీ మేస్త్రీలు । మంగలి పనివారు

పుష్పహారాలు చేసేవారు । రజకులు । కుట్టు మిషన్ దర్జీలు । చేపల వలల కార్మికులు

cbc 25101/13/0010/2324

**ఈ పథకంలో చేరడానికి విశ్వకర్మ సోదరులు మరియు సోదరీమణులు సమీపంలో ఉన్న కామన్ సర్వీస్ కేంద్రాన్ని దర్శించండి**




బుధవారం ఒయు పైలాన్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ సురభివాణీ దేవి, వైస్ చాన్సలర్ ప్రొ.రవీందర్ యాదవ్

## ఒయు వందేళ్ల పైలాన్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్సీ వాణీ దేవి

**హైదరాబాద్ (ఉస్మానియా), మార్చి 13 ప్రభాతవార్త :** ఓ.యూ 75ఏళ్ల పైలాన్‌ను తన తండ్రి పివి నరసింహారావు ఆవిష్కరించడం ఇపుడు నేను వందేళ్ల పైలాన్‌ను ఆవిష్కరించడం జీవితంలో మరిచిపోలేని సంఘటనలని ఎమ్మెల్సీ సురభి వాణి దేవి పేర్కొన్నారు. బుధవారం ఓ.యూ ఎమ్మెల్సీ సురభివాణి దేవి ఉపకుల పతి ఆచార్య దండెబోయిన రవీందర్ యాదవ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ ఓ.యూ కేవలం విద్యార్థులు, అధ్యాపకులకే కాకుండా ఎంతో మందికి ఉత్తేజాన్ని, ప్రేరణను ఇస్తుందన్నారు. పర్యాటకులకు సైతం ఓ.యూ ఔన్నత్యం తెలిపేలా పైలాన్, జాతీయ జెండాను ఏర్పాటు చేయడం సము చిత నిర్ణయం అని కొనియాడారు. ఓ.యూలో చిదివి భావి ప్రధానిగా పనిచేసిన పీవి నరసింహారావు జీవితం అందరికి స్ఫూర్తి నిస్తుందన్నారు. జెఎన్‌టీయూ ఫైన్ ఆర్ట్స్ కళాశాలకు చెందిన రాజేందర్ నాగుల ఆర్కిటెక్టగా కె.ఎస్.రఘు చక్రవర్తి శిల్పిగా పైలాన్‌ను రూపొందించారు. అంతకు ముందు స్వాగతోపన్యాసం చేసిన రిజిస్ట్రార్ ప్రొ.లక్ష్మీనారాయణ మాట్లాడుతూ వందేళ్ల ఔన్నత్యాన్ని కాపాడుతూ భవిష్యత్తు తరాలకు వారసత్వాన్ని అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆయా కళాశాలల ప్రిన్సిపల్స్, డీన్లు, డైరెక్టర్లు, అధ్యాపకులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, పరిధోధకులు విద్యార్థులు పాల్గొన్నారు. పైలాన్‌న్ ఏర్పాటు పనులను సకాలంలో పూర్తి చేయటానికి కృషి చేసిన ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ ఎండి.షఫిని విసి ఈ సందర్భంగా ఘనంగా సత్కరించి అభినందించారు.

## సిఏఏ వల్ల ముస్లింలకు ఎలాంటి నష్టం లేదు

### ప్రభుత్వ సలహాదారు మహ్మద్ షబ్బీర్ అలీ

**హైదరాబాద్, మార్చి 13,ప్రభాతవార్త:** సిటిజెన్ అమెండ్‌మెంట్ యాక్ట్ (సిఎఎ) వల్ల ముస్లింలకు ఎటువంటి నష్టంజరగబోదని భయపడాల్సిన అవసరంలేదని తెలంగాణ ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ ధీమా వ్యక్తంచేశారు. గాంధీభవన్‌లో ఆయన విలేఖరుల సమా వేశంలో మాట్లాడుతూ కెసిఆర్‌కు డబ్బులు మోసుకపోయే అలవాటు ఉంది అందుకే పదేపదే డబ్బు సంచుల గురించి మాట్లాడుతున్నారని ఆయన విమర్శించారు. కెసిఆర్ భాషవల్లే తెలంగాణలో బద్నాం అయిందు అని ఆయన అన్నారు. సాటి ప్రజా ప్రతినిధులను కెసిఆర్ అసభ్యంగా మాట్లాడనప్పుడు భాష మర్చిపోయారా అని షబ్బీర్ ప్రశ్నించారు. కెసిఆర్ అవినీతిపై ఆరోపణలు గుప్పించే మోడీ,అమిత్‌షాలు గత పదేళ్ళుగా ఎందుకు విచారణకు ఆదేశించలేదని నిలదీశారు. అమిత్‌షా చెప్పిందే చెప్పడం మినహా చేసింది ఏమీలేదని అన్నారను. తెలంగాణ ప్రభుత్వం వెనుకబడిన కులాల అభివృద్ధి కోసం కొత్త కార్పొరేషన్‌లను ఏర్పాటు చేసింది. అంతేకాదు వాటికి నిధులు కేటాయించి బలోపే తం చేస్తామన్నారు. పదేళ్ళుగా అనేక వెనుకబడిన కులాలు కార్పొరేషన్లు కావాలని అడిగినా ఏర్పాటు చేయలేదు అని ఆయన అన్నారు.

## మైనార్టీల్లో అనిశ్చితి సృష్టించడం సరికాదు

### మాజీ ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

**హైదరాబాద్, మార్చి 13 ప్రభాతవార్త:** మైనార్టీలలో అనిశ్చితి సృష్టించడం సరికాదని మాజీ ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. బంజారాహిల్స్ లోని తన నివాసంలో ఆయన మాట్లాడారు. సిఏఏపై మైనార్టీలను గంద రగోళానికి గురి చేసి తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేయడం మానుకోవాలన్నారు. సిఏఏ దేశానికి ఇరుగు, పొరుగు దేశాలలో హింసకు గురవుతున్న మైనార్టీలకు ఎంతో మేలు చేస్తుందన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడి, కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈ చట్టాన్ని తీసుకురావడం ద్వారా పొరుగున ఉన్న మైనార్టీలను భారతదేశానికి స్వాగతించడానికి, వారికి పౌరసత్వం ఇవ్వడానికి ద్వారాలు తెరిచారన్నారు. పొరుగు దేశాలలో అణచివేతకు గురవుతున్న మైనార్టీలు, పార్సీలు, జైలు, బౌద్దులు, క్రిస్టియన్లు,హిందువులు భారతదేశానికి రావచ్చునన్నారు.పాకిస్తాన్,బంగ్లాదేశ్ తమ దేశాల్లో సిఏఏ వంటిబిల్లునుతీసుకుని రావాలనిసవాల్ విసిరారు.

## రైతు కంట కన్నీరు పెట్టిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### నీళ్లు లేక ఎండిపోతున్న పంటలు: బిజెపి అధికార ప్రతినిధి రాణి రుద్రమ

**హైదరాబాద్, మార్చి 13 ప్రభాతవార్త:** తెలంగాణలో యాసంగి వరి పంటకు నీళ్లు లేక పంటలు ఎండుతున్నాయని, దిక్కుతోచని స్థితిలో రైతులు ఎండిన పంటను పశువుల మేతకు వదిలేస్తున్నారని బిజెపి అధికార ప్రతినిధి రాణిరుద్రమ అన్నారు. బుధవారంపార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. పంటలు చేతికి వచ్చే దశలో నీళ్లు లేకుంటే ధాన్యం తాలుగా మారి రైతులు తీవ్రంగా నష్టపోతారన్నారు. 90రోజుల కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల కంట కన్నీరు పెట్టిస్తుందన్నారు. రైతు భరోసా పేరుతో గ్యారెంటీ ప్రకటించిన రేవంత్‌రెడ్డి పెద్దపీటలు, చిన్న పీటలు పంచాయతీ మీద ఉన్న శ్రద్ధ రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన పంటలు ఎండుతుంటే నీళ్లు విడుదల చేయడం మీద మాత్రం లేదన్నారు. కాంగ్రెస్ రైతు భరోసా అంతా బూటకం అన్నారు. 90 రోజులైనా రైతులకు రైతు బంధు రూ.15000 రాలేదని, కౌలురైతులకు రైతు బంధు రూ. 15000 ఇచ్చే సంగతి మరిచిపోయారన్నారు. వ్యవసాయ కూలీలకు రూ.12000 ఇచ్చేందుకు అసలు ఆలోచన లేదన్నారు. ఇంకో రెండు వారాల్లో కోతలు మొదలవు తాయని రూ.500 క్వింటాలుకు బోనస్ ఇచ్చేందుకు ఇప్పటి వరకు జిఓ విడుదల కాలేన్నారు. రైతుల ఇబ్బందులపై సిఎం రేవంత్‌రెడ్డి కనీసం సమీక్ష చేశారా అంటూ ప్రశ్నించారు. ఎండి పంటలకు నష్టపరిహారం ఏమైనా చెల్లిస్తారా లేదా అన్నారు.

## 20కోట్ల ఉద్యోగాలు ఇవ్వకుండా యువతను మోసగించిన మోడీ

### ఎలోక్టరల్ బాండ్ బయట పెట్టడానికి ఎందుకు బిజెపికి గుబులు?

### ఎస్సారెస్పీలో నీటి కొరతకు కెసిఆర్ నైతిక బాధ్యత వహించాలి: ఎమ్మెల్సీ టి.జీవన్‌రెడ్డి

**హైదరాబాద్, మార్చి 13,ప్రభాతవార్త:** దేశంలోని యువతకు ఏటా రెండు కోట్ల చొప్పున 20కోట్ల ఉద్యోగాలను ఇవ్వకుండా గత పదేళ్ళుగా మోడీ ప్రభుత్వం మోసం చేసిందని ఎమ్మెల్సీ టి.జీవన్‌రెడ్డి ఆరోపించారు. గాంధీభవన్‌లో విలేఖరులతో బుధవారం మాట్లాడుతూ 2014లో దేశప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను గుర్తుచేసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఎలక్టోరల్ బాండ్లపై వాస్తవాలు కప్పిపుచ్చుతున్నారని ఏ పార్టీకి ఎవరు చందాలు ఇస్తున్నారనేది ప్రజలకు తెలియాలని జీవన్‌రెడ్డి కోరారు.ఎలక్ట్రోరల్ బాండ్ బయటపెట్టడానికి బిజెపి ఎందుకు బయపడుతుందని ఆయన నిలదీశారు. ప్రస్తుతం దేశంలో వ్యవస్థలు అమిత్‌షా కనుసన్నల్లో నడుస్తున్నాయని ఆరోపించారు. అమిత్‌షా కూడా కిషన్‌రెడ్డిలా మాట్లాడితే ఎలా అని జీవన్ ప్రశ్నించారు. బిజెపి మరోమారు అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు మొత్తం రద్దు చేస్తుందని ఆయన ఆరోపించారు. కేంద్రంలో అధికారంలోకి కాంగ్రెస్ వస్తే రిజర్వేషన్‌పై 50శాతం సీలింగ్ తీసివేస్తామని జీవన్‌రెడ్డి తెలిపారు. ఇడబ్ల్యుఎస్ కోటాలో లబ్ధి పొందుతున్న వారు ఎవరో అందరికి తెలుసని ఆయన చెప్పారు. దేశంలో మతపరమైన రిజర్వేషన్‌లకు అవకాశం లేనప్పుడు ముస్లింరిజర్వేషన్ ఎలా తొలగిస్తారని ఆయన ప్రశ్నించారు. యువత కూడా తాత్కాలిక భావోద్వేగాలతో ఆలోచించకుండా గత పదేళ్ళలో 20కోట్ల ఉద్యోగాలు ఇచ్చి బిజెపి ఉపాధి కల్పించిందా అనే అంశంపై ఆలోచించి ఓటును జాగ్రత్తగా వేయాలని ఆయన కోరారు. ఎస్సారెస్పీలో నీటి కొరతకు కెసిఆర్ నైతిక బాధ్యత వహించాలని ఆయన అన్నారను. గత వర్షాకాలంలో ఎస్సారెస్పీకి కాళేశ్వరం నీటిని తరలించలేదని ఆయన చెప్పారు. ఈశాన్య రుతుపవనాలు వర్షించకపోవడంతో నీటి సమస్య తలెత్తినదని జీవన్‌రెడ్డి వివరణ ఇచ్చారు. మేడిగడ్డ లేకుంటే కాళేశ్వరమేలేదు అది కుంగిన తరువాత నీటి పంపింగ్ ఎలా సాధ్యమౌతుంది. పవర్‌ప్లాంట్‌పై జ్యుడిషల్ విచారణ వేయడంతో కెసిఆర్‌కు వణుకు మొదలైంది అని ఎమ్మెల్సీ ఎద్దేవా చేశారు.మిషన్ భగీరద ఆఫీసర్‌ను ఉరితీయాలని ఆయన 20కిలోమీటర్ల నీటి ప్రవాహం తరువాత వాటర్ ప్యూరిఫైర్ ఉండటం లేదని అయన తెలిపారు. మహారాష్ట్ర బిఆర్ఎస్ నాయకులు తెలంగాణకు ఎందుకు వస్తున్నారు మేం మా సెంట్రల్ ఆఫీసుకు పోవద్దా అని జీవన్‌రెడ్డి అన్నారు.భాషగురించి కెసిఆర్ మాటాడటం విడ్డూరం అని ఆయన అన్నారు. బిఆర్ఎస్ నేతలకు ఇన్నాళ్ళు కెసిఆర్ మాటలు వినసొంపుగా ఉండేవి రేవంత్‌రెడ్డి మాట్లాడితే సీసం పోసినట్లు ఉందట అని ఆయన అన్నారు.

## గౌరవెల్లి పూర్తి చేసి సాగునీరు తీసుకొస్తా

### హుస్నాబాద్ మున్సిపల్ అభివృద్ధికి 18.50కోట్లు, తాగునీటి సమస్య రాకుండా రాజకీయాలకు అతీతంగా పని చేద్దాం: మంత్రి పొన్నం ప్రభాకర్



బుధవారం హుస్నాబాద్‌లో జరిగిన సభలో మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్

**హుస్నాబాద్,మార్చి13,ప్రభాతవార్త:** గత పాలకుల నిర్లక్ష్యంవల్ల పూర్తి కాని గౌరవెల్లి ప్రాజెక్టును పూర్తి చేసి ఈ ప్రాంత రైతాంగానికి సాగునీరు అందిచడమే నా ప్రధాన బాధ్యత అని రాష్ట్ర రవాణా,బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.బుధవారం హుస్నాబాద్ పట్టణ కేంద్రంలో రూ 18.50కోట్ల వ్యయంతో పలు అభివృద్ధి పనులతో పాటు రూ92లక్షలతో మండలంలోని వివిధ గ్రామాల అభివృద్ధి పనులకు జిల్లా కలెక్టర్ మను చౌదరితో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెట్టప్రాంతమైన హుస్నాబాద్ రైతాంగానికి సాగునీరు అందించేందుకు గౌరవెల్లి ప్రాజెక్టును పూర్తి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఆయన సానుకూలంగా స్పందించారని,ఈ ప్రాజెక్టు పూర్తయి రైతాంగానికి నీరు అందిన రోజే ఈ ప్రాంత ఎమ్మెల్యేగా నాకు నిజమైన తృప్తి కలుగుతుందన్నారు.ఈ సందర్భంగా మంజూరైన నిధుల ద్వారా కిచెన్ షెడ్ల నిర్మాణాలు,టాయిలెట్ల నిర్మాణాలు,ఓపెన్ జిమ్‌లు నిర్మిస్తామన్నారు.ఎన్నికల వరకే రాజకీయాలని తర్వాత ఎలాంటి రాజకీయాలు చేయకుండా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడంతో పాటు రాష్ట్రంలోనే హుస్నాబాద్ నియోజకవర్గానికి మంచి గుర్తింపు తీసుకొస్తానన్నారు. రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నియోజకవర్గంలో తాగునీటి సమస్య రాకుండా ఉండేందుకు రూ 3.5కోట్లు మంజూరు చేశా రన్నారు. అనంతరం పట్టణంలో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనాన్ని సందర్శించి నూతన భవనంలోకి రేపే కళాశాలను షిఫ్ట్ చేయాలని కళాశాల ప్రిన్సిపాల్‌కు సూచించారు. పక్కనే ఉన్న గిరిజన మహిళా వసతి గృహాన్ని సందర్శించిన ఆయన విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కరించాలని కలెక్టర్‌కు చెప్పారు.

**మంత్రిని మర్యాద పూర్వకంగా కలిసిన కలెక్టర్:** సిద్దిపేట జిల్లా కలెక్టర్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఎం.మను చౌదరి బుధవారం రాష్ట్ర రవాణా,బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందించారు.ఈ సందర్భంగా కలెక్టర్‌ను మంత్రి పొన్నం శాలువాతో సత్కరించి ఆహ్వానించారు.ఈ సందర్భంగా హుస్నాబాద్ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు.

## మనసు మార్చుకున్న ఆరూరి

### బీఆర్ఎస్‌లో కొనసాగాలని నిర్ణయం

### మాజీ మంత్రి ఎర్రబెల్లి వాహనంలో తీసుకువెళ్తుండగా అడ్డుకొన్న బిజెపి కార్యకర్తలు

### బిజెపి, బిఆర్ఎస్ కార్యకర్తల మధ్య తోపులాటతో ఉద్రిక్తత



బుధవారం జనగామజిల్లా పెంబర్తికమాన్ మాజీ మంత్రి దయాకరరావు కారును అడ్డగించిన బిజెపి కార్యకర్తలు

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్‌ను బుజ్జగించేందుకు హైదరాబాద్‌కు తీసుకవెళ్లుతున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు వాహనాన్ని బీజేపీ కార్యకర్తలు అడ్డుకున్న సంఘటన జనగామ జిల్లా పెంబర్తి కమాన్ వద్ద బుధవారం నెలకొంది. కొద్దిరోజులుగా బీఆర్ఎస్ పార్టీ నేతల తీరుతో తీవ్ర అసంతృప్తితో ఉన్న వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ బీజేపీలో చేరేందుకు నిర్ణయం తీసుకుని కాజీపేట ప్రశాంత్‌నగర్‌లోని తన నివాసం వద్ద ప్రెస్‌మీట్ పెట్టేందుకు ఏర్పాట్లు చేస్తు న్నారు. ఈ సంఘటనపై విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, బస్వరాజు సారయ్య, బీఆర్ఎస్ నాయకులు నాగుర్ల వెంకటేశ్వర్లు మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్‌వద్దకు వచ్చి హరీష్‌రావుతో మాట్లాడుదామని బుజ్జగించేందుకు అక్కడినుంచి హైదరాబాద్‌కు మాజీమంత్రి దయాకర్‌రావు వాహనంలో తీసుకెళ్లుతుండగా విషయం తెలుసుకున్న హన్మకొండ బీజేపీ అధ్యక్షురాలు రావుపద్మ జనగామ జిల్లా పార్టీ అధ్యక్షులు ఆరుట్ల దశమంత్‌రెడ్డికి సమాచారం అందించడంతో కార్యకర్తలతో కలిసి జనగామ జిల్లా పెంబర్తి కమాన్ వద్దకు చేరుకున్న దశమంత్‌రెడ్డి నాయకులు, కార్యకర్తలతో కలిసి మాజీమంత్రి దయాకర్‌రావు వాహనంలో కూర్చున్న మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్‌ను వాహనం నుంచి దిగాలని బీజేపీ కార్యకర్తలు నినాదాలతో అడ్డుకున్నారు. దీంతో కొద్దిసేపు అక్కడ బీజేపీ, బీఆర్ఎస్ నాయకుల తోపులాటలతో ఉద్రిక్తత పరిస్థితులు నెల కొన్నాయి. ఈసందర్భంగా వాహనంలో ఉన్న ఆరూరి రమేష్‌ను బీజేపీ కార్యకర్తలకు బయటకు లాగారు. ఈసంఘటనలో బీఆర్ఎస్ నాయకులు బీజేపీ నాయకుల మధ్య ఆరూరి రమేష్‌ను కిందికి దించే ప్రయత్నంలో అతడి చొక్కా చిరిగి పోయింది. అనంతరం బీజేపీ నాయకులు కేంద్ర సహాయమంత్రి కిషన్‌రెడ్డికి ఫోన్‌చేసి మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్‌తో మాట్లాడించడంతో బీజేపీలోనే ఉంటానని, హరీష్‌రావును కలిసి మాట్లాడి వస్తానని చెప్పివెళ్లడంతో అంతా సద్దుమణిగింది. కాగా, హైదరాబాద్‌కు వెళ్లిన ఆరూరి రమేష్ అక్కడ బీఆర్ఎస్ పార్టీ అధినాయకులు బుజ్జగించి నచ్చచెప్పడంతో మనసుమార్చుకుని బీఆర్ఎస్‌పార్టీలోనే కొనసాగుతానని, తాను బీజేపీనేత అమిత్‌షాను కలువలేదని, కార్యకంతలను మాత్రమే కలిసానని వెల్లడించడం గమనార్హం.

## హైదరాబాద్‌లో ప్రపంచ వరి సదస్సు: మంత్రి తుమ్మల

**హైదరాబాద్,మార్చి 13,ప్రభాతవార్త:** ప్రతిష్టాత్మకమైన ప్రపంచ వరి సదస్సును హైదరాబాద్‌లో నిర్వహించనున్నట్లు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు తెలిపారు. అంతర్జాతీయ కామోడిటీస్ సంస్థ, కాలిఫోర్నియా, ఫిఇపైన్స్ లోని అంతర్జాతీయ వరి పరిశోధనా సంస్థలు సంయుక్తంగా జూన్ 4 నుండి 6 వరకూ ఈ సదస్సును నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ మేంకు బుధవారం ఒక ప్రకటనలో గత 22 ఏళ్లుగా వివిధ దేశాల్లో నిర్వహిస్తున్న ఈ వరి సదస్సును ఈ సారి భారత్‌లో తొలిసారిగా తెలంగాణలో నిర్వహించడం రాష్ట్రం గర్వించదగ్గ విషయమన్నారు. ఈ సదస్సు ముఖ్య ఉద్దేశ్యం గూర్చి వివరిస్తూ రాష్ట్రంలో పండే వరి, వాటి ఉత్పత్తులను ప్రపంచ దేశాలకు పరిచయం చేయడం ద్వారా డిమాండ్ కల్పించడం, మార్కెటింగ్ సదుపాయలు కలుగచేయడం ద్వారా వరి సాగును లాభసాటిగా చేసి రైతుల ప్రయోజనాలను పరిరక్షించడమేనన్నారు.

అంతేకాకుండా విత్తన సాగును పెంపొందించి, వాటి ఎగుమతులను ప్రోత్సహించేందుకు ప్రణాళికలు రూపొందించడం ఈ సదస్సు ముఖ్య ఉద్దేశయమని చెప్పారు. ప్రపంచ వ్యాప్తంగా పండిస్తున్న వరి రకాలు, దేశీయ వరి విత్తనాలను ప్రదర్శించడమే కాకుం డా, వాటి ప్రాధాన్యతలు వివరించడం జరుగు తుందని పేర్కొన్నారు. ఈ సదస్సుకు 28 దేశాల నుండి వరి రంగంలో విశేష అనుభవం కలిగిన శాస్త్రవేత్తలు, ఎగుమతి, దిగుమతిదారులు, వ్యా పార సంస్థలు, వరి అనుబంధ ఉత్పత్తులకు చెందిన పారిశ్రామికవేత్తలు, స్టార్టప్ కంపెనీలకు చెందిన దాదాపు 500మంది ప్రతినిధులు పాల్గొంటున్నారన్నారు.

దేశం నుండి ఏటా దాదాపు 2.26 లక్షల టన్నుల వరి ధాన్యం దాదాపు 100 దేశాలకు పైగా ఎగుమతి అవుతోం దని, ఈ ప్రాధాన్యత దృష్ట్యా ఈ సదస్సుల్లో ఎగుమతి, దిగుమతి దారుల మధ్య ఒప్పందాలు చేసుకునే అవకాశం ఉంటుందని మంత్రి తుమ్మల తెలిపారు.

## 303.6 మిలియన్ యూనిట్ల మైలు రాయి చేరుకున్న విద్యుత్

### ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ సిఎండి వరుణ్

**హైదరాబాద్, మార్చి 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలో విద్యుత్ 303.6 మిలియన్ యూనిట్ల మైలు రాయిని చేరుకుందని ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (ఎన్పీడీసీఎల్) సిఎండి కర్నాటి వరుణ్‌రెడ్డి వెల్లడించారు. వినియోగదారులకు మెరుగైన, నాణ్యమైన, అంతరాయాలు లేకుండా సరఫరా చేయడం వల్ల రాష్ట్రంలో 15623 మెవాగావాట్ల కరెంటు వినియోగం రికార్డయిందని చెప్పారు.

ఈ మేరకు బుధవారం ఒక ప్రకటనలో ఎన్పీడీసీఎల్ పరిధిలో 2022-23 డిసెంబరు, జనవరి, ఫిబ్రవరితో పోల్చుకుంటే 33 కెవి బ్రేక్ డౌన్స్ 506 ఉండగా, ప్రస్తుత 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఇదే కాలానికి 38 శాతం తగ్గి కేవలం 313 కెవి మాత్రమే అయ్యాయన్నారు. అలాగే 33 కెవి ట్రిప్పింగ్స్ 14 శాతం తగ్గిందని, ట్రాన్సఫర్మర్ల వైఫల్యాలు 25 శాతం తగ్గాయని వివరించారు.

ఇందువల్లే రాష్ట్ర విద్యుత్ డిమాండ్ తరా స్థాయికి చేరుకుందని స్పష్టం చేశారు. లో ఓల్టేజీ సమస్యలు రాకుండా, ట్రాన్స్‌ఫార్మర్ల వైఫల్యాలు జరగకుండా నిత్యం నిర్వహణ చేయడం ద్వారానే అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా అందించడం సాధ్యమైనందని చెప్పారు. రైతాంగానికి 24 గంటల పాటు, నిరంతరాయంగా కరెంటు సరఫరా చేస్తున్నామని స్పష్టం చేశారు. ఈ వేసవి కాలంలో ఎంత డిమాండ్ అయినా నిరంతరం విద్యుత్ సరఫరా చేసేందుకు చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు.

## పరీక్ష రాసి ఇంటికి వచ్చే సరికి ఆత్మహత్య చేసుకున్న తల్లిదండ్రులు

**నిజామాబాద్, మార్చి 13, ప్రభాతవార్త నెట్‌వర్క్ :** పరీక్షలు రాసి ఆనందంగా తల్లిదండ్రులతో గడుపుదామని వచ్చిన విద్యార్థికి ఊహించని షాక్ తగిలింది. విగతజీవులుగా పడి ఉన్న తల్లిదండ్రులను చూసి గుండెలవిసేలా రోధించడం స్థానికులను కలచివేసింది. నిజామాబాద్ పట్టణంలో స్వామి (45), దేవలక్ష్మి (40) కుమారుడు నివాసం ఉంటున్నారు. స్వామి ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. కుమారుడు డిచ్‌పల్లి మండలంలోని మోడల్ స్కూలు హాస్టల్‌లో ఉంటూ ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం చదువుతున్నాడు. బుధవారం వార్షిక పరీక్షలు ముగియడంతో తల్లిదండ్రులను చూడాలన్న ఉత్సాహంతో ఇంటికి వచ్చాడు. అప్పటికే తల్లిదండ్రులు ఉరివేసుకుని మృతి చెందారు. స్వామి కొంతకాలంగా మానసిక సమస్యలతో బాధపడుతున్నట్లు తెలిసింది. దీనితో భార్య దేవలక్ష్మికి ఉరి వేసి తాను కూడా ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. మానసిక సమస్యల కారణంగా తాను చనిపోతున్నట్లు ఆత్మహత్యకు ముందు స్వామి తన ఫోన్‌లో ఆడియో రికార్డు చేశాడు. ఈ ఫోన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. మృతదేహాలను పోస్టుమార్టంకు తరలించి దర్యాప్తు చేస్తున్నారు.

## హామీలు అమలు చేసినందుకు దించుతారా?: ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

**హైదరాబాద్, మార్చి 13,ప్రభాతవార్త:** కెసిఆర్ తాగి ఏడపడితే ఆడ పడుకుంటడు ఆయన మా కాంగ్రెస్ గురించి మాట్లాడటం హాస్యాస్పదం అని ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి విమర్శించారు. గాంధీభవన్‌లో బుధవారం విలేఖరులతో మాట్లాడుతూ మారుమూల గ్రామాల సమస్యలు పట్టించుకోనిది నువ్వే కేసిఆర్ అని ఆయన ఆరోపించారు. బిఆర్ఎస్ నేతలు సిగ్గులేకుండా మా నేతలపై మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. మా ప్రభుత్వంను ఎందుకు దించేస్తారు మహిళలకు ఉచిత ప్రయాణం ఇచ్చినందుకా? 500వందలకు సిలెండర్ ఇచ్చినందుకా? గృహజ్యోతి అమలు చేసినందుకా? వందరోజులలో అన్ని హామిలు మేనిఫెస్టోలోవి అమలు చేసినందుకు దించుతారా కేసిఆర్ సమాధానం చెప్పు అని ఆయన నిలదీశారు. మాప్రభుత్వం ప్రమాణ స్వీకారం చేసిన నాటి నుంచి ఓవైపు బిఆర్ఎస్ మరోవైపు బిజెపి ఈ ప్రభుత్వం ఉండదని అంటున్నారు ఎందుకు ఉండదో చెప్పాలి. తెలంగాణలో డబుల్‌ఇంజన్ స్క్రిప్ట్ ఎవరో రాసిస్తే లక్ష్మణ్ చదువుతున్నారు. తెలంగాణ ప్రజలేంటో తెలుసుకోవాలి లక్ష్మణ్ తప్పులో పడుతావు అని హెచ్చరించారు.

## 15న ముస్లింలకు ప్రభుత్వం ఇఫ్తార్ విందు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, మార్చి13:** రంజాన్ దీక్షలు ప్రారంభమైన నేపథ్యంలో ముస్లీంలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రంజాన్ ఇఫ్తార్ విందు ఇవ్వనుంది. ఈనెల 15న రంజాన్ మొదటి శుక్రవారం కావడంతో హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో ప్రతి ముస్లి సోదరులకు ఇఫ్తార్ విందు రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఇవ్వనున్నట్లు రేవంత్ ప్రకటించారు. పవిత్ర రంజాన్ మాసం ప్రారంభం కావడంతో కఠిన ఉపవాస చేస్తున్న ముస్లీం అందరూ పాల్గొనాలని ఆయన కోరారు. త్వరలో పార్లమెంట్ ఎన్నికల కోడ్ వస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం తరపున ఇఫ్తార్ విందును మొదటి శుక్రవారం రోజునే ఇవ్వడం గమనార్హం. సాధారణంగా 3వ శుక్రవారం లేదా 4వ శుక్రవారం రోజున ప్రభుత్వం ఇఫ్తార్ విందు ఇచ్చేది.

## సిఎం చిత్రపటానికి మున్నూరుకాపుల పాలాభిషేకం

**హైదరాబాద్, మార్చి 13,ప్రభాతవార్త:** మున్నూరు కాపు ఫెడరేషన్ ఏర్పాటు చేసన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటంకు బుధవారం గాంధీభవన్‌లో పాలాభిషేకం చేసి అభిమానం ప్రదర్శించుకున్నారు. బిసి ఆర్థికస్వావలంభన కోసం 16 ఫెడరేషన్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఏర్పాటు చేశారని మున్నూరు కాపు నాయకులు కోట్లశ్రీనివాస్, సూదని మహేందర్‌లు హర్షం వ్యక్తం చేశారు.సుమారు 150 మంది మున్నూరు కాపులు అశోక్‌తేజ,పలుగుల శ్రీనివాస్ అల్లం భాస్కర్ నేతృత్వంలో గాంధీభవన్‌కు చేరుకొని ముఖ్యమంత్రితో పాటు పొన్నంప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

## రైతు బంధు 7శాతం మందికి కట్

### రాష్ట్ర సర్కార్ కీలక నిర్ణయం

**హైదరాబాద్, మార్చి 13, ప్రభాతవార్త:** రైతు బంధు పథకం అమలు విషయంలో తెలంగాణలోని కాంగ్రెస్ సర్కార్ మరో కీలక నిర్ణయం తీసుకున్నట్లుగా సమాచారం. ఇప్పటికే రైతు బందులో సీలింగ్ మొదలు పెట్టిన ప్రభుత్వం తాజాగా రాష్ట్రంలో 7 శాతం రైతులకు రైతు బంధును కట్ చేసేందుకు సిద్ధమవుతున్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. ఈ ఏడు శాతంలో పాడుబడ్డ, సాగు చేయని భూములు, ట్యాక్స్ పేయర్లు, పొలిటికల్ లీడర్లకు సంబంధించిన భూములు ఉన్నట్లు సమాచారం. వీరి భూములకు రైతు బంధు నిలిపివేసేందుకు ఇటీవల జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో సైతం ఆమోదం తెలిపినట్లు వెల్లడైంది. అయితే రైతు భరోసా అమలు చేసే సమయానికి ఈ సీలింగ్ మరింత ఉండే అవకాశాలు కూడా ఉన్నాయని అధికారులు చెబుతున్నారు. కాగా రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకూ 84 శాతం మంది లబ్దిదారులకు రైతు బంధు పెట్టుబడి సాయాన్ని విడుదల చేసింది.

## అన్నదాతలకు అండగా.. మహిళలకు డ్రోన్లు

### వ్యవసాయంలో సహాయ పడేలా పైలట్ శిక్షణ

### తెలంగాణలో 110 మందికి అందించిన కేంద్రం

**హైదరాబాద్,మార్చి 13,ప్రభాతవార్త:** రైతాంగానికి అండగా ఉండేందుకు కేంద్ర ప్రభుత్వం కొత్తగా నమో డ్రోన్ దీదీ పథకాన్ని అందుబాటులోకి తెచ్చింది. ఈ పథకం ద్వారా ఎంపిక చేసిన మహిళలకు డ్రోన్లు మంజూరు చేసి, వాటి నిర్వహణకు అవసరమైన శిక్షణ ఇచ్చింది. అనంతరం వ్యవసాయ పంటలకు ఎరువులు, క్రిమిసంహారిక పురుగు మందులను డ్రోన్ల ద్వారా పిచికారీ చేయనున్నారు. ఇందులో భాగంగా కేంద్ర ఎరువులు, రసాయనాల మంత్రిత్వశాఖ నేతృత్వంలో తెలంగాణలో దాదాపు 110మంది మహిళలకు డ్రోన్లు అందిస్తోంది. దేశ వ్యాప్తంగా 1,000 మందికి పైగా మహిళలకు డ్రోన్లను అందచేస్తోంది. ఇందులో భాగంగా తెలంగాణలో 110మంది మహిళలకు డ్రోన్లను అందిస్తున్నట్లు ప్రకటించారు. వీరికి ఇప్పటికే డ్రోన్ల వినియోగంపై 10 రోజుల పాటు పైలెట్ శిక్షణను పూర్తి చేశారు. రాష్ట్రంలోని స్వయంసహాయక సంఘాల్లో సాంకేతిక పరిజ్ఞానం ఉన్న మహిళలను ఎంపిక చేసి వారికి డ్రోన్లను ఉపయోగంచేలా శిక్షణ ఇస్తోంది. అనంతరం ఈ డ్రోన్ల ద్వారా పంటలపై చీడ పీడల నివారణ నిమిత్తం క్రిమి సంహారిక పురుగు మందులను పిచికారీ చేయాల్సి ఉంటుంది.రోజుకు దాదాపు 30ఎకరాల పంటలకు వీటిని పిచికారీ చేసే విధంగా శిక్షణ ఇచ్చారు. కాగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్నాటక రాష్ట్రాల నుండి 200 మంది మహిళలను ఎంపిక చేశారు. వీరందరికీ డ్రోన్ల వినియోగంలో నైపుణ్య శిక్షణ ఇప్పించి డీజీసీఏ (డైరెక్టర్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ అథారిటీ) నుండి సర్టిఫికెట్లను కూడా అందచేశారు.

## రెవెన్యూ శాఖలో భారీగా బదలీలు

### 18 మంది ఆర్డీవోలు, స్పెషల్ గ్రేడ్ కలెక్టర్లకు స్థానచలనం

**హైదరాబాద్, మార్చి 13, ప్రభాతవార్త :** తెలంగాణ రెవెన్యూ శాఖలో మరోసారి భారీ స్థాయిలో బదిలీలు చోటుచేసుకున్నాయి. 18మంది ఆర్డీవోలు, స్పెషల్ గ్రేడ్ కలెక్టర్లకు స్థాన చలనం కలిగింది. ఈమేరకు ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిత్తల్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం హుస్నాబాద్ ఆర్డీవోగా ఉన్న బెన్షాలాంను యాదాద్రి భువనగిరి అడిషనల్ కలెక్టర్‌గా, బాన్స్‌వాడ ఆర్డీవో భుజంగరావును నిర్మల్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా, జగిత్యాల స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జి.శ్రీనివాసరావు మిర్యాలగూడ ఆర్డీవోగా, వరంగల్ ఆర్డీవో స్రవంతి ఆర్మూర్‌కు, భూపాలపల్లి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వినోద్‌కుమార్ ఆదిలాబాద్ ఆర్డీవోగా, బోధన్ ఆర్డీవో సిదం దత్తు వరంగల్ ఆర్డీవోగా, ఆదిలాబాద్ ఆర్డీవో అంబాదాస్, బోధన్ ఆర్డీవోగా బదిలీ అయ్యారు. ఆర్మూర్ ఆర్డీవో రాజా గౌడ్ డిస్పోజల్ ఆఫ్ విమెన్, చైల్డ్ వెల్ఫేర్ శాఖ మేడ్చల్ జిల్లా అధికారిగా డిప్యుటేషన్ బదిలీపై వెళ్లనుండగా, మిర్యాలగూడ ఆర్డీవో చెన్నయ్య జగిత్యాల స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా, సిద్దిపేట ఆర్డీవో సొక్కుల రమేష్‌బాబు అదే పోస్టులో హుజూరాబాద్‌కు, ఏటూరునాగారం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వి.రామ్మూర్తి హుస్నాబాద్ ఆర్డీవోగా, వరంగల్ స్పెషల్ కలెక్టర్ పిఏగా ఉన్న పి.సదానందం సిద్దిపేట ఆర్డీవోగా,ఆదిలాబాద్ జిల్లా మైనార్టీ అధికారి రమేశ్ రాథోడ్ బాన్స్‌వాడ ఆర్డీవోగా, పోస్టింగ్ కోసం వెయిటింగ్‌లో ఉన్న శంకర్‌కుమార్ వరంగల్ స్పెషల్ కలెక్టర్ పిఏగా, వికారాబాద్ ఆర్డీవో విజయకుమారి ఏటూరునాగారం స్పెషల్ కలెక్టర్‌గా, హుజూరాబాద్ ఆర్డీవో శకుంతల డెప్యుటేషన్‌పై పౌరసరఫరాల శాఖ డిస్పోజల్ సర్వీసెస్‌కు, నిర్మల్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి. గంగయ్య పెద్దపల్లి ఆర్డీవోగా, పెద్దపల్లి ఆర్డీవో మధుమోహన్ వికారాబాద్ ఆర్డీవోగా బదలీ అయినట్లు ఉత్తర్వులలో పేర్కొన్నారు.



# ఉత్తర ప్రదేశ్

## రైతులను సుఖ సంతోషాలతో పోషిస్తోంది
## సౌభాగ్య విత్తనాలను నాటుతోంది

### పియం కిసాన్ సమ్మాన్ నిధి క్రింద
### రూ 68,139 కోట్లు బదిలీతో
### 2.68 కోట్ల రైతులకు జీవన సౌభాగ్యం

- భారతదేశం యొక్క ఫుడ్ బ్యాస్కెట్‌గా గుర్తింపు
- పాడి,చెరకు, బంగాళదుంప, మామిడి మరియు ఉసిరి ఉత్పత్తులలో దేశంలో అగ్రస్థానం
- నంద్ బాబా పాడి మిషన్ క్రింద 585 పాల సమృద్ధి కమిటీల ఏర్పాటు
- పియం కుసుమ్ యోజన క్రింద రైతులకు 51,774 సౌర పంపుల స్థాపన
- తిండి గింజల సమృద్ధి ఉత్పత్తికి ఉత్తర ప్రదేశ్ చిరు ధాన్యాల పునరుజ్జీవ పథకం నిర్వహణ
- వివిధ చిరుధాన్యాల పంటల సమృద్ధికి అంతర్జాతీయ చిరుధాన్యాల - 2023 పురస్కరించుకొని 43,000 కంటే ఎక్కువగా మినీ విత్తన కిట్స్ పంపిణీ
- 14.38 లక్షలకు పైగా గోవుల సంరక్షణకు 7,239 గోవుల సంరక్షణ శాలలు స్థాపన
- సముదాయక పురోగతికి 3,421 రైతు ఉత్పత్తుల సంస్థలు (ఎఫ్‌పిఓ లు)
- 49 జిల్లాలలో 85,710 హెక్టార్ల భూమిలో ప్రకృతి సహజ వ్యవసాయాభివృద్ధి
- 5.1% ఆహార ధాన్యాల ఉత్పత్తి పెరుగుదల సమృద్ధి సాధన మరియు 625 లక్షల మెట్రిక్ టన్నుల కంటే
- అధికంగా తిండి గింజల ఉత్పత్తి మరియు 21.57 లక్షల మెట్రిక్ టన్నుల నూనెగింజల సమృద్ధి ఉత్పత్తి
- 125 మండీల స్థాపన
- జాతీయ వ్యవసాయ మార్కెట్ (ఇ-నామ్) ద్వారా 3,468 కోట్ల విలువైన డిజిటల్ వ్యాపారంలో ముందడుగు
- అగ్రిటెక్ స్టార్ట్ అప్‌లు ఇన్‌క్యూబేషన్ కేంద్రాల స్థాపన
- వ్యవసాయ ప్రోత్సాహ పురోగతి లక్షంగా ముఖ్యమంత్రి ఖేత్ సురక్ష యోజన ఆవిష్కరణ







## కిసాన్‌కు నిరంతర సేవా సహాయం

## డబుల్ ఇంజన్ ప్రభుత్వ లక్ష్యం

సమాచార మరియు పౌర సంబంధాల శాఖ, ఉత్తరప్రదేశ్

వార్త, హైదరాబాద్, గురువారం 14, మార్చి 2024

## గోవా సెంట్రల్ జైల్ కేంద్రంగా
# నైజీరియన్ స్మగ్లర్ల డ్రగ్స్ దందా

### నిన్న టోనీ గ్యాంగ్, నేడు స్టాన్లీ ముఠా
### దేశ వ్యాప్తంగా అనేక నగరాలలో నెట్‌వర్క్, వేలాది మంది కస్టమర్లు

**హైదరాబాద్, మార్చి 13, ప్రభాతవార్త:** భారత్‌లో మూడు దశాబ్దాలుగా డ్రగ్స్ దందాలు సాగిస్తున్న నైజీరియన్లు పంథాను మార్చారు. నిన్నటి వరకు ఢిల్లీ, ముబాయి కేంద్రంగా తమ మాఫియా కార్యకలాపాలు సాగించిన నైజీరియన్ డ్రగ్స్ స్మగ్లర్లు ఇప్పుడు గోవాలోని సెంట్రల్ జైల్ అగువాడ ఫోర్ట్‌ను సురక్షిత స్థావరంగా మార్చుకున్నా రు. గోవా సెంట్రల్ జైల్‌లో రిమాండు ఖైదీలు, శిక్ష అనుభవిస్తున్న నైజీరియన్ డ్రగ్స్ డాన్‌లు జైలు నుండే తమ కార్యకలాపాలను సాగిస్తున్న వైనాన్ని తెలంగాణ యాం టి నార్కోటిక్ బ్యూరో (టి.నాబ్) రట్టు చేసింది. టి.నాబ్ దాడుల కారణంగా గోవా జైల్లోని డాన్‌ల సహకారంతో మాదకద్రవ్యాల స్మగ్లింగ్ చేస్తున్న పలువురు హైదరాబాద్, బెంగళూరు నగరంలో పట్టుబడగా ఇప్పుడు వీరికి వెన్నుదన్నుగా గోవా జైల్లో వున్న డ్రగ్స్ డాన్‌లను విచారించేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. దేశంలోని ఒక ప్ర ధాన నగరంలోని జైల్లో వున్న ఖైదీలు డ్రగ్స్ కేసులో కీలక నిందితులుగా వుండడం ఇదే తొలిసారిగా చెబుతున్నారు. దేశంలోని మెట్రో నగరాలలో నైజీరియన్లు మాదకద్రవ్యాల స్మగ్లింగ్‌కు పాల్పడడం అనేది చాలా కాలంగా కొనసాగుతున్నా ప్రముఖ పర్యాటక ప్రాంతం గోవాను సురక్షిత స్థావరంగా చేసుకున్న వైనం పోలీసులను ఆశ్చర్య పరుస్తోంది. ఇందునా ఏకంగా సెంట్రల్ జైల్‌ను కేంద్రంగా చేసుకుని కార్యకలాపాలు సాగించడం సంచలనం రేపుతోం ది. ఏడాదిన్నర క్రితం నగర పోలీసులకు పట్టుబడ్డ టోనీ గ్యాంగ్ డ్రగ్స్ ముఠా వ్యవహారం అప్పట్లో సంచలనం రేపింది. టోనీ వాస్తవానికి నైజీరియన్‌కు చెందిన అంత ర్జాతీయ డ్రగ్స్ స్మగ్లర్. ఇతను భారత్‌తో పాటు అనేక దేశాలకు కొకైన్‌తో పాటు అనేక రకాల మాదకద్రవ్యాలను స్మగ్లింగ్ చేసేవాడు. ఇందుకుగానూ ఆయా దేశాలలో త నకు నమ్మకంగా వుండే నేరగాళ్లను ఏజెంట్లుగా నియమించుకుంటాడు. భారత్‌లో టోనీకి నమ్మినబంటుగా ముంబాయికి చెందిన ఇమ్రాన్ బాబు షేక్ అనే నేరగాడితోపాటు మరికొందరు ఏజెంట్లుగా వున్నారు. భారత్‌లో టోనీ గ్యాంగ్ కార్యకలాపాలు ఇమ్రాన్ బాబు షేక్ కనుసన్నలలోనే జరుగుతుంటాయి. ఆఫ్రికా దేశాల నుంచి అతి తక్కువ ధరకు మాదకద్రవ్యాలను ఖరీదు చేసి, వాటిని అనేక మార్గాల ద్వారా తన కస్టమర్లుండే దేశాలకు పంపడంలో టోనీ దిట్టగా పోలీసు రికార్డులు చెబుతున్నాయి. టోని తరపు ఏజెంట్లు ఇంతకు ముందు భారత్‌లోని పలు నగరాలలో పట్టుబడిన ఉదంతాలున్నాయి. టోనీకి భారత్‌లో 25 వేల మంది కస్టమర్లున్నట్లు పోలీసులకు ఆ ధారాలు లభించాయి. టోనీకి నమ్మిన బంటుగా వున్న ఇమ్రాన్ హైదరాబాద్‌లో పట్టుబడగా మరికొందరు గోవాలోని జైల్లో వుంటూ డ్రగ్స్ స్మగ్లింగ్ చేస్తున్నట్లు అప్పట్లో పోలీసులు తేల్చారు. టోనీ గ్యాంగ్ పట్టుబడిన సమయంలో టి.నాబ్ ఇంకా ఏర్పాటవలేదు. అప్పట్లో నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్‌తో పాటు మరో విభాగం వుండే ది. ప్రస్తుతం ఈ విభాగాలు టి.నాబ్‌లో విలీనమయ్యాయి. టి.నాబ్ ఏర్పాటయ్యాక రాష్ట్రంలో డ్రగ్స్ దందాలు సాగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్న తరుణంలో గోవా జైలును స్థావరంగా చేసుకుని కొందరు నైజీరియన్ స్మగ్లర్లు సాగిస్తున్న దందాలు వెలుగు చూశాయి. ఇందులో ఇటీవల టి.నాబ్‌కు పట్టుబడ్డ స్టాన్లీ ముఠా గురించి కీ లకమైనది. స్టాన్లీతో పాటు అతని అనుచరులు ఇద్దరు ఇటీవల టి. నాబ్ పోలీసులకు పట్టుబడగా వారి వద్ద నుంచి ఎనిమిది కోట్ల రూపాయల డ్రగ్స్‌ను జప్తు చేశారు. ఈ ముఠాలో కీలకంగా వుండే కొందరు నేరగాళ్లు గోవా జైల్లో వుంటూ దేశ వ్యాప్తంగా డ్రగ్స్ దందాలు సాగిస్తున్నట్లు టి.నాబ్ తేల్చింది. వీరి జాబితాను వెలి కితీసిన టి.నాబ్ అధికారులు వారిని హైదరాబాద్‌కు తరలించి విచారించేందుకు కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఇందుకు హైదరాబాద్ కోర్టు అనుమతి లభించగానే టి .నాబ్ అధికారు లు గోవాకు వెళ్లి అక్కడి జైల్లో వున్న నైజీరియన్ డ్రగ్స్ స్మగ్లర్లను నగరానికి తరలించి విచారించే వీలుంది. అనంతరం వీరిచ్చిన సమాచారం ఆధారంగా హైదరాబాద్ సహా దేశంలోని ఆయా నగరాలలో వున్న వీరి అనుచరులను అరెస్టు చేసే వీలుంది. డ్రగ్స్ వినియోగదారులపై చర్యలు సాధ్యమేనా....?

ఇదిలావుండగా తాజాగా టి.నాబ్ పోలీసులకు పట్టుబడ్డ స్మగ్లర్ స్టాన్లీ ముఠాకు దేశ వ్యాప్తంగా అనేక నగరాలలో పెద్ద నెట్ వర్క్ వుందని టి.నాబ్ తేల్చింది. ఈ ముఠా నుంచి డ్రగ్స్ కొనుగోలు చేసే వారిని అరెస్టు చేస్తామని టి.నాబ్‌తో పాటు ఆయా ప్రాంతాల పోలీసులు చెబుతున్నా ఇది ఆచరణలో ఎంతవరకు సాధ్యమనేది తే లాల్సి వుంది. ఏడాదిన్నర క్రితం పట్టుబడ్డ టోనీ గ్యాంగ్, 2017లో పట్టుబడ్డ నైజీరియన్ అంతర్జాతీయ స్మగ్లర్ కెల్విన్ ముఠా చిట్టాలలో ఎందరో ప్రముఖులు వుండడ ం తెలిసిందే. వీరిని విచారిస్తామని, వీలైతే అరెస్టు చేస్తామని అప్పట్లో అధికారులు పదే పదే వెల్లడించినా ఇది సాధ్యం కాకపోవడం గమనార్హం. ఇక ఇప్పుడు స్టాన్లీ విష యంలోనూ పోలీసులు మరోసారి డ్రగ్స్ వినియోగదారులను పట్టుకుంటామని చెబుతున్నారు. మూడేళ్ల క్రితం హైదరాబాద్ కొత్వాల్‌గా ఆనంద్ వున్న సమయంలో గం జాయితో పాటు మాదకద్రవ్యాలపై పోలీసులు ఉక్కుపాదం మోపి, అనేక మంది వినియోగదారులను కూడా కటకటాల్లో నెట్టడం సంచలనం రేపింది. రాష్ట్రంలో డ్రగ్స్ వి నియోగానికి సంబంధించి అరెస్టులు జరగడం అదే తొలిసారిగా చెప్పాలి. అంతకు ముందు వీటిని కొన్న వారినే అరెస్టు చేయడం తప్పించి, వినియోగించే వారిని బాధి తులుగానే చూపేవారు. టి.నాబ్ పోలీసులు స్టాన్లీ గ్యాంగ్ నుంచి డ్రగ్స్ ఖరీదుచేసిన వారి భరతం పడతామని చెబుతున్నారు. ఈ విషయంలో పోలీసులు ఎంతమేరకు విజయం సాధిస్తారనేది చూడాల్సి వుంది.

## మావోయిస్టు నేత సంజయ్ దీపక్ రావు కేసులో
# ఛార్జిషీట్ దాఖలు చేసిన ఎన్ఐఎ

**హైదరాబాద్, మార్చి 13, ప్రభాతవార్త:** గత ఏడాది సెప్టెంబర్ నెలలో నగర శివార్లలోని కెపిహెచ్‌బిలో అరెస్టయిన మావోయిస్టు నేత సంజయ్ దీపక్‌రావు కేసులో జా తీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఎ) నాంపల్లిలోని ఎన్ఐఎ కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేసింది. కెపిహెచ్‌బి పరిధిలోని మలేషియన్ టౌన్‌షిప్‌లో తన స్నేహితుడిని కలిసేందు కు వచ్చిన దీపక్‌రావును సైబరాబాద్ పోలీసులు పక్కా సమాచారం ఆధారంగా అరెస్టు చేయడం తెలిసిందే. అనంతరం ఈ కేసును ఎన్ఐఎకు బదిలీ చేశారు. కెపిహెచ్‌బి లో దీనిపై కేసు నమోదు కాగా అనంతరం ఈ కేసును ఎన్ఐఎ తన పరిధిలోకి తీసుకుని విచారణ చేబట్టింది. అప్పట్లో దీపక్‌రావు వద్ద నకిలీ ఆధార్ కార్డులు, లాప్‌టా ప్‌తో పాటు కొంత నగదును జప్తు చేశారు. యువకులను మావోయిస్టు పార్టీలో చేర్పిస్తున్నట్లు దీపక్‌రావుపై ఎన్ఐఎ అ భియోగాలు మోపింది. ఉగ్రవాద కార్యకలాపాలకు నిధులు సమకూరుస్తున్నట్లు కూడా అందులో పేర్కొంది. దీంతో పాటు పశ్చిమ కనుమల ప్రత్యేక జోనల్ కమిటీ కోసం దీపక్ రావు ప్రత్యేకంగా ఉగ్రవాద శిబిరాలను ని ర్వహించినట్లు ఎన్ఐఎ పేర్కొంది. తమిళనాడు, కేరళ, కర్నాటక ట్రై జంక్షన్‌గా పేరొందిన పశ్చిమ ఘాట్ స్పెషల్ జోన్ కమిటీకి దీపక్‌రావు కార్యదర్శిగా వున్నారు. గతంలో రెండుసార్లు ఈయన అరెస్టవగా అనంతరం బెయిలుపై విడుదలయ్యారు. చాలా కాలం పాటు మహారాష్ట్రలో పనిచేసిన దీపక్‌రావు 2020 నుంచి పశ్చిమ ఘాట్ కార్యకలాపాలకు నాయకత్వం వహిస్తున్నారు.




## నేరుగా ఫైనల్స్‌కు చేరిన ఢిల్లీకేపిటల్స్
### ఏడు వికెట్ల తేడాతో గుజరాత్ ఓటమి

**న్యూఢిల్లీ, మార్చి 13:** మహిళల ప్రీమియర్‌లీగ్‌లో ఢిల్లీకేపిటల్స్‌కు ఎదురులేకుండా ఉంది. సీజన్‌లో గుజరాత్ టైటాన్స్‌తోముగిసిన చివరి లీగ్‌మ్యాచ్‌లో ఆ జట్టును చిత్తుగా ఓడించింది. గుజరాత్ నిర్దేశించిన 127 పరుగుల ఛేదనను ఢిల్లీ 13 ఓవర్లలోనే ఛేదించింది షెఫాలివర్మ 37 బంతుల్లో 71 పరుగులుచేసి దంచికొట్టడంతో ఢిల్లీ సులువుగా విజయం సాధించింది. ఏడుఫోర్లు, ఐదు సిక్స్‌లు బాదిన షెఫాలి తన సత్తాను మరోసారి చాటిచెప్పింది. అంతకుముందు బ్యాటింగ్‌చేసిన గుజరాత్ జట్టు 126 పరుగులకే పరిమితం అయిందిజ. స్వల్ప ఛేదనలో ఢిల్లీ ఎప్పటిలాగే మెరుపు ఆరంభం దక్కించుకుంది. మూడు ఓవర్లలోనే ఆ జట్టు 30 పరుగులకు చేరుకుంది. కెప్టెన్‌మెగ్‌లానింగ్ 10 బంతుల్లో 18 పరుగులుచేసింది షెఫాలీ వర్మ మెక్‌లానింగ్‌లు ఇద్దరూ ధాటిగా ఆడారు. లానింగ్ క్రీజును డీడాక వచ్చిన ఆలీస్ క్యాప్సీ డకౌట్ అయింది. కానీ షెఫాలీ జెమీమా రోడ్రిగ్స్‌లు దంచికొట్టడంతో ఢిల్లీ ఈజీ విక్టరీ నమోదుచేసింది. చివరిలో విజయానికి రెండు పరుగులముందు షెఫాలీ ఔట్ అయినా రోడ్రిగ్స్ బౌండరీతో ఢిల్లీవిజయాన్ని నమోదుచేసింది. ఈ విజయంతో ఢిల్లీనేరుగా ఫైనల్‌కు క్వాలిఫై అయింది. గత సీజన్‌లోకూడా ఢిల్లీనేరుగా ఫైనల్ ఆడింది. ఢిల్లీఫైనల్‌కు చేరడంతో ఎలిమినేటర్ మ్యాచ్‌లోముంబయి ఇండియన్స్ ఆర్సీబీలు తలపడనున్నాయి. ఈనెల 15న ఎలిమినేటర్ మ్యాచ్ జరగాల్సి ఉంది. ఈమ్యాచ్‌లో జట్టు మార్చి 17న ఢిల్లీకేపిటల్స్‌తో ఫైనల్ ఆడుతుంది. గతసీజన్‌లో ఢిల్లీముంబై ఫైనల్ ఆడగా హర్మన్‌ప్రీత్‌కౌర్ కెప్టెన్సీలోని ముంబయి కప్ గెలిచింది.

## అమెరికాలో రెండు జెట్‌స్కీలు ఢీ: తెలంగాణ వాసి మృతి!



**వాషింగ్టన్, మార్చి 13:** అమెరికాలో జరిగిన ఓ ప్రమాదంలో తెలంగాణ వాసి మృతి చెందాడు. మృతుడిని వెంకటరమణ పిట్టల(27)గా గుర్తించారు. అతడు ఇండియానా పోలీస్‌లోని పర్డ్యూ యూనివర్శిటీలో హెల్త్ ఇన్ఫర్మాటిక్స్‌లో మాస్టర్స్ డిగ్రీ చేస్తున్నారు. స్థానిక మీడియా కథనం ప్రకారం మార్చి 9న విస్టిరియా ద్వీపం వద్ద ఈ ప్రమాదం జరిగింది. వెంకట రమణ యమహా పర్సనల్ వాటర్‌క్రాఫ్ట్ (జెట్‌స్కీ)ను అద్దెకు తీసుకొన్నాడు. ఆ తర్వాత అక్కడి ఫ్లోటింగ్ ప్లేగ్రౌండ్‌లో వాడాడు. అదే సమయంలో మరో జెట్‌స్కీ వేగంగా ఢీకొనడంతో వెంకటరమణ ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటనలో రెండో జెట్‌స్కీ నడుపుతున్నది 14 యేళ్ల బాలుడుగా గుర్తించారు. అతడుప్రమాదం నుంచి బయటపడ్డాడు. మృతుడు రమణది తెలంగాణలోని కాజీపేట్ ప్రాంతం. మరో రెండు నెలలు ఉంటే అతడి చదువు పూర్తయ్యేది. అతడు ఆంధ్రప్రదేశ్‌లోని ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ నుంచి ఫిజియో థెరఫీ పూర్తి చేశాడు. భౌతికకాయాన్ని భారత్‌కు తరలించేం దుకు ఏర్పాట్లు జరుగు తున్నాయి. ఈ యేడాది ఇప్పటి వరకు వివిధ కారణాలతో కనీసం ఎనిమిది మంది భారతీయ మూలాలున్న విద్యార్థులు అమెరికాలో ప్రాణాలు కోల్పోయారు.

## పాట్నా సివిల్ కోర్టు వద్ద పేలుడు, న్యాయవాది సహా ఇద్దరు మృతి!



**పాట్నా, మార్చి13:** బీహార్‌లోని పాట్నా సివిల్ కోర్టు వద్ద ట్రాన్స్‌ఫార్మర్ పేలడంతో ఇద్దరు మరణించారు. వీరిలో ఒకరు లాయర్ కూడా ఉన్నారు. మరో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. బుధవారం మధ్యాహ్నం ఈ ఘటన వెలుగు చూసింది. సివిల్ కోర్టు కాంప్లెక్స్ వద్ద ఇటీవల ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేశారు. ఆకస్మికంగా ఒకసారిగా ప్రమాదవశాత్తు ట్రాన్స్‌ఫార్మర్ పేలుడు సంభవించడంతో భారీగా మంటలు చెలరేగాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని మంటలు అదుపులోకి తీసుకువచ్చారు. సివిల్ కోర్టు కాంప్లెక్స్‌లోని గేట్ నంబర్ వన్ సమీపంలోఈ ఘటన జరిగింది. ఈ ప్రమాదంలో ఓ న్యాయవాదితోపాటు మరో వ్యక్తి ప్రాణాలు కోల్పోయారు. నలుగురు తీవ్రంగా గాయపడగా, వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. న్యాయవాదిని దేవేంద్ర ప్రసాద్‌గా గుర్తించారు. ఈ ఘటన స్థానికంగా కలకలం సృష్టించింది. ప్రమాదంపై న్యాయవాదులు ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం పోలీసులు రంగంలోకి దిగి న్యాయవాదులను శాంతింప జేశారు. ప్రమాదంలో భారీగా నష్టం జరిగినట్లు తెలుస్తోంది.

# రాబడి రూ.1.78 లక్షల కోట్లు

### బడ్జెట్ లక్ష్యాల్లో 68.4 శాతం నమోదు
### మొత్తం ఖర్చు రూ.1.72 లక్షల కోట్లు
### రూ.40,852 కోట్లతో లక్ష్యాన్ని మించిన అప్పులు
### 2023-24లో 10 నెలలకు తేలిన లావాదేవీలు

**హైదరాబాద్, మార్చి 13, ప్రభాతవార్త:** ప్రస్తుత 2023-24 ఆర్థిక సంవత్సరంలో తెలంగాణ రాష్ట్ర ఖజానా కు రూ.1,77,742 కోట్ల మేర ఆదాయం సమకూరింది. వార్షిక అంచనా బడ్జెట్ పేర్కొన్న రూ.2,59,861 కోట్లలో ఇది 68.4 శాతంగా నమోదైంది. ఇందులో పన్నుల రూపంలో రూ.1.10 లక్షల కోట్లకు పైగా రాబడులు సమకూరాయి. వార్షిక అంచనాల్లో ఇది 72 శాతానికి పైగా ఉంది. పన్నేతర ఆదాయం నిర్దేశిత లక్ష్యంలో 90 శాతాన్ని అధిగమించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం జనవరి చివరి వరకూ రాష్ట్ర ఆదాయ, వ్యయాల వివరాలను ఆర్థిక శాఖ, ఎజి అధికారులు తాజాగా లెక్కలు తేల్చారు. ఇదే సమయంలో జనవరి నెలాఖరు వరకూ ప్రభుత్వం చేసిన మొత్తం ఖర్చునరూ.1,72,121 కోట్లు ఉంది. బడ్జెట్ అంచనా అయిన రూ.2,49,209 కోట్ల 69.07 శాతంగా ఉంది. మరోపక్క బడ్జెట్‌లో ప్రతిపాదించిన దాని కంటే మించి అప్పులు చేసింది. ఆర్థిక సంవత్సరం మొత్తం 12 నెలలకు గాను రూ.38,234 కోట్ల మేర అప్పులు చేయాలని ప్రతిపాదించగా, జనవరి నాటికే రూ.2 వేల కోట్ల మేర అదనంగా మొత్తం రూ.40,852 కోట్లు చేసింది. ఇక ఈ ఏడాది రెవెన్యూ రాబడుల మొత్తం రూ.2,16,566 కోట్లుగా ఉంటాయని అంచనాకు పది నెలల్లో 63.2 శాతం మేర రూ.1,36,859 కోట్లు సమకూరింది. పన్నుల అంచనా ఆదాయం రూ.1,52,499 కోట్లలో 72.42 శాతం మేర రూ.1,10,442 కోట్లు వచ్చాయి. ఇందులో ఎక్సైజ్ పన్నుల్లో 90 శాతం దాటి రూ.17,964 కోట్లు జమ అయింది. జీఎస్టీ ద్వారా రూ.37,995 కోట్లు, స్టాంపులు, రిజిస్ట్రేషన్ల ద్వారా రూ.11,698 కోట్లు, అమ్మకం పన్ను రూ.24,915 కోట్లు చొప్పున ఖజానాకు చేరాయి. అలాగే కేంద్ర పన్నుల్లో వాటా రూ.11, 290 కోట్లు, ఇతర పన్నుల కింద రూ.6,577 కోట్లు వచ్చాయి. కాగా, పన్నేతర ఆదాయం రూ.22,808 కోట్లకు గాను 90.2 శాతం మేర రూ.20,572 కోట్లు జమ అయ్యాయి. అలాగే కేంద్రం నుండి గ్రాంట్లుగా రూ.41,259 కోట్ల అంచనాలకు 14.17 శాతం మేర రూ.5,844 కోట్లు సమకూరాయి. ఇక ప్రభుత్వం చేసిన మొత్తం ఖర్చు రూ.1,72,121 కోట్లలో రెవెన్యూ వ్యయం రూ.1,38,129 కోట్ల అంచనాకు 65.25 శాతం, మూలధన వ్యయం రూ.33,991 కోట్ల 90.58 శాతంగా ఉంది. జనవరి నెలాఖరు వరకూ అప్పుల వడ్డీ చెల్లింపుల కోసం ప్రభుత్వం చేసిన ఖర్చు రూ.19,102 కోట్లు కాగా, వేతనాలపై రూ.32,650 కోట్లు, పెన్షన్లకు రూ.14,012 కోట్లు, రాయితీల కోసం రూ.7,621 కోట్ల చొప్పున వ్యయం చేసింది.

# నేడు ఎపిలో టిడిపి రెండో జాబితా

### మరో పదేళ్లు కేంద్రంలో బిజెపి అధికారం ఖాయం
### టిడిపి అధ్యక్షుడు చంద్రబాబు వ్యాఖ్య



**అమరావతి, మార్చి 13, ప్రభాతవార్త ప్రతినిధి:** రానున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించిన టిడిపి అభ్యర్థుల రెండో జాబితాను గురువారం విడుదల చేయనున్నట్టు టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు ప్రకటిం చారు. గురువారం సాయంత్రానికి తమ పార్టీ నుంచిపోటీచేసే అభ్యర్థుల రెండో జాబితాను ప్రకటిస్తామని బాబు వెల్లడించారు. అదేవిధంగా వీలైనంత వరకు ఎంపి స్థానాలనుంచి పోటీ చేసే అభ్యర్థుల జాబితాను కూడ వెల్లడించనున్నట్టు ఆయన తెలిపారు. ఇదిలా ఉండగా, టిడిపి రెండో జాబితాలో ఎవరెవరికి చోటు దక్కుతుందో అనేది రాష్ట్రవ్యాప్తంగా ఆసక్తికరంగా మారింది.. రానున్న ఎన్నికల్లో టిడిపి జనసేన, బిజెపితో కలిసి పోటీ చేయనుందనే విషయం తెలిసిందే. ఇప్పటికే టిడిపి విడుదల చేసిన జాబితాల్లో 94 మంది అభ్యర్థులను ప్రకటించింది.. కాగా బిజెపి, టిడిపి, జనసేన కూటమిలో ఎవరి జాబితాను వారు ప్రకటిస్తారని చంద్రబాబు పేర్కొన్నారు. కాగా తాజాగా టిడిపి అధినేత చంద్రబాబు మీడియా సమావేశంలో మాట్లాడుతూ, యువత భవిష్యత్ బాగుండాలంటే కూటమి ప్రభుత్వం ఏర్పాటుకావటం ఎంతో అవసరమని వ్యాఖ్యానించారు. ప్రజలు గెలవాలంటే, వైఎస్సార్సీ ఓడిపోవాల్సిందే అని అన్నారు. రాష్ట్ర హితం కోసమే పొత్తు పెట్టుకుని ఇచ్చి పుచ్చుకునే విధంగా వ్యవహరించినట్టు చంద్రబాబు పేర్కొన్నారు. మూడు పార్టీల్లో ఒకరు ఎక్కు వైనా, మరొకరు తక్కువకాదని అన్నారు. సీట్లు రానివారు ఆశావహులు నిరాశచెందకుండా పొత్తు ధర్మాన్ని పాటించి సహకరిం చాలనిఅన్నారు. కష్టపడిన అందరికీ న్యాయం చేస్తామని, టిడిపికి ఎన్డీఏలో భాగస్వామిగా ఉండటం ఈ నాటిది కాదన్నారు. కేంద్రంలో పదేళ్లు అధికారంలో ఉన్న బిజెపి మళ్లీ అధికారం లోకి వస్తుందని చంద్రబాబు అన్నారు. వైఎస్సార్సీ విముక్త ఆంధ్రప్రదేశ్ ఏర్పాడాలనే లక్ష్యంకోసం పవన్‌కల్యాణ్ నిలబడ్డారన్నారు. ప్రజల కోసం, రాష్ట్ర భవిష్యత్ కోసం అంతా రాజీపడ్డామని చంద్రబాబు పేర్కొంటూ, ఇది సమాజ హితం తప్పస్వార్ధం కోసం కాదని అన్నారు. కలిసి నూతన ఒరవడిని సృష్టించాలనే పొత్తు పెట్టుకున్నామని చంద్రబాబు పునరుద్ఘాటించారు.

ఇదిలా ఉండగా, తమ తొలి జాబితాలో 94 మంది అభ్యర్థులను ప్రకటించటం జరిగిందన్నారు. టిడిపి, బిజెపి, జనసేన పొత్తులో భాగంగా సీట్లు సర్దుబాటు ఇప్పటికే పూర్తిస్థాయిలో కొలిక్కి వచ్చిందని తెలిపారు. బిజెపికి 10 అసెంబ్లీ, 6 లోక్‌సభ, జనసేన పార్టీకి 2 పార్లమెంట్, 21 అసెంబ్లీ స్థానాలు ఖరారయ్యాయని తెలిపారు. కాగా, సుమారు 50 అసెంబ్లీ, 17 లోక్‌సభ స్థానాలకు టిడిపి తమ అభ్యర్థులను ప్రకటించనుంది.

## నవాల్ని అధికార ప్రతినిధిపై లిథువేనియాలో దాడి

**తాల్లిన్(లిథువేనియా), మార్చి 13:** రష్యా దివంగత ప్రతిపక్ష నేత అలెక్సీ నవాల్ని ప్రధాన అనుచరుడు ముఖ్య వ్యూహకర్తపై లిథువేనియా రాజధానిలోనే ఆయన ఇంట్లో ఉన్న సమయంలో దాడి జరిగింది. కిరా యార్మిష్ నవాల్నికి అధికారప్రతినిది దాడి వివరాలుప్రకటించారు. దాడిచేసిన ఆగంతకుడు లియోనిడ్ వోల్కోవ్ కారు అద్దాలను పగులకొట్టారు. తన కళ్లల్లోకి టియర్‌గ్యాస్‌ను స్ప్రేచేసారని ఆరోపించారు. గ్యాస్‌ను స్ప్రేచేయడంతోపాటు వెంటనే ఆతడిని పిడిగుద్దులతో హింసించడం ప్రారంభించాడని, సుత్తి ఆతని చేతిలో ఉందని అన్నారు. వోల్కోవ్ ఆ తర్వాత ఆసుపత్రికి తరలించి చికిత్స జరిపినట్లు నవాల్ని సన్నిహితుడు ఇవాన్ ఝుదనోవ్ తెలిపారు. నవాల్ని చనిపోయిన నెల రోజుల తర్వాత లిథువేనియా రాజధాని విల్నియస్‌లో ఈ దాడిజరిగింది.

## తీవ్ర ఆర్థిక సంక్షోభంలో పాకిస్థాన్
### జీతం తీసుకోరాదని అధ్యక్షుడు జర్దారీ నిర్ణయం!



**ఇస్లామాబాద్, మార్చి 13:** పొరుగు దేశం పాకిస్థాన్ గత కొన్ని రోజులుగా తీవ్ర ఆర్థికసంక్షోభంతో కొట్టు మిట్టాడుతున్న విషం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆ దేశ అధ్యక్షుడు అసిఫ్ అలీ జర్దారీ ఓ త్యాగానికి సిద్ధపడ్డారు. ఈ పదవీకాలంలో జీతం తీసుకోకూడదని నిర్ణయించారు. ఈ మేరకు ఆ ధేశ అధ్యక్ష కార్యాలయం వేదికగా ప్రకటించింది. దేశానికి సహాయం చేయడానికి అధ్యక్షుడు జర్దారీ తన పదవి కాలంలో ఎలాంటి జీతం తీసుకోరు. ఆర్థిక నిర్వహణ, జాతీయ ఆదాయం పై తన జీతం భారం పడకూడదన్న ఉద్దేశంతోనే అధ్యక్షుడు ఈనిర్ణయం తీసుకున్నారు. తన వేతనాన్ని వదులుకున్నారు' అని తెలిపింది. అదే విధంగా పాక్ ఇంటీరియర్ మంత్రి మొహసిన్ నక్వీ కూడా ఇదే నిర్ణయం తీసుకున్నారు. ఈసారి పదవీకాలంలో జీతాన్ని తీసుకోరాదని నిర్ణయంచుకున్నట్లు తెలిపారు. ఇది సవాళ్లతో కూడిన సమయమని, వీలైనన్నీ మార్గాల్లో దేశానికి అండగా ఉండి సేవచేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ఇది సవాళ్లతో కూడిన సమయమని, వీలైనన్ని మార్గాల్లో దేశానికి అండగాఉండి సేవ చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ఇందు లో భాగం గానే జీతాన్ని వదులు కుంటున్నట్లు వెల్లడించారు. పాకిస్థాన్ 14వ అధ్య క్షుడిగా పాకిస్తాన్ పీపుల్స్ పార్టీ సహ ఛైర్మన్ అసిఫ్ అలీ జర్దారీ బాధ్యతలు చేపట్టిన విషయం తెలిసిందే. అధ్యక్ష పదవికి జరిగిన ఎన్నికల్లో జర్దారీ విజయం సాధించారు. పీపీపీ, పీఎంఎల్-ఎన్ మద్దతుతో పోటీ చేసిన ఆయన సున్నీ ఇత్తేహాద్ కౌన్సిల్ అభ్యర్థి మహమూద్ ఖాన్ అచక్ జాయ్ 75ను ఓడించారు.

ఈ ఎన్నికల్లో జర్దారీకి 255 ఓట్లు, మహమూద్‌కు 119 ఓట్లు లభించాయి. దీంతో తదుపరి పాక్ జర్దారీ దీంతో తదుపరి పాక్ అధ్యక్షుడిగా జర్దారీ బాధ్యతలు చేపట్టారు. ఇస్లామాబాద్‌లోని అధ్యక్ష భవనంలో ఈ కార్యక్రమంలో ఆయన దేశయక్షపదవిని చేపట్టారు.

## రజాకార్‌పై దాఖలైన పిటీషన్‌ను కొట్టేసిన హైకోర్టు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మార్చి13:** రజాకార్ సినిమా ప్రదర్శన విడుదల కాకుండా చూడాలంటూ దాఖలైన పిటీషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. ఓ వర్గాన్ని కించపరిచేలా ఉందంటూ అసోసియేషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ సివిల్ రైట్స్ పిటీషన్ దాఖలు చేసింది. ప్రదర్శనను నిలిపివేయాలంటూ పిటీసనర్ ధర్మాసనాన్ని కోరారు. సినిమాపై అభ్యంతరం ఉంటే నిపుణుల కమిటీకి కేంద్రానికి ఫిర్యాదు చేయాలని పిటీషనర్‌కు హైకోర్టు సూచించింది. సినిమాటోగ్రఫీ చట్టం ప్రకారం ప్రత్యామ్నాయం ఉందంటూ పిటీషన్‌పై విచారణను హైకోర్టు ముగించింది.

### పాఠశాల నిర్వహణ బాధ్యతను స్వయం సహాయక సంఘాలకు అప్పగిస్తూ జీవో జారీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మార్చి13:** తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ బాధ్యతను స్వయం సహాయక సంఘాలకు(ఎస్‌హెచ్‌జి) అప్పగిస్తూ బుధవారం జీవోను జారీ చేసింది. పాఠశాల స్థాయిలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను వేయాలని అందులో పేర్కొంది. ఈ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలే... అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రాథమిక మౌలిక సదుపాయాలకు సంబంధించిన పనులను అమలు చేయడం, పర్యవేక్షించడం, బలోపేతం చేయడం, నిర్వహణ, విద్యార్థులకు పాఠశాలలు యూనిఫామ్‌లు, మధ్యాహ్న భోజనం వంటివి అందించడంతో పాటు అన్ని ప్రభుత్వ పారిశుద్ధ్య పనులను పర్యవేక్షిస్తాయి.

## బిఎస్పీ-బిఆర్ఎస్ పొత్తులపై చర్చలు సఫలీకృతం
### కెసిఆర్‌తో బిఎస్పీ నేతలు రాంజీగౌతమ్, ఆర్ఎస్పీ భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మార్చి13:** బిఎస్పీ రాజ్యసభ సభ్యుడు, పార్టీ కేంద్ర సమన్వయకర్త రాంజీ గౌతమ్, బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ బుధవారం సాయంత్రం బిఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావుతో ఆయన నివాసంలో భేటీ అయ్యారు. బిఎస్పీ, బిఆర్ఎస్ పొత్తులపై చర్చలు చేశారు. సమావేశం అనంతరం ఇరు పార్టీల మధ్య సయోధ్య కుదిరిందని బిఎస్పీ పోటీ చేసే స్థానాలపై త్వరలో వెల్లడిస్తామని ప్రవీణ్‌కుమార్ వెల్లడించారు.

# తెలంగాణలో ప్రమాదకరంగా బిపి, షుగర్

### 33 జిల్లాల్లో ఆరోగ్య శాఖ స్క్రీనింగ్
### వైద్య చికిత్స తీసుకుంటున్నది కేవలం 46 శాతమే
### తగ్గిన శారీరక శ్రమ, జీవన విధానమే కారణం
### ఆరోగ్యంపై అవగాహన ఉండాలంటున్న వైద్యులు

**హైదరాబాద్, మార్చి 13, ప్రభాతవార్త :** తెలంగాణలో బీపీ, షుగర్ వ్యాధులు ప్రమాదకరంగా విస్తరిస్తున్నాయి. లైఫ్ స్టైల్ డిసీజెస్‌గా పేర్కొనే ఈ వ్యాధులపై రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ 33 జిల్లాలలో ఇటీవల స్క్రీనింగ్ నిర్వహించింది. 30 ఏళ్లు, ఆ పై వయసు పైబడిన వారికి నిర్వహించిన పరీక్షలలో 12 శాతం మందికి బిపి, 6.6 శాతం మందికి షుగర్ ఉన్నట్లు వెల్లడైంది. రాష్ట్రంలో 1.82 కోట్ల మందిని స్క్రీనింగ్ చేయాలని టార్గెట్‌గా నిర్ణయించుకోగా, ఇప్పటి వరకు 1,51,23,906 మందికి టెస్టులు నిర్వహించారు. ఈ పరీక్షలలో 19,21,965 మందికి బిపి, 9,98,464 మందికి షుగర్ ఉన్నట్లుగా గుర్తించారు. కాగా, బిపి, షుగర్ ఉన్నట్లు తేలిన వారిలో కేవలం 40 శాతం మంది మాత్రమే వైద్య చికిత్సలు తీసుకుంటున్నట్లు స్క్రీనింగ్‌లో గుర్తించారు. మిగిలిన 60 శాతంలో సగం మందికి తమకు బీపీ, షుగర్ ఉన్నట్టే తెలియదనీ, తెలిసినా ట్రీట్‌మెంట్ తీసుకోవడం లేదని తేలింది. ఇందుకు అనేక కారణాలు ఉన్నాయి. ప్రభుత్వం అందరికీ ఒకే రకమైన మెడిసిన్ ఇవ్వడం, రోగానికి తగ్గట్లుగా ఎప్పటికప్పుడు మార్పులు చేయకపోవడం ప్రధాన కారణాలుగా వైద్యులు చెబుతున్నారు. అలాగే, గుండె, కిడ్నీ జబ్బులు, సీవోపీడీ, క్యాన్సర్ కేసులు కూడా రాష్ట్రంలో విపరీతంగా పెరుగుతున్నాయి. సమయానికి ఆహారం తీసుకోకపోవడం, ఇన్‌స్టంట్ పేరిట ఉప్పు, ఇతర రసాయనాలు కలిపిన ప్యాకేజ్డ్ ఫుడ్, జంక్ ఫుడ్, గాలి కాలుష్యం, పంటల్లో పురుగు మందుల వాడకం, వ్యాయామం చేయకపోవడం వంటి అనేక కారణాలు ఉన్నాయని వైద్యులు పేర్కొంటున్నారు. ఇదిలా ఉండగా, జీవన శైలి వ్యాధుల నుంచి ప్రజలను కాపాడాలంటే ఇప్పుడున్న పరిస్థితుల్లో మార్పులు రావాలనీ, పార్కుల సంఖ్య పెంచి స్వచ్ఛమైన గాలిని పీల్చుకునే అవకాశం ఇవ్వాలని సూచిస్తున్నారు. సాధ్యమైనంత మేరకు కల్తీ కాని ఆహారం, పాలు, ఇతర ఆహార పదార్థాలకు దూరంగా ఉండాలని పేర్కొంటున్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో పర్సనల్ లైఫ్ బాగా తగ్గిపోయిందనీ, 8 గంటల పని విధానం అమలు కాకపోవడం, శారీరక శ్రమ బాగా తగ్గిపోవడం చాలా మంది యువతకు బిపి, షుగర్ వ్యాధులు రావడానికి కారణమని స్పష్టం చేస్తున్నారు. ఈ వ్యాధులు దరి చేరకుండా ఉండాలంటే పని గంటల రూల్స్ కచ్చితంగా పాటించాలనీ, పని వాతావరణం మారాలనీ, ఎవరికి వారు తమ ఆరోగ్యంపై అవగాహన కలిగి ఉండాలనీ, తప్పనిసరిగా వ్యాయామం చేయాలని సూచిస్తున్నారు.



యాంకర్‌గా పనిచేస్తోంది. పిల్లల బాధ్యతలు తీరాక నాకు చాలా ఖాళీ సమయం దొరికింది. ఈ సమయంలో సమాజానికి ఏదైనా మంచి చేయాలనిపించింది.

**ఏం చేయాలా..** అని ఆలోచిస్తున్న సమయంలో ఒకరోజు టివిలో 'గ్రాండ్ మదర్స్ కిచెన్' గురించి చూశాను. అప్పుడే నాకు కూడా ఆకలితో అలమటించే వారికి అన్నం పెట్టాలన్న ఆలోచన వచ్చింది. మా ఆయనకు చెప్పాను. దానికి ఆయన ఒప్పుకున్నారు. వెంటనే ఇంట్లో భోజనం తయారు చేసి కారులో పెట్టుకుని రోడ్డుమీదకు ఆకలితో ఉన్న వారు కనిపిస్తే వారికి భోజనం పార్శిల్ ఇచ్చేదాన్ని.

రూపాయలకు విక్రయిస్తున్నాం. మా భోజనం తినేవారి సంఖ్య పెరగడం.. 'భోజనం బావుంది, కానీ స్వీట్ ఉంటే బావుంటుంది అని కస్టమర్లు చెప్పడంతో తొలుత హల్వా పెట్టడం మొదలుపెట్టాము. ఇప్పుడు రసగుల్లా కూడా పెడుతున్నాం.

**ఆకలి తిరడానికి మాత్రమే..**

ఉత్కర్షిణి కిచెన్‌లో తయారైన భోజనానికి ఎలాంటి నిబంధనలు లేవు. నిరుపేదల నుంచి ఎవరైనా తినవచ్చు. మా భోజనం తినేవారిలో పారిశుధ్యకార్మికులు, రిక్షా నడిపేవాళ్లు, నర్సులు, డాక్టర్లు, విద్యార్థులు ఉన్నారు. వీరిలో ఎవరికి ఆకలి వేసినా తిని

# వేలాదిమందికి అమ్మగా మారింది..

వాళ్లు తిన్న తరవాత చెప్పే కృతజ్ఞతలతో నాకు కడుపు నిండిపోయేది. అలాగే ఉదయాన్నే పాతిక లీటర్ల గంజి తయారు చేసి వీధికుక్కలకు పోసేదాన్ని. ఆ తరువాత 'ఉత్కర్షిణి' పేరిట కిచెన్‌ను ఏర్పాటు చేశాను. ప్రస్తుతం ఈ ఉత్కర్షిణి వేల మంది ఆకలి తీరుస్తోంది.

**రోజుకోమెను...** కిచెన్‌లో ఎంతో పరిశుభ్రంగా భోజనం వండిస్తాను. తయారీ అంతా నా పర్యవేక్షణలో జరుగుతుంది. రోజుకొక మెను పెడుతున్నాను. ఒక రోజు పప్పు, కూరలు, అన్నం పెడితే.. మరుసటిరోజు రాజ్మా, అన్నం, ఇంకోరోజు పూరీ, కూరలతో వడిస్తున్నాం. పుప్పు, అన్నం అయితే ప్లేటు ఐదు రూపాయలకు, రసగుల్లా, హల్వా పూరీ ఉన్న రోజు ప్లేటు ఇరవై

వెళ్లాల్సిందే తప్ప.. ఇంటికి ప్యాక్ చేసి ఇవ్వడం లేదు. ఆసుపత్రికి వచ్చే రోగులు మందులు వేసుకునే ముందు ఏదైనా తినాలని చెప్పి సమోసా, బిస్కెట్లు తింటుంటారు. ఇవి ఆరోగ్యానికి మంచిది కాదు. అందుకే వీరు సైతం తినేలా మా కిచెన్ ఆహార పదార్థాలు అందిస్తోంది.

**అలా వందలమందికి....**

నేను పెడుతోన్న భోజనానికి డిమాండ్ పెరగడంతో వంటవాళ్లను పెట్టుకుని వండించడం మొదలుపెట్టాను. ప్రస్తుతం ఆసుపత్రి, దానిపక్కన స్టూడెంట్ క్యాంపస్ ఉంది. అక్కడ భోజనం ప్లేటు ఐదు రూపాయలకు ఇస్తున్నాను. చాలామంది విద్యార్థులు వచ్చి తింటున్నారు. అలా నా దగ్గర భోజనం చేయడానికి వచ్చేవారు నన్ను 'అమ్మ లేదా మా' అని పిలుస్తుంటే ఎంతో సంతోషంగా ఉంది. ప్రస్తుతం మా ఉత్కర్షిణి కిచెన్ కుటుంబం రోజురోజుకి పెరిగిపోతోంది. అందుకే త్వరలో భోపాల్‌లోని ఇతర ప్రాంతాలకు కూడా నా సేవలను విస్తరించబోతున్నాను. మరింత మంది ఆకలి తీర్చడమే నా లక్ష్యం అని చెప్పింది బిందు రమాకాంత్ ఘట్‌పాండే.



**ప్రేమను పంచడంలో అమ్మ తర్వాతే ఎవరైనా! కొంతమంది తల్లులు తమ పిల్లల్లాగే.. ఇతరులను సైతం ప్రేమగా చూసుకుంటుంటారు. కడుపున జన్మించక పోయినప్పటికీ ఆ తల్లి చూపే ప్రేమాభిమానాలకు అమ్మ అని ఆప్యాయంగా పిలుస్తుంటారు. ఈ కోవకు చెందిన వారే బిందు రమాకాంత్ ఘట్ పాండే. బిందుని తన పిల్లలేగాక, వేలాదిమంది 'అమ్మ' అని అప్యాయంగా పిలుస్తున్నారు. ఆకలితో అలమటిస్తున్న వారికి కడుపునిండా భోజనం పెడుతూ ఎందరికో అమ్మగా మారింది బిందు రమాకాంత్ ఘట్‌పాండే. అంతమందికి అమ్మగా మారిన బిందు గురించి ఆమె మాటల్లోనే..**

రాజస్థాన్‌లోని ఝుంఝునులో పుట్టాను. ముగ్గురు అక్కచెల్లెళ్లు, నలుగురు అన్నదమ్ములు ఉన్న పెద్ద కుటుంబం మాది. నాన్న అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌గా పనిచేసేవారు. ఉద్యోగరీత్యా ప్రతి రెండేళ్లకోసారి నాన్నకు బదిలీలు జరిగేవి. దీంతో చాలా భాషలు పరిచయం అయ్యాయి. పంజాబీ, హిందీ, బెంగాలీ, మరాఠీ భాషలు చక్కగా మాట్లాడగలను. నా పెళ్లి అయిన తరువాత మా ఆయనతో కలిసి భోపాల్‌లో స్థిరపడ్డాను. నాకు ఇద్దరు పిల్లలు. మా అబ్బాయి కోల్‌కతా ఐఐఎమ్ టాపర్. అమ్మాయి దుబాయ్‌లో రేడియో జాకీ.

# ఫేషియల్ తర్వాత ఇలా వద్దు..



**శుభకార్యాల సందడి మొదలైపోయింది. మరి వేడుకల్లో మెరిసిపోవాలంటే ముఖానికి ఫేసియల్ చేయాంచాల్సిందే అంటారా? అయితే, తరవాత కొన్ని జాగ్రత్తలు తీసుకోకపోతే మాత్రం అసలుకే మోసం వస్తుంది. అలా కాకుండా ఉండాలంటే..**

- పార్టీకి వెళ్లాలనే తొందరలో ఫేషియల్ చేయించుకున్న వెంటనే కొంతమంది మేకప్ వేస్తుంటారు. ఆ కాస్మెటిక్స్ చర్మం రంధ్రాల్లోకి వెళ్లి మొటిమలు రావడానికి కారణమవుతాయి. ఫేషియల్ చేయించుకున్నాక చర్మం సున్నితంగా ఉంటుంది కాబట్టి తేమను తిరిగి పొందడానికి మాయిశ్చరైజర్ రాసుకుంటే మంచిది.
- ఫేషియల్ తరవాత స్కార్ఫ్ లేకుండా బయటకు వస్తే అతినీలలోహిత కిరణాల వల్ల చర్మంపై నల్లటి మచ్చలు ఏర్పడుతుంటాయి. అందుకే ముఖానికి సన్‌స్క్రీన్ రాయడం మర్చిపోకూడదు.
- చేతులతో ముఖాన్ని తాకే అలవాటు చాలామందిలో ఉంటుంది. ఫేషియల్ తరవాత ఇలా చేస్తే చేతులకు ఉన్న బ్యాక్టీరియా చర్మంపైకి చేరి మొటిమలు, మచ్చలకు కారణమవుతుంది. ముఖంపై ఉన్న దుమ్మూధూళిని తొలగించడానికి క్లెన్సర్ వాడాలి. అంతేకాదు, నీటిని ఎక్కువగా తీసుకుంటూ చర్మాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచాలి. ముఖం తేమగా ఉండడమే కాదు, మృదువుగానూ మారుతుంది.

# సొరకాయ చపాతీలు


ఆలూ చపాతీ, మేతీ చపాతీ పాలక్ చపాతీ, ఇలా చాలా రకాలుగా రుచకరమ చపాతీలను చేసుకోవచ్చు. కానీ చపాతీలు చేయాలంటే.. మెత్తగా వస్తాయో రావోనని చాలామందికి భయం. పిండి సరిగ్గా కలపకపోయినా, ఇంగ్రీడియంట్స్ సమపాళ్లలో పడకపోయినా, చపాతీలు మన మాట వినవు. మరి సొరకాయ చపాతీ ఎపుడైనా ట్రై చేశారా? మెత్తగా దూదుల్లాంటి సొరకాయ చపాతీ ఎలా చేయాలో చూద్దాం.

**కావలసినవి :** సొరకాయ తురుము–రెండు కప్పులు, పచ్చిమిర్చి తరుగు–టీ స్పూన్, గోధుమపిండి–రెండున్నర కప్పులు, గరం మసాలా–అరటీ స్పూన్, ఉప్పు–చిటికెడు, ఇంగువ–చిటికెడు, నూనె– రెండు టేబుల్ స్పూన్‌లు.



**తయారీ:** వెడల్పుగా ఉన్న పాత్రలో గోధుమపిండి, సొరకాయ తురుము, తరిగిన పచ్చిమిర్చి, గరం మసాలా పొడి, ఉప్పు, ఇంగువ వేసి కలపాలి. మొదట తేమ సరిపోదనిపించినప్పటికీ సొరకాయలో నీరు వదిలేకొద్దీ సరిపోతుంది. పది నిమిషాల సేపు పక్కన ఉంచితే నీరు బయటకు వస్తుంది. నీరు వదిలిన తర్వాత పిండిని కలిపి చూసుకుని అప్పటికీ పొడిగా అనిపిస్తే కొద్దిగా నీటిని చిలకరించుకుని మిశ్రమం మొత్తాన్ని చపాతీ పిండిలా చేసుకుని వస్త్రాన్ని కప్పి పావు గంట సేపు పక్కన ఉంచాలి. పిండిని పెద్ద నిమ్మకాయంత గోళీలు చేసుకుని చపాతీల్లా వత్తుకుని పెనం వేడి చేసి నూనె వేస్తూ చపాతీని రెండు వైపులా కాల్చాలి.


# చోకర్‌కి నెక్లెస్ జోడీ







పెళ్లో, పేరంటమో మెడ నిండుగా నగలు వేసుకుంటే ఆ అందమే వేరు. అందుకోసమే పొడవాటి హారానికి జతగా మెడ వరకూ మాత్రమే ఉండే నెక్లెస్సో, చోకరో పెట్టుకుని మురిసిపోతుంటాం. అయితే, ఎప్పుడూ ఒకటే శైలిని అనుసరిస్తామంటే ఎలా అనుకున్నారో ఏమో గానీ డిజైనర్లు.. దానికి భిన్నంగా ఇప్పుడు చోకర్‌కి నెక్లెస్‌ని జోడీగా సెట్ చేసి మగువల సోయగాన్ని రెట్టింపు చేస్తున్నారు. వీటిల్లో అచ్చంగా బంగారంతో చేసినవే కాదు, పోల్కీ కుందన్లూ, ముత్యాలూ, పచ్చలూ కలగలిపినవీ, టెంపుల్ డిజైన్లూ, నవరత్నాల సెట్లు.. ఒకటేమిటి ఎన్నెన్నో రకాలను మ్యాచ్ చేసి మెరిసిపోయేలా చేస్తున్నారు.చోకర్–నెక్లెస్ కలిపిన ఈ సెట్లు పెట్టుకోవడం వల్ల ఆధునికంగానే కాదు..అందంగానూ కనిపిస్తుండటంతో ఈతరం అమ్మాయిలూ వీటిని మెచ్చేస్తున్నారు. చీర, లెహెంగా,లాంగ్‌ఫ్రాక్ దేనిమీదకైనా చక్కగా అమరిపోతున్న వీటిని వేసుకుని సంబరపడిపోతున్నారు. వాటినోసారి మీరు చూస్తే.. మనసుపారేసుకోకుండా ఉండలేరు.









## చెలిచిట్కా

తలకే కాకుండా శరీరానికి కూడా నూనెను పట్టించి మర్ధన చేయడం వలన శరీరానికి చక్కని వ్యాయామం లభించి దేహపుష్టి కలుగుతుంది.

# తాజాదనం ఎక్కువసేపు..

ఎంత మదిదోచే పెర్‌ఫ్యూమ్ అయినా.. కాసే పటికే దాని ప్రభావం తగ్గిపోతుంది. అలా కాకుండా ఎక్కువసేపు పరిమళాలు వెద జల్లుతూ.. మిమ్మల్ని ఉత్సాహంగా ఉంచాలంటే..

**మెడ చుట్టూ :..** ఇక్కడ రక్తనాళాలు చర్మ ఉపరితలానికి దగ్గరగా ఉంటాయి. అందుకే మెడ దగ్గర స్ప్రే చేస్తే పరిమళం చక్కగా వ్యాపిస్తుంది. ఎక్కువ సేపు ఆ తాజాదనం నిలిచి ఉంటుంది. కానీ రాళ్లు పొదిగిన ఆభరణాలపై పడితే వాటి నాణ్యత దెబ్బతినే అవకాశం ఉంది.

**చెవుల వెనుక :** ఇక్కడ చర్మం చలా సున్నితంగా ఉంటుంది. సువాసన నిలిచి ఉండాలన్నా, వ్యాపించాలన్నా పరిమళాన్ని అక్కడ స్ప్రే చేయాలి. పార్టీలు, వేడుకలప్పుడు.. ఆత్మీయులతో కాస్త దగ్గరగా మసులు తుంటాం కాబట్టి ఈ విధంగా ప్రయత్నించి చూడండి. అలాగని అతిగా ఉపయోగించొద్దు.చర్మానికి హాని కలగొచ్చు. తలనొప్పి వంటి సమస్యలూ ఎదురవుతాయి.

**మణి కట్టు :** చర్మం సున్నితంగా ఉంటుందిక్కడ. ఇక్కడ పెర్‌ఫ్యూమ్ రాసి, రుద్దితే.. చేతి కదలికల వల్ల సువాసన వ్యాపిస్తుంది. రోజంతా తాజాగా ఉన్న భావన కలుగుతుంది.

**మోకాళ్ల వెనుక :** ఈ ప్రాంతంలో వెచ్చగా ఉంటుంది. ఇక్కడ పెర్‌ఫ్యూమ్ రాసి, రుద్దితే.. చేతి కదలికల వల్ల సువాసన వ్యాపిస్తుంది. రోజంతా తాజాగా ఉన్న భావన కలుగుతుంది.

**మోకాళ్ల వెనక :** ఈ ప్రాంతంలో వెచ్చగా ఉంటుంది. ఇక్కడ స్ప్రే చేస్తే సుమాసన చుట్టుపక్కలకు సులభంగా వ్యాపిస్తుంది.

## వ్యధ

# పరీక్షల ఫోబియాను జయించాలి..



**ఎన్.బి.సుధాకర్‌రెడ్డి**
**సైకాలజిస్టు**

**ప్రశ్న:** మా అమ్మాయి ఇంటర్ పరీక్షలు రాస్తోంది. తొలిరోజు పరీక్షల హాలులోకి వెళ్లగానే కళ్ళు తిరిగి పడిపోయింది వెంటనే అక్కడ సిబ్బంది ముఖం మీద నీళ్ళు చల్లి కూర్చోబెట్టి సేద తీర్చారు. కొంత సమయం గడిచిన తరువాత కోలుకున్నది. అన్ని ప్రశ్నలకు జవాబులు రాసినా పూర్తి స్థాయిలో సామర్యం చాటుకోలేకపోయింది. ఇంటికి వచ్చిన తరువాత చాలా దిగులుగా కనిపించింది. కొంత సేపటి తరువాత విపరీతంగా తలనొప్పి వచ్చింది. ఆ తరువాత వాంతి చేసుకున్నది. ఆ సమయంలో చేతులు చల్లబడ్డాయి. శరీరం అంతా చమట్లు పటాయి. శ్వాస తీసుకోవడం కష్టం అయింది. తరువాత డాక్టర్ వద్దకు తీసుకెళితే తలనొప్పి, వాంతులు తగ్గడానికి మందులు ఇచ్చారు. పరీక్షల భయం, ఒత్తిడి, నిద్రలేమి వల్ల ఇలా జరిగిందని చెప్పారు. మనసును ప్రశాంతంగా ఉంచుకోమని ఆత్మ విశ్వాసం పెంచుకోమని సలహా ఇచ్చారు. అయితే ఆమె భయం నుంచి బయటపడలేకపోతున్నాది. పరీక్షలు రాస్తున్నప్పటికీ పూర్తిస్థాయిలో సంతృప్తి వ్యక్తం చేయడం లేదు. ఆమె ఎలాగైనా డాక్టర్ కావాలన్నపట్టుదలతో చదివింది. రోజు పన్నెండు గంటలు చదివింది. ఎక్కడ ఏది అడిగినా చెప్పగలిగేది నిద్రలో లేపి అడిగినా ప్రశ్నలకు జవాబు చెప్ప గలిగే స్థితిలో ఉండేది. చిన్నప్పటి నుంచి చాల చురుగ్గా ఉన్న ఆమె ఇప్పుడు ఎందుకు ఇలా అయ్యిందో అర్థం కావడం లేదు. తాను అనుకున్న స్థాయిలో మార్కులు తెచ్చుకోలేకపోతున్నాని బాధ పడుతున్నది. ఆమెను చూసి మా చిన్నమ్మాయి ఆందోళన పెంచుకుంటున్నది ఆమె పదవతరగతి పరీక్షలకు సిద్ధం అవుతున్నది. అక్క లాగా తనకు ఇలాంటి సమస్య ఎదురౌతుందేమోనని భయ పడుతున్నది. ఈ నేపథ్యంలో మాకు మంచి మార్గం చెప్పండి.

**- ఒక సోదరి, తిరుపతి.**




**జవాబు :** అమ్మా మీ అమ్మాయి పరీక్షల ఫోబియాతో బాధపడుతున్నదని అర్థం అవుతున్నది. సహజంగా పరీక్షలు అనగానే ప్రతివారిలో కొద్దిపాటి అలజడి ఉంటుంది. భయం, ఆందోళన తక్కువ లేదా ఒక మోస్తరు స్థాయిలో ఉండే అవకాశాలు లేకపోవు. అయితే ప్రతికూల భావాలు, అనవసర ఆలోచనలు, శక్తిమించిన లక్ష్యాలు భయం, ఆందోళనకు కారణం అవుతాయి. నిద్రలేమి, శారీరక శక్తి తగ్గడం, పరిసరాల ప్రభావం వాటిని పెంచి పోషిస్తాయి. తీవ్రమైన ఒత్తిడికి గురి చేస్తాయి. అన్నీవెలసి కొందరిలో ఫోబియాకు దారితీస్తాయి. ఫోబియా అంటే ఊహాత్మక భయం లేదా భీతి అనవచ్చు. అంటే ఒక అంశం ఊహలోకి రాగానే భయపడుతుంటారు. వంటిలో వణుకు పుడుతుంది. కొంత మందిలో తీవ్రమైన లక్షణాలు కనిపిస్తాయి. దీనిని నుంచి బయట పడటానికి సానుకూల ఆలోచనలు చాలా దోహదపడుతాయి. అంటే సమస్యను ఎదుర్కోగలము ప్రత్యామ్నాయ మార్గాలు ఉన్నాయి. లక్ష్యం సాధించాలంటే కష్టాలు తప్పవు, ఆఖరికి విజయం సాధిస్తాము లాంటిఆలోచనలు చేయడం అలాగే కొంత వాస్తవిక దృష్టిని పెంచుకుంటే మనసుకుదట పడుతుంది. తగిన నిద్ర విశ్రాంతి చాల అవసరం ధ్యానం, ధీర్ఘ శ్వాసలు, సెల్ఫ్ హిప్నాటిజం ద్వారా మనసును కుదట పరచవచ్చును. సమతుల ఆహారం తేలిక పాటి వ్యాయామాలు ఉపయుక్తంగా ఉంటాయి. మరీ తీవ్రస్థాయిలో ఉంటే మాత్రం సైకియాట్రిస్టు సలహాలతో మందులు వాడటం మంచిది. తొలి నుంచి జాగ్రత్తలు తీసుకుంటే పరీక్షల సమయంలో ఇబ్బందులు ఉండవు.

# ఒకసారి శరణు వేడిన చాలును!

**ఆధ్యాత్మికం**

**నల్ల మస్తాన్ గారు** గుంటూరుకు వచ్చిన తొలి దినాలలో ఒక రోజు ఉరుములు, మెరుపులతో కుంభవృష్టిగా వాన కురవసాగింది. విశేషమేమిటంటే ధ్యానం చేస్తున్న మస్తాన్ గారి ఇంటిపై ఒక వర్షపుచుక్క కూడ పడకపోవటం. ఇంతలో పిడుగు పడి ఒక మేక పిల్ల. ఒక మనిషి మరణించారు. వర్షం తగ్గింది. మస్తాన్ గారు సమాధి నుండి లేవగానే మరణించిన మేకపిల్ల కనిపించింది. ఆయన దానివద్ద కూర్చొని, భగవద్ధ్యానం చేసి, దాని చుట్టూ ముమ్మారు తిరిగి 'ఉఠో' అన్నారు. ఆ మేకపిల్ల లేచి మస్తాన్ గారి పాదాల సందునుండి దూరి వెళ్లిపోయింది. ఈ వార్త ఊరంతా వ్యాపించగా పిడుగుపాటుతో మరణించిన వ్యక్తి తల్లి వచ్చి, మస్తాన్ గారి పాదాలను పట్టుకుని వల, వల దుఃఖించింది. కరుణా సముద్రుడు ఆ తల్లి దుఃఖం చూడలేకపోయాడు. శవం వద్దకు పోయి దైవ ధ్యానం చేసి, శరీరాన్ని తాకాడు. వెంటనే విగత జీవికి ప్రాణం వచ్చింది. లేచి కూర్చున్నాడు. సంగతి గ్రహించి మస్తాన్ గారి పాదాలపై పడ్డాడు. మహనీయుల కరుణకు పాత్రమైన ఏ జీవి అయినా అదృష్టవంతులే, జంతువు కావచ్చు, మనిషి కావచ్చు.

షిరిడీలోని ద్వారాకామాయిలో కొలువై ఉన్న సాయి ఇందుకు భిన్నుడు కాదు. అది 1917వ సంవత్సరం. వైశాఖ మాసం (మే నెల). ఎండలు మండిపోతాయని ప్రత్యేకంగా చెప్పనక్కర లేదు. ఒక పిచ్చి కుక్కచే కరవబడిన ఒక చిన్ని కుక్క వెంటబడ్డారు. దిక్కులేని వారికి దేవుడే దిక్కు అనే నానుడి జంతువులకు కూడా వర్తిస్తుంది. అది ద్వారకా మాయిలోనికి పరుగు తీసింది. గ్రామస్తులందరు అది బయటకు వస్తే చంపటానికి బయట నిలబడి 'బాబా! ఆ కుక్క పిచ్చిది. వెలుపలకు తరమండి, దానిని చంపెదము అనగా, సాయిబాబా పిచ్చివారలారా! దూరంగా పొండు. దిక్కులేని ఈ చిన్న జీవిని చంపదలచినారా. అన్నాడు. ఆ జీవి రక్షణ పొందింది. అంతియే కాదు దాని పిచ్చి కూడా మటుమాయమైంది. సాయినాథుని పాదధూళితో పరమ పావనమైన ద్వారకామాయిని శరణు వేడిన వారికి ఆపదలు ఆమడ దూరం పోతాయి. సాయి రక్షణ పొందిన చాలు – భీతికి తావు ఉండదు.



**- యం.పి.సాయినాథ్**



# ప్రపంచ నం.1 టెస్ట్ బౌలర్‌గా అశ్విన్

## ఆల్‌రౌండర్ల జాబితాలో అగ్ర స్థానంలో జడేజా

**హైదరాబాద్, మార్చి 13, ప్రభాతవార్త:** ప్రపంచ నెంబర్‌వన్ టెస్ట్ బౌలర్‌గా భారత్ బౌలర్ రవిచంద్రన్ అశ్విన్ నిలిచాడు. అలాగే ఆల్‌రౌండర్ల జాబితాలో జడేజా అగ్రస్థానంలో సంపాదించాడు. ఇటీవల ఇంగ్లండ్‌తో ధర్మశాల వేదికగా జరిగిన టెస్ట్‌లో అశ్విన్ తొమ్మిది వికెట్లు కూల్చి నెంబర్ వన్ స్థానానికి చేరాడు. అంత ర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ బుధవారం టెస్ట్ ర్యాంకిం గ్స్‌ను విడుదల చేసిం ది. టీమిండియా మరో బౌలర్ జన్‌ప్రీత్ బుమ్రా మూడో స్థానానికి పడి పోగా, కుల్దీప్ యాదవ్, రోహిత్ శర్మ, యశస్వీజైస్వాల్ సైతంతమ ర్యాంక్‌లను మెరుగుపరుచుక న్నారు. ఇక ధర్మశాలతో ఇంగ్లండ్‌తో జరి గిన టెస్టులో అశ్విన్ తొలి ఇన్నింగ్స్‌లో 4వికెట్లు, రెండో ఇన్నింగ్స్‌లో 5 వికెట్లు నేలకూల్చాడు. రెండు ఇన్నిం గ్స్‌లతో కలిపి అశ్విన్ 128 పరుగులు ఇచ్చి 9 వికెట్లు తీశాడు. దీంతో టెస్ట్ ర్యాంకింగ్స్‌లో నెంబర్‌వన్ బౌలర్‌గా నిలిచాడు. ఇందుకు ముందు ఈ స్థానంలో టీమిండియా బౌలర్ జన్‌ప్రీత్ బుమ్రా కొనసాగాడు. ఇక ధర్మశా లతో ఇంగ్లండ్‌తో జరిగిన టెస్టులో అశ్విన్ తొలి ఇన్నింగ్స్ లో 4 వికెట్లు, రెండో ఇన్నింగ్స్‌లో 5 వికెట్లు చొప్పున 128 పరుగులు ఇచ్చి 9 వికెట్లు తీశాడు. దీంతో టెస్ట్ ర్యాంకింగ్స్‌లో నెంబర్ వన్ బౌలర్‌గా నిలి చాడు. ఇందకు ముందు ఈ స్థానంలో టీమిండియా బౌలర్ జస్‌ప్రీత్ బూమ్రా కొనసాగాడు. అశ్విన్‌కు 870 పాయింట్లతో అగ్ర స్థానంలో ఉన్నాడు. ఆస్ట్రేలియాకు బౌలర్ జోష్ హేజిల్‌వుడ్ 847తో రెండో స్థానంలో, జస్‌ప్రీత్ బూమ్రా మూడో స్థానంలో కొనసాగుతున్నారు. కగిసో రబడ నాలుగు, పాట్ కమిన్స్ ఐదవ స్థానంలో నిలిచారు. టాప్ 10 బౌలర్లలో రవీంద్ర జడేజా ఏడో స్థానంలో నిలిచాడు. టాప్ 20లో భారత్ బౌలర్లు నలుగురు ఉన్నారు. కాగా ఇంగ్లండ్‌తో జరిగిన టెస్టులో రోహిత్, యశస్వీ జైస్వాల్, ధర్మశాలలో సెంచరీలు చేసిన రోహిత్ శర్మ, శుభమన్ గిల్ సెఢ్ట బ్యాట్స్‌మెన్ ర్యాకింగ్స్‌ను మెరుగుపరుచుకున్నారు. రోహిత్ శర్మ ఆరవ స్థానానికి, జైస్వాల్ ఎనిమిదో స్థానానికి ఎగబాకగా, విరాట్ కోహ్లీ ర్యాంకు మాత్రం తొమ్మిదవ స్థానానికి, రిషిత్ పంత్ ర్యాంకు 15వ స్థానానికి దిగజారారు. శుభ్‌మన్‌గిల్ 21వ ర్యాంకుకు చేరుకున్నాడు. కాగా టెస్ట్‌నెంబర్‌వన్ బ్యాట్స్‌మెన్‌గా న్యూజిలాండ్ ఆటగాడుకేన్ విలియ మ్స్ న్ కొనసాగుతుండగా, ఇంగ్లండ్ ఆటగాడు జో రూట్ రెండో స్థానం, పాకిస్థాన్ ప్లేయర్ బాబర్ అజం మూడో స్థానంలో, న్యూజిలాండ్ క్రికెటర్ డారిల్ మిచెల్ నాలుగో స్థానంలో ఉన్నాడు. మరోపక్క టెస్టు ఆల్ రౌండర్ల ర్యాకింగ్స్‌లో రవీంద్ర జడేజా అగ్ర స్థానంలో కొనసాగుతుండగా, అశ్విన్ రెండో స్థానంలో, బంగ్లాదేశ్ ఆటగాడు అల్ హసన్ మూడో స్థానంలో, ఇంగ్లండ్‌కు చెందిన రూట్ నాలుగో స్థానంలో, వెస్టిండీస్ జాసన్ హోల్డర్ ఐదో స్థానంలో ఉండగా, అక్షర్ పటేల్ ఒక ఐదు నుండి ఆరవ స్థానానికి దిగజారాడు.

## ఢిల్లీ క్యాపిటల్స్‌కు భారీ షాక్

### టోర్నీ నుండి హ్యారీ బ్రూక్ ఔట్

**హైదరాబాద్, మార్చి 13, ప్రభాతవార్త:** మరో పది రోజుల్లో ప్రారంభం కానున్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 17వ సీజన్‌కు ముందే అనూహ్య పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. తాజాగా ఢిల్లీ క్యాపిటల్స్‌కు భారీ షాక్ తగిలింది. కొద్ది రోజుల క్రితమే ముగిసిన ఐపీఎల్ వేలంలో 4 కోట్ల రూపాయల ధరతో ఢిల్లీ దక్కించు కున్న ఇంగ్లండ్ యువ క్రికెటర్ హ్యారీ బ్రూక్ ఈ సీజన్ నుండి తప్పుకు న్నాడు. వ్యక్తిగత కారణాలతో అతడు ఐపీఎల్ సీజన్ 17 నుండి వైదొలగినట్లు తెలియవచ్చింది. ఈ నెల 22 నుండి మొదలు కాబోయే ఈ లీగ్‌కు దూరమైన రెండో ఇంగ్లస్ క్రికెటర్ బ్రూక్ కావడం విశేషం. ఇప్పటికే రెండు రోజుల క్రితం కోల్‌కతా నైట్ రైడర్స్ స్టార్ ఓపెనర్ అయిన జేసన్ రాయ్ కూడా వ్యక్తిగత కారణాలతో టోర్నీ నుండి నిష్క్రమించాడు. ఇప్పుడు మరో క్రికెటర్ బ్రూక్ కూడా ఢిల్లీ క్యాపిటల్స్ నుండి తప్పుకోవడం ఐపీఎల్ సీజన్‌లో చర్చనీయాంశమైంది. గడచిన రెండేళ్లుగా ఇంగ్లండ్ టెస్టులలో ఆడుతున్న బజ్‌బాల్ విధానానికి కరెక్ట్‌గా సూటైన బ్రూక్ మిఇలార్డర్‌లో కీలక బ్యాటర్. కొద్ది రోజుల క్రితమే ఇంగ్లండ్ జట్టుకు కూడా భారత్ పర్యటనకు రాగా ఈ టూర్ బ్రూక్ మిస్ అయ్యాడు. సరిగ్గా ఇంగ్లండ్ జట్టు భారత్ రావడానికి కొద్ది రోజుల ముందే అతడు కుటుంబ కారణాలతో ఈ సిరీజ్‌కు దూరమైనట్లు ఇంగ్లండ్ అండ్ వేల్స్ క్రికెట్ బోర్డు (ఈసీబీ) ఒక ప్రకటనలో వెల్లడించింది. ఇంగ్లండ్ టెస్ట్ సిరీస్ ముగిసినా బ్రూక్ మాత్రం ఐపీఎల్‌కు దూరం కావడం గమనార్హం. కాగా గత సీజన్‌లో సన్ రైజర్స్ హ్యాదరాబాద్ 13.25 కోట్ల రూపాయల భారీ ధరతో కొనుగోలు చేసినా బ్రూక్ దారుణంగా విఫలమయ్యాడు. 2023లో ఎస్‌ఆర్‌హెచ్‌కు ఆడుతూ 190 పరుగులు మాత్రమే చేసిన బ్రూక్‌ను ఆ ఫ్రాంచైజీ వేలానికి వదిలేసింది. దీంతో అతడిని వేలంలో ఢిల్లీ క్యాపిటల్స్ 4 కోట్ల రూపాయలకు దక్కించుకుంది.









Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.